
అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



1
వరంగల్ హనుమకొండ
జయశంకర్ భూపాలపల్లి జనగామ, మహబూబాబాద్ ములుగు
మంగళవారం 24 జనవరి 2023




సీఐని కలిసిన కార్పొరేటర్లు

సంగెం : గీసుగొండ సర్కిల్ పరిధికి నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన సత్యరాజును జీడబ్ల్యుఎంసీ16వ డివిజన్ కార్పొరేటర్ సుంకరి మనిషా శివకు మార్, 17వ డివిజన్ కార్పొరేటర్ గద్దెబాబు మర్యాదపూర్వకంగా కలిసి ఒక మొక్క ను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ గోలి రాజ య్య డీసీబీ బ్యాంకు డైరెక్టర్ దొంగల రమేష్,బేంబిరి బాబురావు పాల్గొన్నారు.

భూపాలపల్లిలో బిగ్‌ఫైట్

● 'గండ్ర', 'సిరికొండ'ల ఎత్తులు పైఎత్తులు ● బీఆర్‌ఎస్‌లో అలజడి





నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో భూపాలపల్లి నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి వర్గాలమధ్య వాగ్యుద్ధం జరగడం పొలిటికల్ హీట్‌ను పెంచింది. ఇప్పటి వరకు స్తబ్దుగా వున్న బీఆర్‌ఎస్ అంతర్గత రాజకీయాలు మంత్రి సత్యవతిరాథోడ్, ఎమ్మెల్సీ కవిత పర్యటనలో బహిర్గతమయ్యాయి. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యాలయం శిలాఫలకంపై ఎమ్మెల్సీ పేరు లేకపోవడంపై 'సిరికొండ' వర్గం అభ్యంతరం వ్యక్తం చేసింది. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా గండ్ర వెంకటరమణారెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించాక ఆయన బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆయన సతీమణి గండ్ర జ్యోతి వరంగల్ రూరల్ జడ్పీ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన విషయంవిధితమే. ఈ క్రమంలో పార్టీ నాయకత్వం భూపాలపల్లి జిల్లా బీఆర్‌ఎస్ అధ్యక్షురాలిగా గండ్ర జ్యోతినే ఎంపిక చేశారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డితోపాటు, ఆయన సతీమణి జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి, తాజాగా ఆయన కుమారుడు గండ్ర గౌతమ్‌రెడ్డి స్వచ్ఛంద సేవా కార్యక్రమాల పేరిట నియోజకవర్గంలో తిరుగుతున్నారు. ఇప్పటి వరకు చాప కింద నీరులా వ్యవహారాలు సాగిస్తున్నా 'సిరికొండ'వర్గం ఎమ్మెల్సీ కవిత సమక్షంలోనే అభ్యంతరం వ్యక్తం చేయడం చర్చకు దారితీసింది. సమావేశంలో ఎమ్మెల్సీ కవిత 'సిరికొండ' పైచేసిన వ్యాఖ్యలు నియోజకవర్గంలో హాట్ టాపిక్‌గా మారాయి.

భూపాలపల్లినియోజకవర్గంలో బీఆర్‌ఎస్ రాజకీయాలు వేడెక్కాయి. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన గండ్ర వెంకటరమణారెడ్డి, తన సమీప బీఆర్‌ఎస్ అభ్యర్థి సిరికొండ మధుసూదనాచారిపై విజయం సాధించారు. అనంతర రాజకీయ పరిణామాల నేపథ్యంలో 'గండ్ర' బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ క్రమంలో ఆయన సతీమణి గండ్ర జ్యోతికి వరంగల్ రూరల్ జడ్పీ చైర్‌పర్సన్ పదవిని పార్టీ ఇచ్చింది. ఈ నేపథ్యంలో 'సిరికొండ' స్తబ్దుగా వున్నారు. సీఎం కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడిగా పేరున్న ఎలాంటి పదవులురాక చాలాకాలం మౌనం దాల్చారు. ఈ తరుణంలో భూపాలపల్లి బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలి పదవిని సైతం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సతీమణి జ్యోతికే ఇచ్చారు. ఈ పరిణామాలతో సంయమనం వహించిన 'సిరికొండ'కు ఎమ్మెల్సీ పదవి వచ్చాక ఆయన భూపాలపల్లి నియోజకవర్గంలో తరుచూ పర్యటించడం ప్రారంభించారు. పలు సందర్భాల్లో ఆయన అనుచరుల వద్ద వచ్చేఎన్నికల్లో పార్టీ టికెట్ మనదేనని వ్యాఖ్యానించినట్లు ప్రచారం జరుగుతుంది. ఏ సందర్భంలోనూ బహిరంగంగా వ్యాఖ్యలు చేయని 'సిరికొండ' తన పని తాను చేసుకుపోతున్నారు.

ఈ విషయంలో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వున్న ఎమ్మెల్యే 'గండ్ర'కు ఆయన అనుచరుల వ్యవహార్శైలితో ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమవుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఈ క్రమంలో నియోజకవర్గంలో ఒకవైపు ఎమ్మెల్యే గండ్ర, మరోవైపు బీఆర్‌ఎస్ జిల్లాఅధ్యక్షురాలు, వరంగల్ రూరల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి క్షేత్రస్థాయిలో పర్యటనలు పెంచారు. ఇదిలావుండగా ఎమ్మెల్యే కుమారుడు గండ్ర గౌతమ్‌రెడ్డి తమ జీఎంఆర్ ఫౌండేషన్ తరుపున నియోజకవర్గంలో స్వచ్ఛంద కార్యక్రమాలను నిర్వహిస్తూ కార్యక్రమాల్లో వేగాన్ని పెంచారు.

గండ్ర, సిరికొండల బిగ్ ఫైట్

భూపాలపల్లి నియోజక వర్గంలో స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి వర్గాల మధ్య ఇప్పటి వరకు చాప కింద నీరులా నడిచిన వ్యవహారాలు ఆదివారం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర గౌరవఅధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత పర్యటనలో బహిర్గతం కావడం గమనార్హం. కార్మిక సంఘం కార్యాలయం శంకుస్థాపనలో శిలాఫలకంపై ఎమ్మెల్సీ పేరు ముద్రించకపోవడాన్ని 'సిరికొండ' వర్గం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ వ్యవహారంపై ఎమ్మెల్సీ కవిత స్పందించకపోయినా 'సిరికొండ'పై మాత్రం ప్రశంసలు కురిపించడం గమనార్హం. 'సిరికొండ' వచ్చే ఎన్నికల్లో పార్టీ టికెట్‌పై పోటీ చేయాలని భావిస్తున్నారు. సీఎం కేసీఆర్ నిర్ణయం కోసం ఆయన ఎదురుచూస్తున్నట్లు సమాచారం.

సిట్టింగ్ ఎమ్మెల్యేలపై పలు సందర్భాల్లో నిర్వహించిన సర్వేల్లో భూపాలపల్లిలోనూ సిట్టింగ్‌పై వ్యతిరేకతవున్నట్లు వెల్లడైందన్న ప్రచారం జరిగింది. ఈ క్రమంలో ఎమ్మెల్యే, ఆయన సతీమణి, కుమారుడు అందరూ భూపాలపల్లిలోనే మకాం వేసి గత మూడు నెలలుగా అధికారిక కార్యక్రమాలను నిర్వహించడంతోపాటు మరోవైపు పార్టీ కార్యక్రమాలు, స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల మధ్యనే వుంటున్నారు.

మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి నియోజకవర్గంలో తరుచూ పర్యటిస్తున్నారు. తన అభిప్రాయాలను బహిరంగంగా వ్యక్తం చేయకున్నా అంతర్గతంగా తన సన్నిహితులతో మాత్రం వచ్చే ఎన్నికల్లో పోటీకి సుముఖంగా వున్నట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో ఇరువురి నేతల మధ్య పార్టీ టికెట్ కోసం తీవ్ర పోటీ నెలకొనడం భారత రాష్ట్ర సమితీ పార్టీ ఉమ్మడి వరంగ ల్ జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది.

'మినీ మేడారం'ను విజయవంతం చేయాలి



- భక్తులకు ఇబ్బందులు కలుగకుండా సకల సౌకర్యాలు
- ఫిబ్రవరి 1 నుండి 4 వరకు జాతర
- భక్తుల సౌకర్యార్థం రూ.3.10 కోట్లతో అన్ని పనులు పూర్తి
- గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్



నవతెలంగాణ-ములుగు/తాడ్వాయి

మినీమేడారం సమ్మక్క-సారలమ్మ జాతర విజయవంతంగా నిర్వహించడం కొరకు భక్తుల సౌకర్యార్థం వివిధ శాఖల ద్వారా చేపట్టిన పనులన్నీ పూర్తిచేసుకునిజాతరనిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు సత్యవతి రాథోడ్ తెలిపారు.సోమవారం మేడారం ఐటీడీఏ క్యాంపు కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీష్, జిల్లాకలెక్టర్ ఎస్‌కష్ణ ఆదిత్య, ఐటీడీఏ పిఓఅంకిత్, ఎఎస్పీ సుధీర్ రామ్నా ద్ కేకన్‌లతో కలసి మంత్రి మినీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతరపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ ఎస్.క్రిష్ణఆదిత్య మినీ మేడారం జాతర నిర్వహణపై, చేపట్టిన అభివద్ధి కార్యక్రమాలను మంత్రికి వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మేడారం భక్తుల సంఖ్య పెరుగుతుందని మినీ మేడారం జాతరకు నాలుగు నుండి ఐదు లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నదని, జాతర సమీపిస్తున్న నేపథ్యంలో పరిసరాల పరిశుభ్రత, త్రాగునీరు, మరుగుదొడ్లు శుభ్రం చేయుట, స్నానగదులు, బట్టలు మార్చు గదులు, జాతర పరిసర ప్రాంతాల్లో పరిసరాల పరిశుభ్రత శానిటైజ్ చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలనీ సంబంధిత అధికారులను ఆదేశించారు. కొండాయి, ఐలాపూర్, బయ్యక్క పేటలో వంటి ప్రాంతాల్లో జరిగే మినీ జాతర అన్ని ఏర్పాట్లను సమకూర్చాలని అధికారులను మంత్రి ఆదేశించారు. రూ.46.12 లక్షలతో 10 అదనపు కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు, 8 పాత ట్రాన్స్పార్మర్ల తో మేడారంలో, ఐలాపూర్ దొడ్ల మల్యాల బయోక్క పేట పిల్ల జాతరలో కూడా నిరంతర విద్యుత్ అందించను న్నట్లు, ఈ పనులు దాదాపుగా పూర్తయినట్లు టీఎస్ ఎన్పీడీసీఎల్ డిఈ పులుసునాగేశ్వరరావు తెలిపారు. విద్యుత్ సమస్య లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఈఈ హేమలత మాట్లాడుతూ రూ.60.85 కోట్లతో మేడారం మినీ జాతర ఐలా పూర్, కొండాయి, దొడ్ల, మల్యాల,బయ్యక్క పేట పిల్ల జాతరలో కూడా అన్ని సౌకర్యాలుకల్పిస్తున్నట్లు తెలిపారు. మూడు డ్రెస్ చేంజింగ్ రూమ్స్, ఆర్టీసీ బస్టాండ్‌లో పోలీస్ క్యాంప్ లో టాయిలెట్స్ నిర్మిస్తున్నట్లు తెలిపారు.

ఇరిగేషన్ డి ఈ సదయ్య మాట్లాడుతూ జంపన్న వాగులో రెండు బావులకు పూడికతీత పనులు, 10డ్రెస్ చేంజింగ్ రూమ్స్, 20 బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ ర్మిస్తున్నట్లు తెలిపారు. డిడబ్ల్యుఓ ప్రేమలత, జీసీడిఓ సుగుణలు మాట్లాడుతూ మినీ మేడారం జాతరకు సుమారు 80 మంది సిబ్బందితో గద్దెల వద్ద, మేడారం జంపన్న వాగు వద్ద రెండు మిస్సయిన ఆచూకీ తెలిపే కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జాతరలో చిన్న పిల్లలతో భిక్షాటన చేయించడం తదితర కార్యక్రమాలపై నిరంతర నిఘా టీములు ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తామని తెలిపారు.

డిఎల్‌పిఓ దేవరాజ్ మాట్లాడుతూ రెండు జోన్లు 15సెక్టార్లు 300 మంది ఇబ్బందితో టెంపుల్ లోపల బయట చిలకలగుట్ట బస్టాండ్ తదితర రద్దు ఎక్కువ ఉండే ప్రదేశంలో ఎప్పటికప్పుడు శానిటేషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివిధ సంబంధిత శాఖల అధికారులు రెండు రోజులలో పనులు పూర్తి చేస్తామని తెలిపారు. వరంగల్‌డిపో నుండి ఏటూర్ నాగారం వెళ్లే ఆర్టీసీ బస్సులు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం రోజుకు మూడుసార్లు వయా మేడారం మీదికి వెళ్లాలని కలెక్టర్ కష్ణ ఆదిత్య, మంత్రిసత్యవతి రాథోడ్ కు విన్నవించారు. వెంటనే వారు స్పందించి మేడారం మీది కెళ్ళి వెళ్లే విధంగా ఆర్టీసీ అధికారులతో మాట్లాడి పని చేస్తామని తెలిపారు. జాతర పరిధిలో ఉన్న కోళ్ళ, మేకలు దుకాణదారులతో ఒక సమావేశం నిర్వహించుకొని కోళ్ళ, మేకల వ్యర్థాల గురించి చర్చించుకుని వాటన్నింటినీ కలెక్ట్ చేసి డంపింగ్ యార్డ్‌కు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయితీ అధికారులను ఆదేశించారు. జాతరలో భక్తులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించి ప్రశాంతంగా సమ్మక్క సారలమ్మవారిని దర్శించుకునే లా చూడాలని మంత్రి అధికారులను ఆదేశించారు. జెడ్పి చైర్మన్ కుసుమ జగదీష్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కు గత రెండు మహా జాతరలను విజయవంతం చేసిన అనుభవం ఉన్నదని, మినీ జాతర విజయవంతానికి అధికారుల సమన్వయంతో పరివేక్షణ చేస్తూ జాతర విజయవంతం చేయాలని అయన అభిప్రాయపడ్డారు. అంతకు ముందు మంత్రి జంపన్న వాగు పరిసర ప్రాంతాన్ని పర్శిలించారు.

జాతరకు వచ్చు భక్తుల వసతి గహాలైన పగిడిద్ద రాజు భవన్, గోవిందరాజుల భవన్ లను మంత్రి సందర్శించి, భక్తులు సేదతిర్చు కోనుటకు, తాగు నీరు, నిరంతర విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని అధికారులనుఆదేశించారు.ఈ సమావేశంలో గ్రంథాలయసంస్థ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్, డిఆర్‌ఓ రమాదేవి, సర్పంచ్ బాబురావు, ఎంపిపి గొంది వాణిశ్రీ, ఆలయ ఈఓ రాజేందర్,మేడారం పూజారు లు సిద్దబోయిన జగ్గారావు, ట్రైబల్ వెల్ఫేర్ డిడి పోచం, డిటిడిఓ జి.దేశిరాం, ఆర్‌అండ్బి ఇఇ ఎన్. వెంకటేశ్వర్లు, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ ఏ హేమలత, ఇరిగేషన్ డిఇ సదయ్య, ఇరిగేషన్ ఏఇఇ కె అరవింద్, డిఎల్పిఓ దేవరాజ్, ఉమెన్ చైల్డ్ వెల్ఫేర్ అధికారి ఈపి ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

భావ ప్రకటన హక్కును కాపాడుకుందాం

భిన్నభిప్రాయ విలువలను నిలబెట్టుకుందామని వామపక్ష నాయకుల పిలుపు



నవతెలంగాణ-కాశీబుగ్గ

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గత ఎనిమిది సంవత్సరాలుగా హరిస్తున్న ప్రజాస్వామ్య చైతన్యం ద్వారా సాధించుకున్న భావ ప్రకటన హక్కును కాపాడుకోవాలని వామపక్ష నాయకులు పిలుపునిచ్చారు. స్వేచ్ఛ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మతోన్మాద మూక దాడులను నిరసిస్తూ సోమవారం కాశిబుగ్గచౌరస్తాలో మానవహారం నిర్వహించారు. అనంతరం ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో హేతువాద సంఘం రాష్ట్ర నాయకురాలు రమాదేవి, సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శిలు మేకల రవి, సిహెచ్ రంగయ్య, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుడు నున్న అప్పారావు, ఎంసిపిఐయు జిల్లా సహాయ కార్యదర్శి నర్రా ప్రతాప్, లిబరేషన్ పార్టీ జిల్లా నాయకుడు సుధమల్ల భాస్కర్, ఆర్సిఐ ప్రతినిధి వల్లందాస్ కుమార్‌లు మాట్లాడుతూ దేశంలో పెరుగుతున్న మూకాదాడులను మతోన్మాద, కుల ఉన్మాద దాడులను ప్రజా సంఘాలు రాజకీయ పార్టీల నాయకులు అరికట్టాలని, భారత రాజ్యాంగ హక్కులను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హరిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. భిన్నమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేయడమే నేరంగా భావించి అక్రమ కేసులు బనాయిస్తూ దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామికవాదులైన కల్బుర్గీ గౌరీ శంకర్‌ల హత్యలు ఈ కోవలోకే వస్తాయన్నారు. ఇలాంటి మధ్యయుగాలనాటి అనాగరిక విధానాలను వ్యతిరేకిస్తూ రాజ్యాంగపరంగా, ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకోవడానికి ఐక్య ఉద్యమాల ద్వారానే సాధ్యమవుతుందన్నారు. ఉపాధ్యాయులు అంబేద్కరిస్టులు, భౌతికవాదులు నాస్తికహేతువాద వాదులపై దాడులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి బాషుమియా, నాయకులు బుస్సా రవీందర్, లక్ష్మణ్, సీపీఎం నాయకులు మాలోతు సాగర్, అక్కనపెల్లి యాదగిరి, ఎండి బషీర్ వివిధ సంఘాల పార్టీల ప్రతినిధులు వెంకటనారాయణ, ఆరూరి కుమార్, సంగి ఎలేందర్, రమ, రాచర్ల బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

జీడబ్ల్యుఎంసీ ప్రజావాణికి 72 వినతులు



నవతెలంగాణ-వరంగల్

ప్రజా సమస్యలు పరిష్కరించాలని అదనపు కమిషనర్ రవీందర్ అన్నారు. బల్దియా ప్రధాన కార్యాలయం సమావేశం మందిరంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. వినతిదారుల నుండి అదనపు కమిషనర్ రవీందర్ 72 వినతులు స్వీకరించారు. వాటర్ 6, ఎలక్ట్రికల్ 1, ఇంజనీరింగ్12, రెవెన్యూ11, టౌన్ ప్లానింగ్38, హెల్త్, సానిటేషన్ 4 మొత్తం 72 వినతులను అంద జేశారు. 29వ డివిజన్ పాపయ్యపేట ఎస్సీ దళిత క్రైస్తవ స్మశాన వాటిక అభివృద్ధి చేయాలని, 13వ డివిజన్ మున్సిపల్ స్థలం అన్యాక్రాంతం కాకుండా కాంపౌండ్ నిర్మాణం చేయాలని, 29వ డివిజన్ పాపయ్యపేట చర్చ్ ఐపిసి గ్రౌండ్‌లో సిసి రోడ్ ఏర్పాటు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగారం బాబు వినతి పత్రం అందజేశారు. బల్దియాలో 163 స్విచ్ ఆటోడ్రైవర్లు పాత పద్ధతిలోనే స్వచ్ఛ ఆటో డ్రైవర్లను విధుల్లోకి తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. 15 ఏళ్ల నుండి హరిజన లేబర్ కాంట్రాక్ట్ సొసైటీ నుండి పనులు చేయడం జరుగుతున్నది. వారికి ఆర్‌ఎండి, ఈఎండీ ఇవ్వాలని హరిజన కాంట్రాక్టర్ సొసైటీ గోవింద రమేష్ వినతిపత్రం అందజేశారు. 2వ డివిజన్ భగత్ సింగ్ నగర్ 250 కుటుంబాలకు తాగు నీరు సక్రమంగా రావటం లేదని ప్రతిరోజు తాగు నీరు అందించాలని భగత్‌సింగ్ నగర్ అభివద్ధి కమిటీ అధ్యక్షుడు మంద మల్లేశం వినతి పత్రం అందజేశారు.61 డివిజన్ ప్రశాంత్ నగర్ పార్క్ డెవలప్ మెంట్ చేయాలి అని కాలని వాసులు వినతి పత్రం అందజేశారు.

54వ డివిజన్ పోచమ్మ కుంట 5-11-1098/2 గల ఇల్లును పసుపు కుంకుమల కింద తనకు రాసి ఇచ్చారని ఇప్పుడు నకిలీ డెత్ సర్టిఫికెట్ తయారు చేసి తమపేరిట ఉన్న ఇల్లును తన తండ్రి సముద్రాల ఐలయ్య ఆయన పేరు మీ దికి మార్చుకున్నారని ఆస్తిని తన పేరిట మార్చాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ఎస్ఈ కష్ణ రావు, సిఎంహెచ్ఓ డాక్టర్ జ్ఞానేశ్వర్, సిహెచ్ఓ శ్రీనివాస్‌రావు, అనిసూర్ రషీద్, జోనా, మాధవ రెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

అనాథల పిల్లల హక్కుల సాధనకు అంకితభావంతో పోరాటం

రాజకీయ, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి రావాలి : ఎంఎస్‌పీ నేత మంద కుమార్



నవతెలంగాణ-హనుమకొండ

అనాథ పిల్లలు ప్రభుత్వం పిల్లలే అని 2015లో హామీ ఇచ్చిన ఇప్పటికి హామీ నిలబెట్టుకొని తెలంగాణ సీఎం కే. చంద్రశేఖరరావు వారిహామీని అమలు చేసే వరకు అంకిత భావంతో పోరాటం చేస్తామని ఎంఎస్‌పీ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంద కుమార్‌మాదిగ హెచ్చరించారు. సోమవారం అనాథ పిల్లల హక్కుల సాధన కోసం మహాజన సోషలిస్టు పార్టీ, అనాథహక్కుల పోరాట వేదిక సంయుక్తంగా హనుమకొండలోని హరిత కాకతీయ హెూటల్లో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశానికి ఎంఎస్‌పీ హన్మకొండ జిల్లా ఇన్చార్జ్ మంద రాజుమాదిగ అధ్యక్షతన జరిగిన సమావవేశంలో ఆయన మాట్లాడుతూ అనాథలకు అమ్మానాన్న ప్రభుత్వమేనని ఉపాధిదొరికే వరకు సర్కార్‌దే బాధ్యత అని ప్రకటించిన సీఎం కేసీఆర్, తన హామీని అమ లు చేయకుండా జాప్యం చేస్తున్నారని విమర్శించారు. అనాథల కోసం యాదగిరిగుట్టలో రెసిడెన్షియల్ స్కూల్‌తో పాటు అన్ని జిల్లాలో షెల్టర్ హెూంలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలోని అన్నిజిల్లాలలో జిల్లాకు ఒక గురుకుల పాఠశాల ఏర్పాటుతోపాటు అనాథలకు 5శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆయన కోరారు.అనాథ ఆశ్రమాల నిర్వహకులు నిర్వహిస్తున్న స్వచ్ఛంద సంస్థలకు ప్రభుత్వం చేయూత ఇవ్వాలని మందకుమార్ మాదిగ డిమాండ్ చేశారు. అనాథలకు స్మార్ట్ కార్డు ఇవ్వడంతో పాటు వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన అన్నారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ పూర్వ ఛైర్పర్సన్ అనితారెడ్డి మాట్లాడుతూ అనాథ పిల్లల హక్కుల సాధన పోరాటంకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు. అనాథ పిల్లల గుర్తింపు ప్రక్రియ ప్రభుత్వం చేపట్టాలని కోరారు అనాథ పిల్లల విషయంలో స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న పాత్రను అనిత రెడ్డి కొనియాడారు. చట్టపరిధిలో అనాథాశ్రమం నిర్వహించే వారికి చేయూతనివ్వాలని ఆమె కోరారు. బిజెపి హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మరెడ్డి మాట్లాడుతూ అనాథ పిల్లల హక్కుల విషయంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు ఏడేళ్లుదాటిన ఆచరణకు నోచుకోలేదన్నారు. సీఎం కేసీఆర్ హామీలు ఇవ్వడం తప్ప అమలుచేయని నేతగా దేశ వ్యాప్తంగా విమర్శలు ఎదుర్కొంటున్నారని ఆమె విమర్శించారు. అనాథ పిల్లల హక్కుల సాధన పోరాటంకు బిజెపి మద్దతు ప్రకటిస్తుందన్నారు. సిడబ్ల్యుసి సభ్యులు మండల పరుశరాములు మాట్లాడుతూ అనాథాశ్రమాల నిర్వాహకులకు ప్రభుత్వం చేయూతనివ్వాలన్నారు. మాల మహానాడు రాష్ట్ర నాయకులు మన్నె బాబురావు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల పేదల కోసం మందకష్ణ మాది ఎన్నో పోరాటాలు చేసి విజయాలు సాధించారని చెప్పారు.

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంలో మార్పు కానిస్టేబుల్ ఎస్సై మార్కుల కట్ ఆఫ్ విషయాల్లో మందకష్ణ మాదిగ విజయం సాధించారని చెప్పారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల రవి మాట్లాడుతూ సమాజంలో మాదిగల పట్ల చిన్నచూపు ఉన్న స్థితిలో మందకష్ణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏర్పాటు చేసి ఉద్యమిస్తున్నారన్నారు. బీసీ సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ మాట్లాడుతూ అనాథ పిల్లల హక్కుల కోసం ప్రభుత్వం చట్టం చేయాలన్నారు మం దకృష్ణ మాదిగ అనాథ పిల్లల హక్కుల పోరాటంకు మద్దతు ప్రకటించారు. సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి మాట్లాడుతూ అనాథ పిల్లల హక్కుల సాధన ఉద్యమం కు సీపీఎం సంపూర్ణ మద్దతుప్రకటిస్తుందన్నారు. ఈసమావేశంలో హనుమకొండ జిల్లా కో-కోఆర్డినేటర్ గంగారపు శ్రీనివాస్ మాదిగ,సిలువేరు ఆశీర్వాదం, రాజా రపు బిక్షపతి, దారిగి శ్రీనివాస్, అనిత, సాయి సేవా ట్రస్ట్ నిర్వాహకులు శ్రీనివాసరావు, డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్, కాంగ్రెస్ నాయకురాలు కూరకాల భారతి, సునీల్ నాయక్, ఎమ్మెస్పీ నాయకులు పరకాల బీసీనాయకుడు రమేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ గద్దలసుకుమార్, జరిపోతుల సారంగం మాదిగ, రేణిగుంట్ల మహేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసుని కబ్జాల లీలలు ఇన్నిన్ని కాదయా?



ఖాళీ జాగా కనిపిస్తే ఖతమే



నవతెలంగాణ-హన్మకొండ

చేసిన పాపం ఊరికనేపోదు అంటారు పెద్దలు. ఎంతటి పెద్దవారైనా ఎంత మంది అధికార నాయకులు అండగా ఉన్నా చివరకి పాపం పండక మానదు అన్న సూత్రం కబ్జా కార్పొరేటర్ వేముల శ్రీనివాస్‌కు సరిగ్గా సరిపోతుంది. వేముల శ్రీనివాస్ మొదట బిల్డర్‌గా అవతారమెత్తిన నాటినుండి ఎక్కడ అపార్ట్‌మెంట్ లేదా బిల్డింగు కట్టినా అన్ని వివాదాలే, అన్ని భూ వివాదాలే ఎక్కడ ఖాళీ జాగా కనబడితే ఆయన కన్నుపడితే ఖతమే. హనుమకొండ బ్రాహ్మణవాడలో చిన్న కిరాణా దుకాణంతో ప్రారంభమైన ఆయన వ్యాపారప్రస్థానం అంచలంచలుగా ఎదుగుతూ ప్రస్తుతం కోట్లకు పడగలెత్తాడు. మొదటగా బ్రాహ్మణవాడలో ఇరుకు సందుల్లో రోడ్లను ఆక్రమించుకుని రెండు పెద్ద అపార్ట్మెంట్లు నిర్మించాడు. ఆ తర్వాత హనుమకొండలోని ఒక ప్రముఖ ప్రజాప్రతినిధి అండ దొరకడంతో ఆకాశమే హద్దుగా చెలరేగాడు. హనుమకొండ చౌరస్తాలో నడిసెంటర్లో అతిపెద్ద షాపింగ్ కాంప్లెక్స్ కూడా కట్టాడు. బ్రాహ్మణవాడలో గ్రేటర్ వరంగల్ అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేశాడని గ్రేటర్‌మున్సిపల్ అధికారులు పలుమార్లు నోటీసులు పంపించారు. వాటిని ఖాతరు చేయకపోవడంతో కొన్ని నెలల క్రితం మున్సిపల్ అధికారులు అక్రమ నిర్మాణాలను తొలగించారు. మళ్ళీ పద్మాక్షమ్మ గుట్ట ప్రాంతంలో మరో అపార్ట్‌మెంట్‌కు రోడ్డుని ఆక్రమించుకొని ప్రహరీ గోడ నిర్మించాడు. దానిని కూడా మున్సిపల్ అధికారులు కూల్చి వేశారు అయినా ఇతని దందాలు ఆగడం లేదు. మొదటిసారి మున్సిపల్ ఎన్నికల్లో భారీ మెజారిటీ విజయం సాధించినా గత ఎన్నికల్లో స్వల్ప మెజారిటీతో గట్టెక్కాడు. ఇంత జరుగుతున్న ఇతని పక్కకు పెట్టాల్సిన ప్రముఖ ప్రజా ప్రతినిధి ఇతనిని తన వెంటే తిప్పుకోవడం వల్ల ప్రస్తుతం ఆయన ఇరకాటంలో పడ్డారు.

ఇప్పటికే అనేకమంది అధికార పార్టీ కార్పొరేటర్లు, మాజీకార్పొరేటర్ల పై భూకబ్జా ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఈ సంవత్సరం ఎన్నికలు సమీపిస్తున్నవేళ భూకబ్జా ఆరోపణలు ఎదుర్కొంటున్న నాయకులను హెచ్చరించి పక్కకు పెడితే తప్ప రాబోయే ఎన్నికల్లో ఈప్రభావం ఆయనపై ఖచ్చితంగా పడుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

అక్రమ నిర్మాణాలు తొలగించడంలో మున్సిపల్ అధికారులు విఫలం

గ్రేటర్ వరంగల్ నగరంలో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. తమ భూమి కాకుండా నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి అనేకమంది భూకబ్జా రాయుళ్ల అక్రమ నిర్మాణాలు చేపడుతున్న గ్రేటర్‌వరంగల్ మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించకుండా నిమ్మకు నిరెత్తినట్లు ఉంటున్నారు. హనుమకొండ ప్రాంతంలోని ఉనికిచర్ల సమీపంలో గుండు శ్రీనివాస్‌గౌడ్‌కు అనే వ్యక్తికి చెందిన 2000 గజాల స్థలాన్ని కొందరు కబ్జాదారులు స్థలాన్ని ఆక్రమించుకొని కొన్ని నిర్మాణాలు చేశారు. దీంతో శ్రీనివాస్ కోర్టుకు వెళ్లడంతో కోర్టు తీర్పు ఇతనికి అనుకూలంగా వచ్చింది. కోర్టు తీర్పు కాపిని మున్సిపల్ అధికారులకు అందజేశారు. వారు వారం రోజుల్లో ఖాళీ చేయా లని లేనిపక్షంలో తొలగిస్తామని కబ్జాదారులకు అధికారిక నోటీసులు జారీ చేసి నెల రోజులు గడుస్తున్నా ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంతో శ్రీనివాస్ మున్సిపల్ అధికారుల చుట్టూ తిరుగుతున్న అధికారులు పట్టించు కోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కాయకష్టం చేసి ఇల్లు కట్టుకుందామని చిన్నచిన్న ప్లాట్లు కొనుక్కున్న పేదవారి భూములను సైతం వారు వదలడం లేదు. ఎంతో కొంత డబ్బులు వారి చేతిలో పెట్టి వీరి చేతులు దులుపుకుంటున్నారు చాలామంది బాధితులు వీరికి భయపడి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు కూడా చేయడం లేదు ఒకవేళ ఫిర్యాదు చేసిన కొందరు పోలీసులు కూడా భూ కబ్జా రాయలతో కుమ్మక్కై బాధితులనే బెదిరించి కడకటాల పాలైన వారిని కూడా చూశాం కానీ కొత్తగా వచ్చిన కమిషనర్ పివి రంగనాథ్ కబ్జా రాయుళ్లపై ఉక్కుపాదంమోపుతుండడంతో ఇప్పటికైనా బాధితులు భయపడకుండా కబ్జారాయుళ్లపై ఫిర్యాదు చేసే అవకాశం ఉంది.

ప్రజావాణి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు



నవతెలంగాణ-సుబేదారి

ప్రజావాణిలో ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణిలో జిల్లా నలుమూలల నుంచి వివిధ సమస్యల పరిష్కార నిమిత్తం వచ్చిన వినతులను అడిషనల్ కలెక్టర్ సంధ్యా రాణి, డిఆర్‌డిఓ. శ్రీనివాస్‌లు తీసుకొని అట్టి వినతుల పై తగు చర్యలు తీసుకోవలసిందిగా ఆయా శాఖల అధికారులకు సూచించారు. అన్ని శాఖలకు సంబంధించి మొత్తం.101 దరఖాస్తులు వచ్చాయి. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డీఎమ్డబ్ల్యూఓ శ్రీనివాస్, డిడబ్ల్యూవో సబితా,డిఎస్ఓ వసంతలక్ష్మి, ఎస్‌సి కార్పొరేషన్ ఈ డి మాధవిలత, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

శివాలయ పున: ప్రతిష్టాపనను విజయవంతం చేయాలి : ఎర్రబెల్లి



నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా పర్వతగిరిలో ఈ నెల 26,27,28 తేదీల్లో జరగనున్న పర్వతాల శివాలయ పునః ప్రతిష్ట కార్యక్రమం ను స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు పూర్తి స్థాయిలో జయప్రదం చేయాలని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పిలుపునిచ్చారు.మండల కేంద్రంలో సోమవారం ఆలయ నిర్వాహకులు, అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు రోజులు అత్యంత వైభవంగా జరిగే పర్వతాల శివాలయ ప్రతిష్టాపన కార్యక్రమం కు జిల్లా నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో వస్తారని,వారికి సౌకర్యాలు,మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా స్థాయి,మండల అధికారులకు పలు సూచనలు చేశారు.పోలీసు అధికారులు సైతం శాంతి భద్రతల పరిరక్షణ కోసం కషి చేయాలి అని తెలిపారు.అలాగే ఆయా శాఖల అధికారులు ఈ మూడు రోజులు అందుబాటులో ఉండాలని సూచించారు. భక్తులకు ఆరోగ్యం కోసం వైద్యాధికారులు ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రథమ చికిత్స కోసం కిట్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా,మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్ భూపాలపల్లి
2
మంగళవారం 24 జనవరి 2023







విద్యుత్ ఏసీడీ చార్జీలను వెంటనే రద్దు చేయాలి

కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన ఏసిడి(అడిషనల్ కన్జమషన్ డిపాజిట్) విద్యుత్ చార్జీలను వెంటనే రద్దు చేయాలని టిపిసిసి సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు డిమాండ్ చేశారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్.ఈ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ పట్టణ, రూరల్ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్, సుంకరి రామచంద్రయ్యల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు చేపట్టారు. ఈ కార్యక్రమానికి గండ్ర సత్యనారాయణ రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ...కరోనా లాంటి విపత్కర పరిస్థితుల అనంతరం నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్నంటాయని తెలిపారు.ఆ పరిస్థితుల నుండి తేరుకోక ముందే తెలంగాణ రాష్ట్ర సర్కారు విద్యుత్ చార్జీలతో పాటు అదనపు ఏసిడి చార్జీలను జతచేసి వసూలు చేయడం దారుణమన్నారు.ఏసిడి ద్యూ పేరుతో కొత్తరకం చార్జీలు వేయడంతో సామాన్య వినియోగదారులు ఆ బిల్లులను చూసి నిర్ఘాంతపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు.

గ్రామాలలో కొంతమందికి రూ. వంద లల్లో బిల్లు రాగా, మరికొంతమంది వినియోగదారులకు రూపాయలు వేలల్లో బిల్లులు వచ్చాయని మా దృష్టికి పలువురు తెచ్చినట్లు ఈ సందర్భంగా తెలిపారు.ఈ ఏసీడీ చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.లేనియెడల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పిలుపునిచ్చారు.అనంతరము వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని విద్యుత్ శాఖ అధికారులకు అందజేశారు.ఈ నిరసన కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల శ్రీనివాస్, రామినేని రవీందర్, పిప్పాల రాజేందర్, పద్మి చరణ్, రంజిత్, నాను, మహేష్, ప్రసాద్,ఉస్మాన్, సురేష్, సుభాష్, రవి, వెంకన్న రాజయ్య లతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ క్యాలెండర్ ఆవిష్కరించిన తహశీల్దార్

నవతెలంగాణ- కాటారం

ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్ ను సోమవారం కాటారం తహసిల్దార్ జివాకర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డు స్మరణ్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ క్యాలెండరు ఒక తేదీల కోసమే కాకుండా జిల్లాలో ఉన్న విద్యాశాఖ అధికారుల నెంబర్స్ తో క్యాలెండర్ తీసుకురావడం జరిగిందన్నారు. ప్రతి పాఠశాలకు చేరవేయడం జరుగుతుందని తెలిపారు. సంక్షేమ వసతి గృహాలో క్యాలెండర్ అందుబాటులో ఉంటుందని, ఏ విద్యార్థికి ఎలాంటి సమస్య ఎదురైనా వారికి సంబంధించిన జిల్లా అధికారుల సెల్ ఫోన్ నంబర్స్ క్యాలెండర్ పై ఉంటాయి. కావున విద్యార్థులు తల్లిదండ్రులకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బొడ్డు సాగర్, ప్రశాంత్ పాల్గొన్నారు...

ఆజంనగర్‌ను మండల కేంద్రంగా ప్రకటించాలి

బిజెపి నాయకులు తుమ్మేటి రామ్ రెడ్డి

నవతెలంగాణ- కోల్‌బెల్ట్

ఆజంనగర్ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని భారతీయ జనతా పార్టీ రామ్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జయశంకర్ జిల్లా కేంద్రంలో అయన విలేకరులతో మాట్లాడుతూ జయశంకర్ జిల్లాలో ఆజంనగర్ వైశాల్యం దృష్ట్యా, జనాభా దృష్ట్యా పరిసర గ్రామాలకు పెద్దదని, జిల్లా కేంద్రానికి 30 కిలోమీటర్ల దూరం ఉన్నందున, రెవిన్యూ స్థలాలు, గవర్నమెంట్ భవనాలు కలిగి ఉన్న ఆజాం నగర్ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని పత్రికా ముఖంగా స్థానిక ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, జిల్లా కలెక్టర్, అధికారులను కోరారు. ప్రస్తుతం ఆజం నగర్ కు బస్సు సౌకర్యం కూడా సరిగా లేదని, బస్సు సౌకర్యాలు కూడా మెరుగుపరచాలని కోరారు. గతంలో ఆజంనగర్ గ్రామం సంక్షేమ హాస్టల్స్, హై స్కూలు, కాకతీయ గ్రామీణ బ్యాంకు అన్ని సౌకర్యాలతో విలసిల్లేదని గుర్తు చేశారు. ప్రజల సౌకర్యార్థం అన్ని సదుపాయాలు కలిగిన ఆజం నగర్ గ్రామాన్ని మండల కేంద్రం గా ప్రకటించి, గ్రామము,చుట్టు ప్రక్కల ప్రజల చిరకాల వాంఛను తీర్చాలని కోరారు.

విద్యుత్తు చార్జీలు తగ్గించాలని ధర్నా

నవతెలంగాణ-గణపురం

విద్యుత్ చార్జీలు తగ్గించాలని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్. ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్. హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం రాక్షస పాలన కొనసాగిస్తుందన్నారు. విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరుస్తుందన్నారు. ఆర్టీసీ చార్జీలు ఇతరాత్ర చార్జీలు పెంచి ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో బి ఆర్ ఎస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంపటి భువన సుందర్. మాదం సుధాకర్. ఓద్దుల అశోక్ రెడ్డి. ముత్యాల రాజయ్య. మామిండ్ల మల్లికార్జున్. పోశాల మహేష్. జోడు ప్రదీప్.నేరెళ్ళ రాజు. తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణిలో వచ్చిన సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్ హౌస్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 40 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ఓ, శామ్యూల్ , జిల్లా



పంచాయతీ అధికారి ఆశలత, డి ఆర్ డి ఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భావ ప్రకటన, స్వేచ్ఛ... రాజ్యాంగం కల్పించిన హక్కు..

కాపాడుకోవడం పౌరులందరి బాధ్యత

సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు

స్వేచ్ఛ జేఏసీ ఆధ్వర్యంలో మానవహారం

నవతెలంగాణ-భూపాలపల్లి



బావ ప్రకటన స్వేచ్ఛ రాజ్యాంగం కల్పించిన హక్కు అని దానిని కాపాడుకోవడం పౌరులు అందరు బాధ్యత అని సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో స్వేచ్ఛ జేఏసీ ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించారు ఈ సందర్భంగా బందు సాయిలు మాట్లాడుతూ ఎవరైనా ఏదైనా చట్ట వ్యతిరేకంగా లేదా చట్ట విరుద్ధంగా మాట్లాడిన ప్రవర్తించిన చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి తప్ప ఎవరు కూడా చట్టాన్ని చేతిలోకి తీసుకోకూడదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మతాన్ని అడ్డుపెట్టుకొని అధికారంలోకి రావాలని ఆరాటపడుతున్న మతోన్మాద రాజకీయ శక్తులు ఆడుతున్న రాజకీయ వికృత క్రీడనే నేడు హేతువాదులు, నాస్తికులు, బహుజనులపై జరుగుతున్న ఈ దాడులుఅని, వీటిని ప్రజాస్వామిక వాదులందరూ ఖండించాలని పిలుపునిచ్చారు. హేతువాదం, నాస్తికత్వం, భౌతిక వాదం చార్వాకులు లోకాయతులు, బుద్ధుడి నుండి మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి, బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, భగత్సింగ్ లు అందించిన భారతీయ తాత్విక వారసత్వం అని తెలిపారు. మానవ మనుగడకు పురోగమనానికి మూలం ప్రశ్నించే తత్వం అని, ప్రశ్న లేకపోతే మానవ ప్రగతి లేదన్నారు. నేడు ఆ ప్రశ్ననే దాడులకు గురవుతున్నది. హత్య చేయబడుతున్నది. భారత రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడే బాధ్యతను గుర్తు ఎరిగిన ప్రజాతంత్ర వాదులం, ప్రజా, పౌర సంస్థల ప్రతినిధులు అందరం రాజ్యాంగ హక్కులను కాపాడుకోవడానికి కలిసి ఐక్యంగా కృషి చేయాలన్నారు. ఇందుకోసం రాజ్యాంగబద్ధంగా, చట్ట ప్రకారంగా కార్యాచరణ ఉంటుందన్నారు.ఎన్నో ఏళ్లుగా నాస్తికత్వాన్ని ప్రచారం చేస్తున్న బైరి నరేష్ పై, పాటలు పాడుతున్న రేంజర్ల రాజేష్ పై మతోన్మాదం, మనువాదుల దాడులను, అదేవిధంగా ప్రొ.సూరేపల్లి సుజాత, సంధ్య, సామాజిక కార్యకర్త. దేవి, తదితరులపై బూతులతో మతోన్మాదులు చేస్తున్న దాడులను ఖండిస్తున్నామన్నారు.

నిజామాబాద్ జిల్లా బోధన్ ప్రాంతంలోని కోటగిరి గ్రామంలో పాఠశాలలో పనిచేస్తున్న దళిత టీచర్ మల్లికార్జున్ ను అత్యంత దారుణంగా అవమానించి, తన నమ్మకాలకు విరుద్ధంగా గుడిలోకి తీసుకెళ్లి బలవంతంగా క్షమాపణలు చెప్పించి బొట్టుపెట్టి రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించి చట్టాన్ని ఉల్లంఘించి వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.భావప్రకటనా స్వేచ్ఛ రాజ్యాంగ హక్కు కు విరుద్ధంగా తానే తీర్పులు చెప్పే విధంగా వ్యవహరించి అరాచకశక్తులను రెచ్చగొట్టి దాడులకు పాల్పడేలా చేసిన మీడియాపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు సోతుకు ప్రవీణ్,అమాద్మీ పార్టీ జిల్లా ఇన్చార్జి నాగుల అరవిందు, తెలంగాణ విద్యావంతుల వేదిక నాయకులు రాదండి దేవేందర్, రైతు స్వరాజ్య వేదిక నాయకులు సమ్మయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు అంబాల చంద్రమౌళి, సిఐటియు నాయకులు వి రాజయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దామర కిరణ్, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలేం రాజేందర్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి గుర్రం దేవేందర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆతుకూరి శ్రీకాంతు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలేం చిన్న రాజేందర్, ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి స్టాలిన్ , ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సతీష్ కోటిలింగం, ఎమ్మార్పీఎస్ నాయకులు అంబాల శీను, లతోపాటు స్వేచ్ఛ జేఏసీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దళిత ప్రజాప్రతినిధిని అవమానించిన వారిపై

ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి.

జిల్లా కాంగ్రెస్ ఎస్సి ,ఎస్టీ సెల్ అధ్యక్షుడు దండు రమేష్

నవతెలంగాణ-మల్హర్‌రావు

దళితులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తు ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజలచే ఎన్నిక కాబడిన భూపాలపల్లి జెడ్పి చైర్మన్ జక్కు శ్రీహరిని దళిత ప్రజాప్రతినిధి అనే కారణంగా ప్రోటోకాల్ పాటించకుండా అనేక అవమానాలకు గురిచేస్తున్నారని,ఇలా అవమాన పరిచిన వారిపై ఎస్సి,ఎస్టీ కేసు నమోదు చేయాలని భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షుడు దండు రమేష్ డిమాండ్ చేశారు.సోమవారం మండల కేంద్రములో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు అధికారపార్టీ అనుబంధ సంఘమైన ట్రేడ్ యూనియన్ టిబిజికెఎస్ భవనాన్ని ప్రారంభించడానికి హాజరైన ఎమ్మెల్యే కల్వకుంట్ల కవిత సాక్షిగా ఆ భవన శంకుస్థాపన శిలాఫలకపై జిల్లా ప్రథమ పౌరురాలు జిల్లా పరిషత్ చైర్మన్ పేరు లేకపోవడం,పక్క జిల్లా అగ్రవర్ణాల జెడ్పి చైర్మన్ గండ్ర జ్యోతి పేరు ఉండడం దారుణమన్నారు. భూపాలపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ గా జిల్లాలో ఉన్న 11 మండలాలకు జెడ్పి చైర్మన్ కానీ శ్రీహర్షిని ఒక దళిత మహిళ కాబట్టి భూపాలపల్లి నియోజకవర్గంలో ఉన్న మండలాల్లో కాలు పెట్టొద్దని అక్కడి ఎమ్మెల్యే హుకుం జారిచేయడం, మంథని నియోజకవర్గంలో ఉన్న మండలాల్లో నాకు తెలియకుండా ఏ పని చెయ్యొద్దని మంథని నియోజకవర్గ బి



ఆర్ ఎస్ ఇంచార్జి హుకుం జారీ చేస్తూ ఒక దళిత ప్రజాప్రతినిధి మహిళ అని కూడా చూడకుండా ఆమెను అడుగడుగునా అవమానాలకు గురి చేస్తున్నారని ఆరోపించారు.దీనిపై ముందుగా ఎమ్మెల్సీ కవిత, బీఆర్ఎస్ పార్టీ నాయకులు దళిత సమాజానికి భేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. దళిత ప్రజాప్రతినిదిని అవమానించిన దొరల అహంకారనికి నిరసనగా చైర్మన్ రాజీనామా చేసి బయటికి రావాలని కోరారు.

దుబ్బపేటకు రూ.90లక్షల సీసీ రోడ్లు మంజూరు

మంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్

నవతెలంగాణ-మల్హర్‌రావు

పాలన సౌలభ్యం కొరకు తెలంగాణ ప్రభుత్వం తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసింది.ఈ నేపథ్యంలో మండలంలో ఐదు గ్రామపంచాయతీలను కొత్తగా ఏర్పాటైయ్యాయి.ఇందులో భాగంగా నూతనంగా ఏర్పడిన దుబ్బపేట గ్రామపంచాయతీ అభివద్ధి వాడవాడకు జరగాలంటే సిసి రోడ్లు మంజూరు చేయాలని గ్రామ సర్పంచ్ అజ్మీరా ప్రమీల రాజునాయక్ ఇటీవల పేద్దపల్లి,భూపాలపల్లి జిల్లాల జెడ్పి చైర్మన్లు పుట్ట మదుకర్, జక్కు శ్రీహర్షిణి లకు విన్నవించారు.ఈ క్రమంలో సిసి రోడ్ల నిర్మాణం కోసం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి (ఎంజిఎన్ఆర్ఈజిఎస్) పథకం ద్వారా రూ.90 లక్షల నిధులు మంజూరైయ్యాయి. అజ్మీరా జగన్ ఇంటి నుంచి భూక్య రాజు ఇంటి వరకు రూ.20 లక్షలు, బిటి రోడ్డు నుంచి భూక్య సుమన్ ఇంటి వరకు రూ.25 లక్షలు, కల్వర్టు నుంచి అజ్మీరా లక్ష్మన్ ఇంటి వరకు రూ.25 లక్షలు, లౌద్య దాసరు ఇంటి నుంచి బానోతు రమాదేవి ఇంటి వరకు రూ.20 లక్షలు, మొత్తం రూ.90 లక్షల సిసి రోడ్లు మంజూరైనట్లుగా సర్పంచ్ తెలిపారు. ఇందుకు ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్ రావు, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు, జెడ్పి చైర్మన్ లకు, మాజీ జెడ్పిటిసి గొనె శ్రీనివాసరావు, రఘు, చెప్యాల గోపాల్ రావు, దిలీప్ రావు,బింరావు లకు సర్పంచ్ ప్రత్యేకంగా కతజ్ఞతలు తెలిపారు.ఈ మేరకు సోమవారం ప్రొసీడింగ్ కాపీని పుట్ట మదు సర్పంచ్ కు అందజేశారు. ఈ కార్యకమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాఘవ రెడ్డి, యాదగిరి రావు,రాజు కుమార్,సుధాకర్ పాల్గొన్నారు.



నాణ్యమైన దర్యాప్తు చేపట్టాలి

జిల్లా ఎస్పీ సురేందర్ రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

కేసుల దర్యాప్తులో మరింత నాణ్యత చేపట్టి శిక్షల శాతం పెంచేందుకు జిల్లా పోలీసులు కృషి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ జె. సురేందర్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో డీఎస్పీ, సీఐ, ఎస్ఐలతో పెండింగ్ కేసులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా వివిధ స్టేషన్లలో అండర్ ఇన్వెస్టిగేషన్లో ఉన్న కేసులు, ఓల్డ్ యు.ఐ, గ్రేవ్ కేసులు, ఎస్సీ, ఎస్టీ కేసులు, క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ కేసులపై ఎస్పి రివ్యూ నిర్వహించారు. పెండింగ్ ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి పోలీస్ అధికారులను అడిగి తెలుసుకునీ, సత్వర పరిష్కారం కు పోలీసు అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి పోలీసు అధికారులందరూ న్యాయధికారులతో సమన్వయం పాటిస్తూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పెండింగ్ కేసులను పూర్తిస్థాయిలో ఇన్వెస్టిగేషన్ చేసి డిస్పోజల్ చేయాలని సూచించారు. ఫోక్సో, ఎస్సీ ఎస్టీ గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలనీ,.ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలనీ, అలాగే పూర్తి పారదర్శకంగా కేసులో ఇన్వెస్టిగేషన్ చేయాలన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలనీ,.పోక్సో, ఎస్సీ ఎస్టీ కేసులలో 60 రోజుల్లో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి ఛార్జిషీట్ దాఖలు చేయాలనీ, సమన్లు, వారెంట్ల పై ప్రత్యేక దృష్టి సాధించాలని, శాంతిభద్రతలకు విఘాతం కల్పించే వారి కదలికలపై నిరంతరం నిఘాపెట్టాలనీ ఎస్పి ఆదేశించారు., ప్రతి కేసులో ప్రతి కేసులో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలన్నానీ. టార్గెట్ పెట్టుకొని పెండింగ్ ఉన్న కేసులను తగ్గించాలన్నారు. విధినిర్వహణలో రోల్ క్లారిటీ, గోల్ క్లారిటీ ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలని అన్నారు. అంతకు ముందు జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజాదివాస్ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎస్పి సురేందర్ రెడ్డి గారు, 11 మంది బాధితుల నుంచి పిర్యాదులు స్వీకరించి చట్ట పరంగా న్యాయం చేయాలనీ పోలీసు అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో అదనపు ఎస్పీ వి. శ్రీనివాసులు, భూపాలపల్లి, కాటారం డిఎస్పీలు రాములు, రామ్మోహన్ రెడ్డి,, జిల్లా పరిధిలోని సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

ఆదర్శ విద్యార్థిని అభినందించిన కలెక్టర్

నవతెలంగాణ - కాటారం

రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్ లో ప్రథమ స్థానం సాధించి సౌత్ ఇండియా స్థాయి సైన్స్ ఫెయిర్ కు ఎంపికైన కాటారం మండలకేంద్రంలోని ఆదర్శ హై స్కూల్ విద్యార్థి యశ్వంత్ ను జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అభినందించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విద్యార్థికి సర్టిఫికెట్, షీల్డ్ ను అందజేశారు.. ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని జాతీయస్థాయి సైన్స్ ఫేయిర్ లో రాణించి జిల్లాకు గుర్తింపు తీసుకురావాలన్నారు.. ఇటీవల నిర్మల్ జిల్లా కేంద్రంలో జరిగిన 50వ రాష్ట్రీయ బాల్ వైజ్ఞానిక్ ప్రదర్శన(ఆర్ బి వి పి), రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ లో అడ్వాన్స్ మెంట్ ఇన్ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ విభాగంలో లై-ఫై టెక్నాలజీతో ఆవిష్కరించిన ప్రదర్శనతో యశ్వంత్ ప్రథమ బహుమతి సాధించాడు. ఈనెల 27 నుంచి కేరళలో జరిగే సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ లో యశ్వంత్ పాల్గొనున్నారు. ఎంపికైన విద్యార్థి యశ్వంత్, జిల్లా సైన్స్ అధికారి స్వామి, ఆదర్శ స్కూల్ చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, గైడ్ టీచర్ బిపి రావు ను కలెక్టర్ అభినందించారు...



ఓసి టు బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాకు వినతి

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి పట్టణంలోని పకీరు గడ్డ, ఆకుదారివాడ, ఓ సీటు రైతులకు నష్టపరిహారం చెల్లించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ కోరారు. సోమవారం ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి లెటర్ ప్యాడ్ ద్వారా జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫకీర్ గడ్డ ఆకుదారివాడ రైతులకు సంబంధించిన భూములు ఇండ్లకు 2015లో ఉమ్మడి జిల్లా కలెక్టర్ రిక్విజేషన్ ఇవ్వడం జరిగిందన్నారు అత్యవసరంగా నాలకు 45 ఎకరాలు కావాలంటే ఫకీర్ గడ్డ ఆకుదారివాడ రైతులు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. గతంలో పక్కిరిగడ్డ ఆకుదారివాడ రైతులు ప్రతి ఒక్కరు కనీసం 10 ఎకరాల చొప్పున అతి తక్కువ ధరకు ఇవ్వడం జరిగిందని మిగతా ఇండ్లు,భూములు తీసుకోవడానికి కాలయాపన చేయడంతో 2019లో 28 రోజులు రైతులు ఓసి టు ను బంద్ చేయడం జరిగిందన్నారు.

అప్పటి జనరల్ మేనేజర్ నిరీక్షణ రాజ్, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి సమక్షంలో పక్కిరిగడ్డ ఆకుదారివాడ కు సంబంధించిన భూములు తీసుకుంటున్నాము ఒప్పందం చేసి సింగరేణి బోర్డు 20 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. 2022 సంవత్సరంలో పూర్తి సర్వే చేసి నివేదిక ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు అమలు కాలేదు అన్నారు. ఈనెల మొదటి వారంలో ఫకీర్ గడ్డ బస్తి బాట కార్యక్రమంలో రైతులు సింగరేణి సంస్థ నుండి రావాల్సిన నష్టపరిహారం గురించి రైతులు ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గారి దృష్టికి తీసుకురావడంతో సింగరేణి డైరెక్టర్ తో మాట్లాడి వారికి నష్టపరిహారం చెల్లించాలని కోరడం జరిగిందని వివరించారు. ఇప్పటికైనా బాధిత రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు స్పందించిన కలెక్టర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోల రాజమల్లు, బుర్ర కుమారస్వామి ,భీమనపల్లి మహేందర్ ,యాకూబ్ , సెగ్గం శంకర్ ,ఆముదాల పల్లి సర్పంచ్ రాజమల్లు, ఇస్లావత్ రాజారాం ,హతిరం ,బుర్ర రాజు ,దేవర ముత్తు ,రాజు లతోపాటు బాధిత రైతులు పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందించిన సన్‌వ్యాలీ పాఠశాల యాజమాన్యం

నవతెలంగాణ-భూపాలపల్లి



పెద్దపెల్లి జిల్లా కేంద్రం లో శనివారం జరిగిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీలో జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీకి చెందిన సామంతుల వర్షిని మొదటి స్థానం లో నిలిచి గోల్డ్ మెడల్ సాధించింది. అకాడమీ నిర్వాహకులు కరాటే శ్రీను, అశోక్ ల ఆధ్వర్యంలో శిక్షణ పొంది పోటీలో మొదట బహుమతి గోల్డ్ మెడల్ తో పాటు సర్టిఫికెట్ అందుకుంది. వర్షిని జిల్లా కేంద్రంలోని సన్ వ్యాలీ పాఠశాలలో రెండవ తరగతి చదువుతుంది. కాగా సోమవారం వర్షిని విజయంతో పాఠశాల యాజమాన్యం సతీష్, సురేష్ లతోపాటు విద్యార్థులు వర్షినికి అభినందనలు తెలిపారు.

ప్రారంభమైన మోడల్ స్కూల్ అడ్మిషన్లు

నవతెలంగాణ-గణపురం

స్థానిక మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 2023-24 విద్యాసంవత్సరానికి గాను అడ్మిషన్ల దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైనట్లు ప్రిన్సిపల్ సుమన్ సోమవార ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆరవ తరగతిలో 100 సీట్లకి, ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు గల ఖాళీ సీట్లకి ఆసక్తి కలిగిన విద్యార్థిని విద్యార్థులు ఫిబ్రవరి 15లోగా మీసేవ కేంద్రంలో అప్లై చేసుకోవాలన్నారు.

అనాథ పిల్లల హక్కుల సాధనకై ఉద్యమించాలి

రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకులు


నవతెలంగాణ-భూపాలపల్లి

అనాథ పిల్లల హక్కుల సాధనకై ఉద్యమించాలని పలువురు నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సింగరేణి కాంటాక్ట్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా కన్వీనర్ గట్ల రాజన్న అధ్యక్షత వహించగా పలు పార్టీల నాయకులు హాజరై మాట్లాడారు..ఎన్జీవోస్ అధ్యక్షులు, అమత వర్షిని స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు కుసుమ శ్యాం కుమార్ మాట్లాడుతూ అనాధల జీవితాలు అరణ్య రోదనగా చెప్పడానికి వీలుకానంత దౌర్భాగ్యమైన పరిస్థితిలో కొనసాగుతున్నాయని, అనాధలకు తక్షణమే స్మార్ట్ కార్డులు అందివ్వాలని డిమాండ్ చేశారు . మహా జన సోషలిస్ట్ పార్టీ జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలను మోసం చేస్తాడు అనుకున్నాం కానీఎలాంటి దిక్కులేని అనాధ పిల్లల గురించి పట్టించుకోకుండా వారికి ఇచ్చిన మాటను నిలబెట్టుకోకుండా ఏడు సంవత్సరాల ఏడునెలల కాలం మోసం చేసినాడు ఇంతటి దౌర్భాగ్యమైన సీఎంను ఇంకెప్పుడు చూడలేమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని సీఎం పదవికి రాజీనామా చేయాలని స్మార్ట్ కార్డుల విషయంలో రిజర్వేషన్ విషయంలో కేజీ టు పీజీ విద్యా విధానం అమలు చేయని ప్రభుత్వాన్ని కూల్చివేయాలని పిలుపునిచ్చారు.సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు మాట్లాడుతూ రాష్ట్రంలో అనాధలను తక్షణమే రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఆదుకొని వారికి కావలసిన అవసరాలు తీర్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణ జన సమితి జిల్లా కన్వీనర్ రవికుమార్ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి ఇచ్చిన మాట నిలబెట్టుకుని అనాధలను అక్కున చేర్చుకోవాలని డిమాండ్ చేశారు.బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దూడపాక సుమన్ మాట్లాడుతూ అనాధల కనీస అవసరాలు తీర్చని ప్రభుత్వాలు దిగిపోవాలని అన్నారు. సిపిఐ పట్టణ కార్యదర్శి సొతుకుప్రవీణ్ మాట్లాడుతూ మా హజన సోషలిస్ట్ పార్టీ తీసుకునే కార్యక్రమాలు సామాజికంగా సమాజాన్ని ఉత్తేజపరిచే విధంగా ఉంటాయని ఈనెల 30వ తేదీన మన అభినవ్ అంబేద్కర్ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ చేపట్టిన అనాధల దీక్షకు తరలివస్తామని పోరాటాన్ని ఉదతం చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామన్నారు. తీన్మార్ మల్లన్న టీం 7200 జిల్లా అధ్యక్షులు రవి పటేల్ మాట్లాడుతూ అనాధల హక్కుల కోసం పోరాడుతున్నమందకృష్ణ ఆలోచనతో మేము కూడా కలిసి వస్తామని ప్రభుత్వంపై పోరాటం చేయడానికి కదులుతామని తెలిపారు. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి భీమనాథుని సత్యనారాయణ మాట్లాడుతూ మందకృష్ణ ఎంచుకున్న ప్రతి పోరాటం విజయవంతమైనది అనాధ పిల్లల పోరాటాన్ని విజయవంతం చేయడానికి బీసీ సామాజిక వర్గాన్ని ముందు వరుసలో నిలబెడతానని భరోసా ఇచ్చారు

ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బట్టు విజయ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కేంద్రంలో అధికార పార్టీ నాయకులు వారి స్వలాభాల కోసం ప్రజలను మభ్యపెట్టి పరిపాలిస్తున్నారని, ఇచ్చిన మాటకాపాడుకోలేని ప్రభుత్వాలను గద్దె దింపి సామాజిక న్యాయంకై పోరాడుతున్న నాయకత్వాన్ని అధికారంలోకి తీసుకురావా లని ఆకాంక్షించారు.



ఈ కార్యక్రమంలో అమ్ఆద్మీపార్టీ జిల్లా ఇన్చార్జి నాగుల అరవింద్ ,విహెచ్ పి ఎస్ జిల్లా కన్వీనర్ మాచర్ల వంశీకృష్ణ, బీఎస్పీ జిల్లా ఇన్చార్జి రాపూరి ప్రవీణ్ కుమార్, సేవాలాల్ సేనజిల్లా అధ్యక్షులు భూక్య సురేష్, ఎరుకలి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కేతిరిసుభాష్ ,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్, నేతకాని హక్కుల సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు గజ్జ రాజకుమార్, కన్వీనర్ జాడి అశోక్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి గుర్ర దేవేందర్, గౌడ సంఘం అధ్యక్షులు మాచర్ల మధు, ఎం ఎస్ పి జిల్లా కో కన్వీనర్ నోముల శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్చార్జి గాజుల బిక్షపతి, ఇంజపెల్లి ప్రవీణ్, టేకుమట్ల మండలం కన్వీనర్ రేణిగుంట్ల సంపత్, భూపాలపల్లి పట్టణ ఇన్చార్జి అంతడుపుల సురేష్‌పాల్గొన్నారు.



ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రజావాణిలో ప్రజలు వివిధ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేసుకున్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివ లింగయ్య అధికారులను ఆదేశించారు. సోమవారం గ్రీవెన్స్ డేను పురస్కరించుకొని కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఆయన అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల నుండి విద్యార్థులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజలు చేసుకున్న అర్జీలను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని వారి పరిధిలో లేకుంటే అర్జీలకు సమస్యల పరిష్కారం కోసం సలహాలు సూచనలు ఇవ్వాలని సంబంధిత జిల్లా అధికారులను కోరారు. సోమవారం వచ్చిన దరఖాస్తులు అత్యధిక శాతం 40 శాతం రెవెన్యూ శాఖకు సంబంధించినవేనని, మొత్తం అన్ని శాఖలకు కలిపి 64 అర్జీలు వచ్చాయని, వాటిని సాధ్యమైనంత త్వరగా పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా గతంలో వచ్చిన దరఖాస్తుల స్థితిగతులను శాఖల వారీగా ఎన్ని పరిష్కరించారు, ఎన్ని పెండింగ్లో ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. జాతీయ ఓటరు దినోత్సవ సందర్భంగా జిల్లాలోని యువ ఓటర్లకు అవగాహన కల్పించడానికి జనవరి 25న ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అవగాహన శిబిరాలు ఏర్పాటు చేశామని, జిల్లా అధికారులు భాగస్వాములై నూతన ఓటరులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు మధుమోహన్, కృష్ణవేణి, డిఆర్డిఓ పిడి రాంరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మహేందర్, ఎంపీడీసీఎల్ ఎస్సీ వేణుమాధవ్, డిపిఓ వసంత, సిపిఓ ఇస్మాయిల్, డీఏఓ వినోద్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రజిత, డిఎస్ఓ రోజా రాణి, డిఎం సంధ్యారాణి, జిల్లా అధికారులు, అన్ని శాఖల విభాగాల సిబ్బంది, కలెక్టరేట్ పరిపాలన అధికారి మన్సూరి పాల్గొన్నారు.





ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి : జిల్లా అదనపు కలెక్టర్ వైవి గణేష్

ములుగు : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కారం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ వైవి గణేష్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 37 దరఖాస్తులు రాగా వాటిలో ధరణి భూ సమస్యలు వృద్ధాప్య పింఛన్లు స్వయం ఉపాధి వంటి సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను అదనపు కలెక్టర్ వైవి గణేష్ స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను పరిష్కరించుటకు సంబంధిత శాఖలకు ఎండార్స్ చేసి సిఫారసు చేశారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యత ఇస్తూ వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పి సిఇఒ ప్రసూన్నరాణి, సిపిఓ ప్రకాష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, డిఎస్ఓ అరవింద్ కుమార్ రెడ్డి, జిల్లా మేనేజర్ శ్రీరాములు, బీసీ వెల్ఫేర్ అధికారి, లక్ష్మణ్ ఎస్సీ వెల్ఫేర్ అధికారి భాగ్యలక్ష్మి,జిల్లాసంక్షేమ అధికారి ఈపి ప్రేమలత, జిల్లా ఉపాధి కల్పన అధికారి కుమారస్వామి ఎస్బిఐ బ్యాంక్ ఎల్‌డిఎం ఆర్.రాజ్ కుమార్, పరిశ్రమల అధికారి శ్రీనివాస్ కలెక్టరేట్ సిబ్బంది సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించాలని సీపీఎం ధర్నా

నవతెలంగాణ-జనగామ

జనగామ మున్సిపల్ పరిధిలోని 30 వార్డులలో పేరుకుపోయిన పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి డిమాండ్ చేశారు. పారిశుద్ధ్య సమస్యపై సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో ప్రజలు స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో మోకు కనకా రెడ్డి పాల్గొని మాట్లాడారు.పట్టణంలోని సైడ్ డ్రైనేజీలలో చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతుందన్నారు. అలాగే జనగామ పట్టణంలో 5వ వార్డు డబల్ బెడ్ రూమ్ ఏసి రెడ్డి నగర్‌లో పారిశుధ్య సమస్యపై స్థానిక మున్సిపాలిటీ శానిటేషన్ ఎస్ఐ కి అనేక సందర్భాలలో పారిశుద్ధ్య సమస్యపై దృష్టికి తీసుకుపోయినన పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. కాలనీ డ్రైనేజీ నిండిపోయి రోడ్డు మీదికి నీరు వచ్చి గుంతలు గుంతలుగా మారిపోయింది అన్నారు. పట్టణంలోని పలు వార్డులలో డ్రైనేజీలలో చెత్త పేరుకుపోయి ఎక్కడ నీరు అక్కడే నిలిచిపోయాయి అన్నారు. దీని ద్వారా అనేకమైన దోమలు, క్రిమి కీటకాల బెడద అధికమై ప్రజలు ప్రమాద బారిన పడుతున్నారని అన్నారు.తక్షణమే కమిషనర్ శాంటేషన్ ఎస్సై పై జవాన్ పై చర్యలు తీసుకొని ఐదో వార్డులో ఉన్నటువంటి పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించాలని అన్నారు. డబల్ బెడ్ రూమ్ ఎ సి రెడ్డి కాలనీకి 92 లక్షల రూపాయలు వచ్చాయని అధికారులు కాలనీకి వచ్చి ప్లాన్ గీశారు కానీ పని ప్రారంభం కాలేదు ఎందుకు అనిఆయన ప్రశ్నించారు..? అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్డు, వాటర్ ట్యాంక్, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. పట్టణంలోని పలు వార్డులలో పారిశుధ్య సమస్యలను పరిష్కరించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో మున్సిపల్ ముట్టడి చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం మున్సిపల్ మేనేజర్ రాములు గారికి వివిధ డిమాండ్లతో కూడినటువంటి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, సిపిఎం సీనియర్ నాయకులు బొట్ల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, ఎండి అజారుద్దీన్, కళ్యాణం లింగం, పందిళ్ళ కళ్యాణి, శాఖ కార్యదర్శి చీర రజిత, కొండ వరలక్ష్మి, గాడి సుభాషిని, గుంటిపల్లి బాలు, పల్లెర్ల శంకర్, గుండె మల్లేష్, రాగల్ల అంజయ్య, సిద్ధిరాల ఉపేందర్, ఎర్ర అనిత, చనిగేచర్ల శిరీష, కళ్లెపు కుమార్, మేడ ఆనందం, సుకన్య మానస, తదితరులు పాల్గొన్నారు.



హాస్టల్ వర్కర్స్ పెండింగ్ వేతనాలు ఇవ్వాలి : సీఐటీయూ

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లాలోని షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న హాస్టల్స్‌లో పనిచేస్తున్న వర్కర్స్ పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని, పిఎఫ్, ఎస్ఐ సౌకర్యాన్ని కల్పించాలని కోరుతూ సీఐటీయూ అనుబంధ హాస్టల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా అభివృద్ధి అధికారి సన్యాసయ్య వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు మాట్లాడుతూ షెడ్యూల్ కులాల హాస్టల్స్ లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బందికి సెప్టెంబర్ నెల నుంచి వేతనాలు లేవని వారు తెలిపారు. హాస్టల్స్‌లో పనిచేస్తున్న వారికి నాలుగు నెలల వేతనాలు రాకపోవడంతో కుటుంబాలు ఇబ్బందులకు గురవుతున్నారని, తక్షణం వేతనాలను అందజేసి ఆదుకోవాలని కోరారు. అలాగే కార్మికులకు పిఎఫ్, ఈఎస్ఐలు గత ఎనిమిది నెలల నుంచి చెల్లించడం లేదని తెలిపారు. ఔట్సోర్సింగ్ సిబ్బందికి జీవో నెంబర్ ప్రకారం వేతనం 24 వేల రూపాయలు చెల్లించాలని, అలాగే ప్రతినెల రెగ్యులర్‌గా వేతనాలు ఇవ్వాలని కోరారు. ఈ సమస్యలపై సానుకూలంగా స్పందించిన అభివృద్ధి అధికారి సన్యాసయ్య వర్కర్స్ పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లిస్తామని, పిఎఫ్, ఇఎస్ఐ ను రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తప్పెట్ల వీరన్న, పసుల గట్టయ్య, బండి వసంత, శ్రీలత, ఉష, స్వరూప, సుగుణ, సత్యమ్మ, స్వరూప, నాగరాజు, బి.ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



పాఠశాల అభివృద్ధికి ముందుకు రావడం అభినందనీయం

నవతెలంగాణ-నెల్లికుదురు

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం గ్రామాల్లో దాతలు ముందుకు రావడం అభినందనీయమని స్థానిక సర్పంచ్ పరిపాటి రుక్మిణి వెంకటరెడ్డి, ఎంఈఓ గుగులోతు రాము, నోడల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ పర్వతం రాజేష్ కుమార్ అన్నారు. మండలంలోని పార్వతమ్మ గూడెం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హెచ్.నరేందర్ అధ్యక్షతన సోమవారం సమావేశాన్ని నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్వతమ్మ గూడెం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఒకప్పుడు తక్కువ మంది ఉండి పాఠశాల మూతపడే స్థాయికి చేరుతుందని అలాంటి పాఠశాలను నేడు విద్యార్థులను ఎక్కువ మంది చేరే విధంగా ఆ గ్రామంలో ఇల్లు తిరిగి ప్రభుత్వ పాఠశాలకు రండి ఇంగ్లీష్ మీడియం ఉంది నాణ్యమైన విద్యను అందిస్తామని ప్రచార నిర్వహించి విద్యార్థులను చేర్పించడం జరిగింది అని అన్నారు. ఇలాంటి పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఒక డిజిటల్ బోర్డు, బెంచీలు, క్యాలెండర్లు, ఐడి కార్డు తదితర వస్తువులను సమకూర్చడానికి దాతలు కావాలంటూ గ్రామంలో ఆ ప్రధానోపాధ్యాయుడు నరేందర్ ప్రచార నిర్వహించారు. దీంతో దాతలుగా సుమారు 15 మంది ముందుకు వచ్చి సుమారు నాలుగు లక్షల దాకా చందాలు రాయించారని తెలిపారు. పాఠశాలకు కావాల్సిన అన్ని వసతులను సమకూర్చుకుంటున్నారని తెలిపారు. ఆ గ్రామ చుట్టుపక్కల తండాలో ఉన్న ప్రజలు ఈ పాఠశాలకు పంపిస్తున్నారని తెలిపారు. దీంతో పాఠశాల రూపురేఖలు మారాయని, విద్యార్థులకు మంచి నాణ్యమైన విద్యను అందించి మండలంలోని ఒక ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దడం పట్ల ఆ ప్రభుత్వ ఉపాధ్యాయుని అభినందిస్తున్నారని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను మిగతా ప్రభుత్వం పాఠశాలలో బలోపేతానికి సహకరించాలని కోరారు.ఈకార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ సుధాకర్, ఉపాధ్యాయులు శశికళ, ప్రతాప్, రజిత, నాగమీర, గ్రామ నాయకులు ఎంటీవై మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పద్మీరాజ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు



భావ ప్రకటన స్వేచ్ఛకు భంగం వాటిల్లితే సహించేది లేదు

స్వేచ్ఛ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ-జనగామ

భావ ప్రకటన స్వేచ్ఛకు భంగం వాటిల్లితే సహించేది లేదని వ్యాకాస జిల్లా కార్యదర్శి వెంకట్రాజ్యం, సిఐటియు జిల్లా కార్యదర్శి రాపర్తి రాజు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఓకే చందు నాయకులు అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో భావ ప్రకటన స్వేచ్ఛను రక్షించుకుందాం... రాజ్యాంగాన్ని కాపాడుకుందాం... అని రాష్ట్ర జేఏసీ ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం జనగామ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద స్వేచ్ఛ జేఏసీ కన్వీనర్ గుమ్మడి రాజుల సాంబయ్య, ప్రముఖ కవి రచయిత సాంబరాజు యాదగిరి అధ్యక్షతన నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యసంఘాలు, పార్టీల నాయకులు పాల్గొని రాజ్యాంగాన్ని రక్షించుకుందాం భావ ప్రకటన స్వేచ్ఛను కొనసాగించాలని నినాదిస్తూ ప్ల కార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో దేశవ్యాప్తంగా రాష్ట్ర వ్యాప్తంగా హిందూ మతఉన్మాద మూకలు ప్రభుత్వ ఉపాధ్యాయులు నాస్తికులు, హేతువాదులు దళితులు, బహుజనలు అనేక రకాల పేర్లతో దాడులు దౌర్జన్యాలు హింసకాండను కొనసాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటున్న మత ఉన్మాదమూకలను కఠినంగా శిక్షించి ప్రజల స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతత్వం, అనే మూడు విభాగాలను నిరాటకంగా కొనసాగించడానికి ప్రభుత్వాలు చొరవ చూపాలనివారన్నారు. అనంతరం ఇటీవలి కాలంలో దాడులు దౌర్జన్యాలకు పాల్పడిన వ్యక్తులు సంస్థలపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శివ లింగయ్యకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి కార్యదర్శి బొట్ల శేఖర్, బహుజన్ సమాజ్ పార్టీ జనగామ జిల్లా నాయకులు నిర్మల రత్నం, జేరిపోతుల కుమార్, జితేందర్, సోమారపు ఉపేందర్, నాస్తిక సమాజం నాయకులు నవీన్, గద్దల సాయి, మోకు దెబ్బ జిల్లా నాయకులు కమ్మగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



వెంకటేశ్వర్లును పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-బయ్యారం

ఇల్లందు మండలం రొంపేడు కాంగ్రెస్ పార్టీ ఇల్లందు మండల అధ్యక్షులు పోశం వెంకటేశ్వర్లు గత వారం క్రితం ద్విచక్ర వాహనం అదుపుతప్పి కాలు తీవ్ర గాయాలు కావడంతో ఆపరేషన్ చేయడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు సోమవారం ఆయనను పరామర్శించారు. వారి నివాసంలో ఆయన ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రామచందర్ నాయక్, బయ్యారం టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గట్ల గణేష్, ఎంపీటీసీ భూక్యా లక్ష్మి, రామగిరి రవి, రామారావ్, భూక్యా శంకర్, గడ్డి శ్రీనివాస్, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

కన్నెగంటి సుష్మ మృత దేహానికి నివాళులు...

మండల పరిధిలోని గంధంపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కన్నెగంటి వెంకట చారి మాతృమూర్తి కన్నెగంటి సుష్మ(78) సోమవారం మృతి చెందగా వారి మృత దేహానికి కాంగ్రెస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ మహిళ నాయకురాలు గుండెబోయిన నాగమణి పూల మాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు చాట్ల సంపత్, కోండ సతీష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.





అధికారులు సమయపాలన పాటించాలి

ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

నవతెలంగాణ-చిన్నగూడూరు

అధికారులు సమయపాలన పాటించాలని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ వల్లూరి పద్మ వెంకట్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. మధ్యాహ్నం రెండు గంటలకు సమావేశం మొదలైనా అధికారులు, ప్రజాప్రతినిధులు సమయానికి రాకపోవడంతో ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశానికి గాయాజరైన అధికారులను ఉన్నతాధికారులకు నివేదిక పంపాలని ఎంపీడీవోను ఆదేశించారు. ప్రతి అధికారి పూర్తి సమాచారంతో సమావేశానికి రావాలన్నారు. వేసవి పంటలు పండించేందుకు చెరువులన్నీటిని కెనాల్ కాలవలతో చెరువులు నింపే విధంగా చూడాలని నీటిపారుదల శాఖ ఏఈని ఆదేశించారు. ధాన్యం పూర్తిస్థాయిలో సేకరణ జరిగిందా..? రైతుల ఖాతాలో డబ్బులు పడ్డాయా..? అని అధికారులను ఆరా తీశారు. అన్ని గ్రామాలలో వేసిన సీసీ రోడ్లకు బిల్లులు వచ్చేలా చూడాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి నీళ్ల వచ్చేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ మంగపతి రావు, ఎమ్మార్వో రామ కృష్ణ రావు, ఎంపిడివో శ్యాంసుందర్, వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, మండల కో ఆప్షన్ సభ్యులు మీర్జా మోసిన్ బేగ్, సర్పంచ్‌లు కొమ్ము మల్లయ్య, జ్యోతి, పూలమ్మ, రాధా, ఎంపీటీ యాకయ్య, అన్ని గ్రామాల జేపిఎస్‌లు తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్లు, బియ్యం పంపిణీ

నవతెలంగాణ-ములుగు



శ్రీ రామకష్ణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో చైర్మన్ నాగ రమేష్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణంలో పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి డిఎల్పిఓ దేవరాజు, ములుగు భూపాలపల్లి ఉమ్మడి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమ మహమ్మద్, ములుగు గ్రామ పంచాయతీ 5 వ వార్డ్ నెంబర్ మాదం లలితాసాగర్‌లు హాజరై 30 మంది నిరు పేదలకు చలి తీవ్రత దృష్ట్యా దుప్పట్లను పంపిణీ చేశారు. అనంతరం పాలకుర్తి రాజు విజయ, యశబోయిన కొమురమ్మ బుచ్చయ్య దంపతులకు 50 కేజీల బియ్యం, ఆర్థిక అందజేశారు. అనంతరం చైర్మన్ నాగ రమేష్ మాట్లాడుతూ నిరుపేదలకు ఆపదలో ఉన్న వారిని తమ దృష్టికి వచ్చినట్లయితే సాధ్యమై నంతవరకు వీలైనంతవరకు సహాయం చేయుటకు ముందుంటానన్నారు. ఈ కార్యక్రమంలో కోడిపాక కట్టయ్య, హుస్సేన్, రామ్ రెడ్డిలు, ట్రస్ట్ సభ్యులు బాడిష నవీన్, ఆదినారాయణ, ఓడ ప్రవీణ్, చిట్యాల రాజశేఖర్, జయరాజ్, ప్రవీణ్, మహేష్, కనుకుంట్ల నాగరాజు, జోసెఫ్, విష్ణు , భూష బోయిన రమేష్ యాదవ్‌లు పాల్గొన్నారు.

ప్రజలకు సౌకర్యం కల్పించడం అభినందనీయం

ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు సౌకర్యం కల్పించేందుకు పెట్రోల్ బంకును ఏర్పాటు చేయడం అభినందనీయమని మహబూబాద్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ అన్నారు. కేసముద్రం మండలం కల్వలలో నూతనంగా ఏర్పాటు చేసిన పరమేశ్వర ఫిల్లింగ్ స్టేషన్ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపును ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుద్యోగ యువకులకు కొంతమందికి పెట్రోల్ పంపు ద్వారా ఉపాధి లభిస్తుందని అన్నారు. పెట్రోలు, డీజిలు కోసం దూరం వెళ్ళకుండా అందుబాటులో పెట్రోల్ పంపు ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వోలం చంద్రమోహన్, జడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వూకంటి యాకూబ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నజీర్ అహ్మద్, ఎంపీటీసీ గంట అశోక్ రెడ్డి, రైతు కోఆర్డినేటర్ దామెరకొండ ప్రవీణ్ కుమార్, మోడెం రవీందర్ గౌడ్, నీలం దుర్గేష్, కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, లింగాల పిచ్చయ్య, చంటి, ఏదునూరి శ్రీనివాస్, ఐవోఎల్సీ సేల్స్ ఆఫీసర్ కేఎల్వీ వీ.ప్రసాద్, బంకు యజమాని తంగెళ్ళపల్లి భాస్కర్ పాల్గొన్నారు.

పాఠశాలకు రహదారి ఏర్పాటు చేయాలి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-నరసింహులపేట

మండలంలోని బాసుతండ గ్రామపంచాయతీ పరిధి మంగలి తండా ప్రభుత్వ పాఠశాలకు రహదారి ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పట్ల మధు డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆద్వర్యంలో ఎంపీడీవో సత్యనారాయణ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ పాఠశాల ప్రారంభమై ఆరు నెలలు గడుస్తున్నా ఇప్పటిదాకా మంగలి తండా ప్రభుత్వ పాఠశాలకు విద్యార్థులు పొలం గట్ల మీద నడుస్తూ చీమలను, పాములను దాటుకుంటూ ఎండనక వాననక ఆ పొలం గట్ల మీద పడుతూ లేస్తూ చదువుతున్నారు. ఈ విషయం గురించి పలు అధికారులకు పాలకులకు తెలిసినా ఆ పేద విద్యార్థులపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులు, పాలకులు తమ మొండి వైఖరిని వీడి విద్యార్థులపై శ్రద్ధ చూపి తక్షణమే రోడ్డు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. పాఠశాలకు రహదారి లేకపోవడం వలన విద్యార్థులు చదువుకు దూరం అయ్యే అవకాశం ఉందన్నారు. తక్షణమే మంగలి తండా పాఠశాలకు రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయాలని లేని యెడల విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు పొలెపాక అఖిల్,కందుకూరి యశ్వంత్, మహేష్, నవీన్, ప్రవీణ్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ముత్తిరెడ్డి క్షమాపణ చెప్పాలి

కాంగ్రెస్ నేత కొమ్మూరి డిమాండ్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ప్రజా సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రతిపక్ష పార్టీల నాయకుల పట్ల ఇష్టానుసారంగా, బాధ్యతాయుతమైన పదవిలో ఉండి బాధ్యతారహితంగా మాట్లాడిన జనగామ శాసనసభ్యులు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి 24 గంటల్లో బేషరతుగా క్షమాపణలు చెప్పాలని మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలు తమ బతుకులు బాగుపడాలని అధికారాన్ని అప్పగిస్తే వారి బాగోగులను పక్కకు పెట్టి ఇస్టానుసారంగా, సంస్కారహీనంగా మాట్లాడడం ఏంటని నిలదీశారు. ప్రజలకు మేలు చేయాల్సిన ఎమ్మెల్యే భూ కబ్జాలకు పాల్పడుతూ ప్రజల ఆత్మగౌరావాన్ని దెబ్బతీస్తున్నాడని ఆరోపించారు. జనగామ ప్రజలకు ఇలాంటి భాష రాదని, ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి స్థానికేతరుడు కాబట్టే ఈ విధమైన భాషను ఉపయోగిస్తున్నారని ఎద్దేవా చేశారు. తక్షణమే క్షమాపణ చెప్పని పక్షంలో ఆయన పై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని ప్రతాప్ రెడ్డి హెచ్చరించారు.



విచారణ చేసి చర్యలు తీసుకోవాలి

ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించిన అఖిలపక్షం నాయకులు

నవతెలంగాణ-జఫర్‌గడ్

జాఫర్గడ్ మేజర్ గ్రామపంచాయతీలో అభివృద్ధి పనులకు కేటాయించిన ప్రభుత్వ నిధులను, సక్రమంగా వాడుకోకుండా తప్పుడు రికార్డులు సృష్టించి లక్షలాది రూపాయలు స్వాహా చేసిన సర్పంచ్,ఉపసర్పంచ్,ఈవో,పిఆర్ఏఈ, ఆర్డబ్ల్యూఏఈ పై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష నాయకులు పిఎసిఎస్ వైస్ చైర్మన్ మొగిలి పాక నర్సింగం, ఎంపీటీసీలు జ్యోతి రజిత యాకయ్య, స్రవంతి మొగిలి కోరారు. సోమవారం మండల కేంద్రంలో కంటి వెలుగు కార్యక్రమానికి వచ్చిన స్టేషన్‌గన్పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యకు తప్పుడు రికార్డు సృష్టించి నిధులు సహా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని అందించారు. వారు మాట్లాడుతూ జఫర్గడ్ మేజర్ గ్రామపంచాయతీలో 2019 నుండి 22 వరకు గ్రామ అభివృద్ధి కోసం మంజూరైన వివిధ రకాల నిధులను గ్రామ అభివృద్ధికి సక్రమంగా ఖర్చు చేయకుండా, దొంగ రికార్డులు సృష్టించి బల్లెపు వెంకట నర్సింగారావు, కార్యదర్శి కుమారస్వామి, ఉప సర్పంచ్, సంబంధిత అధికారులు తప్పుడు రికార్డులు సష్టించి స్వాహా చేసిన దానిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవడం జరిగింది. సుమారు 25 లక్షల రూపాయలు తప్పుడు రికార్డులు సృష్టించి స్వాహా చేసినట్టు ఆర్టిఐ ద్వారా తీసుకున్న ఆధారాలు ఉన్నట్టు తెలియజేశారు. ఈ దుర్వినియాగనికి పాల్పడిన అధికారులను, ప్రజాప్రతిని విచారణ చేపట్టి సస్పెండ్ చేయాలని, గ్రామ అభివృద్ధి నిధులను రికవరీ చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు, సిపిఎం మండల కార్యదర్శి రాపర్తి సోమయ్య, సిపిఐ మండల కార్యదర్శి జువారి రమేష్, వార్డు మెంబర్లు కాట సుధాకర్, కుక్కల ఎల్లయ్య, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సింగారపు శ్రీధర్, ఎక్స్ జెడ్పిటిసి సదయ్య, మాజీ ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు.

కరెంటు కోతలను నివారించాలి

నవతెలంగాణ-బయ్యారం



మండల ఏజన్సీ గ్రామాలలో నిరంతర కరెంటు కోతల వలన పైర్లు ఎండి పోతున్నాయని కనీసం 5, 6 గంటలు కూడా కోతలు లేకుండా కరెంటు సరఫరా కావటం లేదని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు మోకాళ్ళ మురళీక్రిష్ణ, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు సనప పొమ్మయ్యలు విమర్శించారు. కరెంటు కోతలకు నిరసనగా సోమవారం మండల పరిధిలోని కంబాలపల్లి సబ్ స్టేషన్ ఎదుట సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, ఏఐకేఎంఎస్‌ల ఆధ్వర్యంలో రైతులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేశించి మురళీ కృష్ణ, పొమ్మయ్యలు మాట్లాడుతూ 24గంటలు నిరంతరం కరెంటు సరఫరా చేస్తున్నామని గొప్పలు చెప్పుకొంటున్న కేసీఆర్ పాలనలో పైర్లు ఎండిపోతున్నాయని, కరెంటు కోతలతో,ఓల్టేజీతో ఏజన్సీలో వ్యవసాయ మోటార్లు కాలిపోతున్నాయని అన్నారు. అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా స్పందించటం లేదని విమర్శించారు. కరెంటు కోతలను నివారించి పగటి పూట 12 గంటలైనా నిరంతరంగా కరెంటు సరఫరా చేయాలని కోరారు. ఏజన్సీ రైతుల పై విద్యుత్ అధికారులు నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని తక్షణమే కరెంటు కోతలను నివారించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. సబ్ స్టేషన్‌కు ఏఈ రావాలని ఆందోళనకారులు డిమాండ్ చేయటంతో అక్కడకు చేరుకొన్న ఏఈకి కరెంటు కోతలను, లోఓల్టేజీని అరికట్టాలని మెమోరాండం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల కార్యదర్శి బా నోత్ నర్సింహా, మండల ఉపాధ్యక్షులు మేకపోతుల నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ పూనెం లింగన్న, సూర్నపాక రాంబాబు, గంగారపు బిక్షం, తొగరు కొమర య్యా, జవ్వాజి బాలయ్య, పూసం రమేష్, మాళోత్ గంగులు, బానోత్ భీమా తదితరులు పాల్గొన్నారు.

గుడిసె వాసులకు న్యాయం జరిగి తీరుతుంది

మాజీ జెడ్పీటీసీ ఉప్పతల కోటి



నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న వారందరికీ తప్పనిసరిగా ఇళ్ల స్థలాల పట్టాలు అందుతాయని అందుకు తమ వంతుగా పోరాటం చేస్తామని మాజీ జెడ్పిటిసి ఉప్పతల కోటి అన్నారు. సోమవారం మండలంలోని పసర గ్రామంలో ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసిన గుడిసె వాసులతో సిపిఐ ఎం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఉప్పతల కోటి మాట్లాడారు. నా చిన్నతనం నుండి ఈ స్థలము గ్రామపంచాయతీ ఆధీనంలోనే ఉందని మధ్యలో కొందరు భూస్వాములు ఈ భూమిపై దోబూచులాడుతూ డబ్బులు సంపాదిస్తున్నారని అన్నారు. ఏక్కడనుండో వచ్చినవాళ్లు ఈ భూమిపై పెత్తనం చేస్తూ డబ్బు సంపాదించుకోవడం చూస్తూ ఊరుకోవడం సమంజసం కాదని ఉద్దేశంతోనే వందలాదిమంది పక్కా ఇల్లు లేని వారు గుడిసెలు వేయడం జరిగింది అన్నారు. తప్పనిసరిగా గుడిసె వాసులకు న్యాయం జరిగి తీరుతుందని ఘంటాపదంగా చెబుతున్నాను అని అన్నారు. వచ్చేది ఎన్నికల సమయం అయినందున ఎవరు వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ఎన్ని అవాంతరాలు ఎదురైనా గుడిసెలను వేసి తీరుతామని గుడిసె వాసులందరికీ అండగా ఉండి పోరాటం చేసి సాధిస్తాంఅన్న ధీమా ఆయన వ్యక్తం చేశారు. ఇల్లు అలకగానే పండగ కాదని గుడిసెలు వేసిన వారంతా ఐక్యంగా కుల మత రాజకీయ పార్టీలకు అతీతంగా ఐకమత్యంగా పోరాటం చేస్తేనే సాధ్యమవుతుందన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలని అన్నారు. గుడిసె వాసుల పోరాటం ముందు తరాలకు స్ఫూర్తిగా నిలిచే విధంగా పోరాటం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం జిల్లా నాయకులు అంబాల పోశాలు పొదిళ్ళ చిట్టిబాబు జిట్టబోయిన రమేష్ రాజేశ్వరి, గుడిసవాసులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన రవీందర్ రావు

నవతెలంగాణ-కేసముద్రంరూరల్



కేసముద్రం మండలం ఎంపీడీవోగా రవీందర్‌రావు బాధ్యతలు స్వీకరించారు. కురవి మండలంలో నాలుగు సంవత్సరాలు విధులు నిర్వహించి బదిలీ పై కేసముద్రం ఎంపీడీవోగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు.


పోచమ్మగుడి నిర్మాణం పూజలు

నవతెలంగాణ-నర్మెట్ట

మచ్చు పహాడ్ గ్రామంలో నూతనంగా నిర్మించబోయే పోచమ్మ తల్లి గుడి నిర్మాణం కోసం గ్రామ సర్పంచ్ రామిని శివరాజు ఆధ్వర్యంలో పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి పాత గుడిలో ఉన్నటువంటి పోచమ్మ తల్లి విగ్రహాన్ని తీసి మరొక స్థలంలో ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు వార్డు సభ్యులు వేల్పుల రాజు మామిడాల వెంకటయ్య కాసుకనకయ్య,చింతకింది యాదమ్మ మాజీ సర్పంచ్ గొల్లపల్లి కుమారస్వామి, పరిదిల యాదయ్య,కుసుల సంఘాల పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



ఎంపీడీవోగా విధుల్లో చేరిన జి.విజయలక్ష్మి




నవతెలంగాణ-దంతాలపల్లి

దంతాలపల్లి ఎంపీడీవోగా జి.విజయలక్ష్మి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎంపీడీవో గా పని చేసిన గోవిందరావు మహబూబాద్ జిల్లాకు బదిలీఅయ్యారు. పెద్ద గూడూరులో విధులు నిర్వహిస్తున్న విజయలక్ష్మిని దంతాలపల్లి ఎంపీడీవోగా నియమించడంతో ఆమె బాధ్యతలు తీసుకున్నారు. మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, జర్నలిస్టుల సంఘం, ఆమెకు అభినందనలు తెలిపారు.

అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు

మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్



నవతెలంగాణ-తొర్రూరు

పట్టణ పరిధిలో అనుమతి లేని అక్రమ కట్టడాలపై. మున్సిపల్ రోడ్డు కబ్జా చేస్తున్న వారికి మున్సిపల్ అధికారులు సోమవారం నోటీసులు అందజేశారు. అనంతరం కమిషనర్ కుమార్ మాట్లాడుతూ నోటీసు అందిన ఏడు రోజుల్లో సెట్ బ్యాక్ కాకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అనుమతి లేని ఇండ్లకు, మున్సిపల్ రోడ్డు ఆక్రమించిన వారికి నోటీసులు అందజేశామన్నారు. ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని మునిసిపల్ కమిషనర్ తెలిపారు. ప్రభుత్వ స్థలాలను అమ్మడం, కొనుగోలు చేయడం చట్టరీత్యా నేరమని అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అనుమతి లేని వెంచర్లలో ప్లాట్స్ కొనుగోలు చేయరాదన్నారు. అనుమతి లేని వెంచర్లు చేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. నూతనముగా నిర్మిస్తున్న ఇండ్లకు ఆన్లైన్లో పర్మిషన్ తీసుకున్న తర్వాతనే కట్టడాలు చేసుకోవాలన్నారు. ఎవరైతే పర్మిషన్ తీసుకోకుండా నిర్మాణం చేపడతారో వారికి వారికి నోటీస్ అందిన ఏడు రోజులలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణ పరిధిలోని బిల్డర్స్, మేస్త్రీస్ ఇంటి ఆన్లైన్లో ఇంటి అనుమతి పొందిన తర్వాతనే నిర్మాణం చేపట్టాలన్నారు. నిర్మాణం చేపట్టిన యెడల వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ సునీల్, జూనియర్ అసిస్టెంట్ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణంకు భూమి పూజ




నవతెలంగాణ-గార్ల

మండల పరిధిలోని తిర్లాపురం గ్రామంలో ఉన్న పెట్రోల్ బంక్ సమీపంలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణంకు ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా సోమవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరిప్రియా మాట్లాడుతూ కాలజ్ఞాని వీరబ్రహ్మేంద్రస్వామి చెప్పిన ప్రతీ మాట ఇప్పటికే జరుగుతుందని అటువంటి మహాజ్ఞాని ఆలయాన్ని గార్ల, డోర్నకల్ మండలాలను ఏకం చేస్తూ నిర్మించాలనుకోవడం అభినందనీయమన్నారు. గజం స్థలం కోసం హత్యలు చేసుకుంటున్న ఈ రోజుల్లో కోట్ల విలువ చేసే అర ఎకరం స్థలాన్ని ఆలయానికి దానమిచ్చిన పోట్ల రోశయ్య కుటుంబాన్ని అభినందిస్తూ వారికి ఎమ్మెల్యే హరిప్రియా చేతుల మీదుగా శాలువతో సన్మానించారు. ఆలయ నిర్మాణానికి ఆలయ కమిటీ చేపట్టిన సంకల్పానికి స్పందించి ఎండోమెంట్ ద్వారా సహాయం అందేలా చూడడమే కాక నిర్మాణం పూర్తయ్యే వరకు ఎటువంటి సహాయం కావాలన్నా చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆలయ కమిటీ అధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్ల హనుమాండ్ల చారి, జిల్లా అధ్యక్షులు, ఆలయ కమిటీ అధ్యక్షులు రావూరి సత్యనారాయణ చారి, పానుగంటి రాధాకష్ణ, లక్ష్మణాచారి, వెంకన్నాచారి, శ్రీనివాసాచారి,నాగేంద్ర బాబు, కృష్ణమూర్తి, వీరచారి, వెంకటనారాయణ, ఎన్.నాగేంద్రా చారి, రావూరి ప్రశాంత్, గార్ల సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, ఎంపీటీసీ శీలంశెట్టి రమేష్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్, వ్యాపారస్తులు టి.విజయ్, యం. ఉమేష్, విశ్వబ్రాహ్మణ కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి

మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, కమిషనర్ సింగారపు కుమార్



నవతెలంగాణ-తొర్రూరు

కంటి వెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, కమిషనర్ సింగారపు కుమార్లు కోరారు. సోమవారం పిహెచ్సి సబ్ సెంటర్ ఒకటో వార్డు కంటి వెలుగు కార్యక్రమంలో అనూహ్యస్పందన ఉందన్నారు. ఒకటో వార్డు పాపులేషన్ పరంగా 1265 మంది గాను 1100 పైచిలుకు కంటి పరీక్షలు చేయించుకున్నారన్నారు. కంటి వెలుగు పరీక్ష నిర్వహణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. పంచాయతీరాజ్ శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఫస్ట్ వార్డ్లో జరిగిన విధంగానే అన్ని వార్డుల యందు ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తామన్నారు. కంటిచూపును నిర్లక్ష్యం చేస్తున్న వారికి చైతన్య పరచాలని, బాధితులకు పరీక్షల అనంతరం అక్కడే కళ్ళజోడును అందించామన్నారు. ఇప్పటికి జరిగిన పరీక్షలలో 272 రీడింగ్ గ్లాసెస్, దృష్టి లోపం ఉన్నవారికి 129 గ్లాసెస్ ఆర్డర్ చేశామన్నారు. సర్జరీ కోసం 201 మందిని రిఫర్ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో గుండాల మురళీధర్, ఏఈ రంజిత్, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ జ్వలిత పాల్గొన్నారు.


రోడ్డు పనులు పరిశీలన



నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలోని చిట్యాల, రామచంద్రు తండా బీటీ రోడ్డు ప్రతిపాదన పనులను బిఆర్ఎస్ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య పంచాయతీ రాజ్ ప్రత్యేక ఏఈ సురేష్తో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో మండల ప్రజల సౌలభ్యం కోసం అన్ని గ్రామాలకు బిటి, సిసి రోడ్డు పనులు పూర్తి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో రాంచంద్రు తండా సర్పంచ్ జాటోత్ చిలుకమ్మ హేమని, అధ్యక్షుడు జాటోత్ దాస్రు, మొగులగాని హరీష్, మాజీ వార్డు సభ్యులు కొయ్యేడి యాకయ్య, యూత్ నాయకులు పాలవెల్లి సోమేశ్వర్, జాటోత్ కిషన్, ముజీబ్, జాటోత్ జమాల్ పతి, ఈదురు యాకయ్య, సైదులు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-దంతాలపల్లి

కంటి వెలుగు కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారులు చాలి స్పందన, బాధ చైతన్య, అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని సోమవారం వారు పరిశీలించి మాట్లాడారు. ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు చేయడంతో పాటు, వారికి అవసరమైన కళ్లద్దాలు, మందులను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది చలపతి, వినోద్ ముదిరాజ్, సుభద్ర, రవీందర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మట్టి తవ్వకాలు ఆపాలి

ఏజెన్సీ చట్టాలు పటిష్టంగా అమలు చేయాలి-జెడ్పీటీసీ తల్లడి పుష్పలత

నవతెలంగాణ-వాజేడు

షెడ్యూల్ ప్రాంతంలో 1/70, పిసా చట్టాలను వున్నప్పటికీ వాజేడు మండలంలో చట్టాలను తుంగలో తొక్కి సహజ వనరులను అక్రమార్కులు అక్రమంగా అమ్ముకుంటున్నారని, మట్టి మాఫియా అక్రమమట్టి తవ్వకాలు జరిపి లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారని, చట్టాలను అమలుచేసి అక్రమ వ్యాపారాలను అరికట్టాల్సిన రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నరని వాజేడు జడ్పీటీసీ తల్లడి పుష్పలత అన్నారు. షెడ్యూల్ ప్రాంతంలో చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని, తక్షణమే అక్రమ మట్టి తవ్వకాలు నిలిపి వేయాలని సోమవారం వాజేడు తాహసిల్దార్ గూడూరి లక్ష్మణ్కి వినతి పత్రం అందజేశారు.



ప్రజా వినతులు సత్వరమే పరిష్కరించాలి : కలెక్టర్ కె.శశాంక

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజలు ఇచ్చిన వినతులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులు ఆదేశించారు. సోమవారం జిల్లాలో నూతనంగా ప్రారంభించిన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కె.శశాంక అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) అభిలాష అభినవ్ తో కలిసి ప్రజా సమస్యలపై వినతులు స్వీకరించారు. కేసముద్రం మండలం అర్పణపల్లికి చెందిన జాటోత్ నిహాల్ పోలియో వల్ల కుడికాలు పనిచేయడం లేదని, ఉన్న ఆస్తిని అంతా నా కాలు బాగుకే ఖర్చు చేశానని, నాకు జీవిత కాలపు సదరం సర్టిఫికెట్, వికలాంగుల ఫించను అందజేయాలని కోరారు. కేసముద్రం మండలం సబ్ స్టేషన్ తండా గ్రామానికి చెందిన సర్పంచ్ జి.వెంకన్న గ్రామంలోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించిన ప్రతిసారి కూలగొట్టి గుర్తు తెలియని వ్యక్తులు ఆక్రమించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. చిన్న పిల్లలు ప్రహరీ గోడ లేకపోతే ఇబ్బందులకు, ప్రమాదాలకు గురి అవుతారని ప్రహరీ గోడ నిర్మించుటకు పర్మిషన్ ఇచ్చి తగు న్యాయం చేయాలని కోరారు. బయ్యారం మండలం కంబాలపల్లి గ్రామానికి చెందిన ఎ. నాగయ్య సర్వే నెం.138లో తనకు ఉన్న 2.2 ఎకరాల భూమికి రైతు బంధు ఇప్పించాలని కోరారు. గూడూరు మండలం వెంగంపేట గ్రామానికి చెందిన జున్ను పర్వతాలు సర్వే నెం.75 తను కొనుగోలు చేసిన 20.గుంటల భూమికి పట్టా పుస్తకము ఇప్పించగలరని కోరారు.ఈ రోజు నిర్వహించిన ప్రజావాణిలో (98) దరఖాస్తులు వచ్చాయి.



దివ్యాంగులకు ప్రత్యేక ప్రజావాణి...

దివ్యాంగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసిలో గ్రీవెన్స్డే నిర్వహించిన అనంతరం అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో దివ్యాంగులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నందున వారికి ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు.ప్రజావాణి నిర్వహించే తేదీలను ముందుగా దివ్యాంగులకు తెలియజేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు.అదేవిధంగా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం ప్రతి మూడు నెలలకు ఒకసారి ఏర్పాటు చేయాలన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో ఫోర్త్ క్లాస్ ఉద్యోగుల దగ్గర నుండి జిల్లా అధికారుల వరకు తమ సమస్యలను తెలియజేసుకోవచ్చునని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 130 పాఠశాలల నుండి పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించేందుకు అవసరమైన అల్పాహారం ఏర్పాటు పై అధికారులు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలన్నారు. జిల్లాలోని వైకుంఠధామాలు సెగ్రిగేషన్ షెడ్స్, డంపింగ్ యార్డ్లలో మిగిలిన పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్ డేవిడ్ జడ్పీ సీఈఓ రమాదేవి ఆర్డిఓ కొమరయ్య డిఆర్డిఏ పిడి సన్యాసయ్య జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

అంతంతమాత్రమే హాజరైన ప్రజాప్రతినిధులు - జెడ్పీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ మారపాక రవి

నవతెలంగాణ-స్టేషన్ఘనపూర్


ప్రతీ ఇంటికి సురక్షిత మంచినీరు మిషన్ భగీరథ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నదని, రానున్న వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడిరాకుండా ఇప్పటినుంచే అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని, తగు చర్యలు తీసుకోవాలని జెడ్పీ స్టాండింగ్ కమిటీఛైర్మన్ మారపాకరవి సూచించారు. సోమవారం మండల సర్వ సభ్య సమావేశం ఎంపిపి కందుల రేఖ అధ్యక్షతన జరిగింది. సమావేశం మొదలు వ్యవసాయ శాఖతో ప్రారంభమయింది. వ్యవసాయ రంగానికి సంబంధించి రైతులకు కేవలం మన నియోజక వర్గానికి ఎమ్మెల్యే రాజయ్య చొరవ తో సబ్సిడీ కింద బోర్, మోటార్ కలిపి ఒకలక్షా ఇస్తమని అనడం సంతోషమైనప్పటికీ, ప్రస్తుతం అధిక వ్యయంతో కూడినదని, రెండు లక్షలు మంజూరు కోరుతూ మండల సభలో తీర్మానం చేశారు. అలాగే ఎస్సీ నిరుద్యోగ యువత డిగ్రీ పాసై, గ్రూప్ 1, 2లకు గానూ ఉచిత కోచింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రజా ప్రతినిధులు తమ గ్రామాల్లో ప్రచారం చేయాలని అన్నారు. మిషన్ భగీరథ పథకం అమలులో ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతోముందుకు సాగాలని అన్నారు. మన ఊరు, మన బడి పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా ఏఈ జాగ్రత్త వహించాలని అన్నారు. మిషన్ భగీరథ పథకం అమలులో ఏలాంటి సమస్యలున్నా తక్షణమే చర్యలు తీసుకుని, ప్రజలకు అందుబాటులో ఉంచడంలో ఆర్డబ్ల్యుఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగులో ప్రతీ గ్రామం ముందంజ ఉండే విధంగా జాగ్రత్త వహించాలని అన్నారు. ఇప్పటికీ గ్రామాల్లో థర్డ్ వైర్ సమస్యలు అలాగే ఉన్నాయని, ఇతర విద్యుత్ సమస్యలైన వాటిని పరిష్కరించాలని, పేదలపై కరెంట్ బిల్లులు అధికంగా వేసి ఇబ్బందులకుగురి చేస్తున్నారని, అధికారులు స్పందించి, సమస్య పరిష్కారం చేయాలన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో మత్స్య శాఖ ద్వారా అందాల్సిన భీమా అందడం లేదని కో ఆప్షన్ సభ్యులు మహబూబ్ పాషా సభలో ప్రస్తావించగా,సంబధిత అధికారి త్వరలోనే మంజూరు అయ్యేలా చూస్తామని తెలిపారు. ముఖ్యమైన పలుశాఖల అధికారులు హాజరు కాకపోవడంతో ప్రజాప్రతినిధులు అసలు ఎందుకు సమావేశం నిర్వహిస్తున్నట్లోనని బహిరంగంగా ఒకరినొకరు చెప్పుకోవడం గమనార్హం. ఈకార్యక్రమంలో తహశీల్దార్ పూల్సింగ్, ఎంపి డిఓ క్రిష్ణ, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



గ్రంథాలయ సేవలను విస్తరింప చేస్తాం : గుడిపూడి నవీన్

నవతెలంగాణ-మహబూబాబాద్

గ్రంథాలయ సేవలను పాఠకుల చెంతకు తీసుకెళ్లి కార్యకలాపాలను మరింతగా విస్తరింప చేస్తామని గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావ్ స్పష్టం చేశారు.సోమవారం రైల్వే స్టేషన్ వద్ద ఉన్న జిల్లా గ్రంథాలయ భవనంలో జిల్లా గ్రంధాలయ సర్వసభ్య సమావేశాన్ని సంస్థ చైర్మన్ కమిటీ సభ్యులతో సమావేశమై కార్యకలాపాలను సమీక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ గ్రంథాలయం విజ్ఞాన భాండాగారమని దినదిన ప్రవర్ధమానంగా విలసిల్లుతున్నందున ఈ సదావకాశాలను ప్రజలు వినియోగించుకోవాలన్నారు.పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న యువత కోరిక మేరకు ఉదయం ఎనిమిది గంటల నుండి ప్రారంభమై గ్రంథాలయంను ఏడున్నర గంటలకే ప్రారంభింపజేస్తామని అలాగే రాత్రి 9 గంటలకు ముగింపు వేళలను 10 గంటల వరకు కొనసాగిస్తామన్నారు.గ్రంథాలయాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని నిశ్శబ్దాన్ని పాటిస్తూ పాఠకులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు కావలసిన పోటీ పరీక్షల పుస్తకాలను అందుబాటులో ఉంచామని వినియోగించుకోవాలని కోరారు అదే విధంగా చిన్నారులకు కూడా వినోదాన్ని కలిగిచ్చే విజ్ఞానాన్ని అందించే పుస్తకాలను ఏర్పాటు చేయనున్నామని తెలియజేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు నిమ్మల శ్రీనివాస్ సామాజిక సేవ సభ్యులు పెద్ది సైదులు గ్రంథాలయ సెక్రటరీ శ్రీలత విద్యాశాఖ అధికారి శ్రీరాములు పౌర సంబంధాల అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




మా భూములు మాకు ఇప్పించండి

అటవీ భూమి కాదు.. మా పట్టా భూములు రైతుల వెల్లడి - బయ్యక్కపేట రైతులు మంత్రి సత్యవతికి వినతి

నవతెలంగాణ-తాడ్వాయి

మాభూమి మాకు ఇప్పించాలని బయ్యక్కపేట గ్రామానికి చెందిన రైతులు గిరిజన స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్కు విన్నవించుకున్నారు.సోమవారం మేడారం మినీ జాతర రివ్యూ మీటింగ్కు వచ్చిన మంత్రి సత్యవతి రాథోడ్కు బయ్యక్కపేట రైతులు, స్థానిక సర్పంచ్ గుర్రం రమా సమ్మిరెడ్డి ఆధ్వర్యంలో మంత్రిని కలిశారు. మంత్రి సత్యవతి రాథోడ్ వెంటనే స్పందించి సంబంధిత ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణా ఆదిత్యకు సమస్య పరిష్కరించాలని సూచించారు. కలెక్టర్ వెంటనే స్పందించి బయ్యక్కపేట గ్రామంలోని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమస్యను వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బయ్యక్కపేట సర్పంచ్ గుర్రం రామసమ్మిరెడ్డి, రైతులు మాట్లాడుతూ బయ్యక్కపేట శివారులోని 126వ సర్వేనెంబర్ గల 108 ఎకరాల భూమిని 30 కుటుంబాలకు చెందిన 80 మంది రైతులము, మేము గతంలో 1968వ సంవత్సరం నుండి సాగు చేసుకుంటున్నామని, అప్పటి నుండే మా భూములకు పట్టాలు ఉన్నాయని అన్నారు. ఈ భూములపై కేసీఆర్ పట్టాలు కూడా వచ్చాయని, తెలంగాణ ప్రభుత్వం రైతులకు అందిస్తున్న రైతుబంధు కూడా పొందుతున్నామని, అందులో కొంత భూమిని మా కూతుళ్ళ వివాహానికి పసుపు కుంకుల కింద కానుకలు కూడా ఇచ్చామని ఆవేదన చెందారు. ఇలాంటి ఈ భూమిని సుమారు 60 సంవత్సరాల తర్వాత, ఇప్పుడు ఫారెస్ట్ అధికారులు మా భూములని రైతులను నానా ఇబ్బంది గురి చేస్తున్నారని మండిపడ్డారు. మా భూములను అన్యాయంగా, అక్రమంగా మా ఫారెస్ట్ భూములు అని ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆవేదన చెందారు. ఇట్టి విషయాన్ని ములుగు జిల్లా జడ్పీ చైర్మన్ కుసుమ జగదీష్ ఆధ్వర్యంలో మంత్రి సత్యవతి రాథోడ్ దృష్టికి తీసుకెళ్లామని, మా గోడు ఆలకించి, పరిశీలించి, మాకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు. న్యాయం జరగకపోతే మాకు సావే శరణ్యమని విన్నవించారు. ఈ కార్యక్రమంలో బయ్యక్కపేట రైతులు తదితరులు పాల్గొన్నారు.




మతోన్మాదుల మూకదాడులను అరికట్టాలి

జేపీసీ చైర్మన్ ముంజల బిక్షపతి గౌడ్

నవతెలంగాణ-ములుగు

అభ్యుదయవాదులు, అంబేద్కర్ వాదులు, టీచర్లు, హేతువాదులు, నాస్తికులపై రాష్ట్రంలో మతోన్మాదుల మూకదాడులను అరికట్టాలని, దుండగులను చట్టప్రకారం శిక్షించాలని, బాధితులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తి వేయాలని స్వేచ్ఛ ములుగు జిల్లా జాక్ సభ్యులు కొండగోర్ల రాజేష్ ఆధ్వర్యంలో సోమవారం అంబేద్కర్ విగ్రహం ఆవరణంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేస్తూ మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చేసిన జేపీసీ చైర్మన్ ముంజాల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ భావప్రకటన స్వేచ్ఛ రాజ్యాంగం కల్పించిన హక్కు దానిని కాపాడుకోవడం పౌరులందరి బాధ్యత ఎవరైనా ఏదైనా చట్ట వ్యతిరేకంగా లేదా చట్ట విరుద్ధంగా మాట్లాడిన ప్రవర్తించిన చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి తప్ప ఎవరు కూడా చట్టాన్ని చేతిలోకి తీసుకోకూడదన్నారు. ఎవరు ఎవరిపైన దాడులకు పాల్పడరాదని, తెలంగాణ రాష్ట్రంలో మతాన్ని అడ్డుపెట్టుకొని అధికారంలోకి రావాలని ఆరాటపడుతున్న మతోన్మాద ఆర్ఎస్ఎస్ రాజకీయ శక్తులు ఆడుతున్న రాజకీయ వికత క్రీడనే నేడు అభ్యుదయవాదులు, అంబేద్కర్ వాదులు, హేతువాదులు, నాస్తికులు, బహుజనులపై జరుగుతున్న ఈ దాడులు మహారాష్ట్రలో డాక్టర్ నరేంద్ర దభోల్కర్,డాక్టర్ గోవింద్ పన్సారే, కర్నాటకలో ప్రొఫెసర్ ఎంఎం కల్బుర్గి, గౌరి లంకేష్ల హత్యలతో ఆడిన రాజకీయ వికృత క్రీడను నేడు తెలంగాణలో ఈమూకదాడులు హేతువాదం, నాస్తికత్వం,భౌతికవాదం చార్వాకులు లోకాయతులు, బుద్ధుడి నుండి మహాత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి, బాబాసాహెబ్ అంబేద్కర్, భగత్ సింగ్లు అందించిన భారతీయ తాత్వికవారసత్వం మానవ మనుగడకు పురోగమనానికి మూలం ప్రశ్నించే తత్వం ప్రశ్న లేకపోతే మానవ ప్రగతి లేదన్నారు. నేడు ఆ ప్రశ్నసే దాడులకు గురవుతున్నది. హత్య చేయబడుతున్నది. భారత రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడే బాధ్యతను గుర్తు ఎరిగిన ప్రజాతంత్ర వాదులం, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా, పౌర సంస్థల రాజ్యాంగ హక్కులను కాపాడుకోవడానికి కలిసి ఐక్యంగాకృషి చేయడానికి స్వేచ్ఛ జాక్ ఏర్పడిందని ఇందుకోసం రాజ్యాంగబద్ధంగా, చట్ట ప్రకారంగా మా కార్యాచరణ ఉంటుందన్నారు. ఎవరు మాట్లాడిన వాటిల్లోనైనా ఏవైనా చట్ట వ్యతిరేకంగా ఉంటే చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని, న్యాయస్థానాల తీర్పు ప్రకారం వ్యవహరించాలని, దానికి విరుద్ధంగా దాడులకు పాల్పడడం చట్ట వ్యతిరేకమే కాక రాజ్యాంగ వ్యతిరేకం అన్నారు. ఎన్నో ఏళ్లుగా నాస్తికత్వాన్ని ప్రచారం చేస్తున్న బైరి నరేష్ పై, పాటలు పాడుతున్న రేంజర్ల రాజేష్ పై మతోన్మాదం, మనువాదం దాడులను చేస్తున్నదని, నిజామాబాద్ జిల్లా బోధన్ ప్రాంతంలోని కోటగిరి గ్రామంలో పాఠశాలలో పనిచేస్తున్న దళిత టీచర్ మల్లికార్జున్ను అత్యంత దారుణంగా అవమానించి, తన నమ్మకాలకు విరుద్ధంగా గుడిలోకి తీసుకెళ్లి బలవంతంగా క్షమాపణలు చెప్పించి బొట్టుపెట్టి రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించి చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలన్నారు. ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత,పిఓ డబ్ల్యూ సంధ్య, మహిళా, ట్రాన్స్ జెండర్ల సంఘాల ఐక్యవేదిక నాయకురాలు సజయ, సామాజిక కార్యకర్త దేవి, తదితరులపై బూతులతో మతోన్మాదులు చేస్తున్న దాడులను అరికట్టాలన్నారు. ఫేస్ బుక్లో పోస్టులు పెట్టినందుకు, వాట్సాప్లో చర్చలు చేసినందుకు, వాట్సాప్ పర్సనల్ స్టేటస్ పెట్టుకున్న అనేక మందిని బెదిరిస్తూ వారి ఇండ్ల దగ్గరకు వెళ్లి దాడులు చేస్తున్నారు. ఇటీవల మహబూబ్నగర్ బూత్పూర్ ఎస్ఐ బాధితుడి పైనే కేసు పెట్టడం రాజ్యాంగ వ్యతిరేకమన్నారు.భావప్రకటనా స్వేచ్ఛ రాజ్యాంగ హక్కు కు విరుద్ధంగా తానే తీర్పులు చెప్పే విధంగా వ్యవహరించి అరాచకశక్తులను రెచ్చగొట్టి దాడులకు పాల్పడేలా చేసిన మీడియాపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

అభ్యుదయవాదులు, అంబేద్కర్ వాదులు, టీచర్లు, భౌతిక వాదులు, వైజ్ఞానికప్రచారకులు, హేతువాదులు, నాస్తికులపై రాష్ట్రంలో ఆర్ఎస్ఎస్ మతోన్మాదుల మూకదాడులను అరికట్టాలని, దుండగులను చట్టప్రకారం శిక్షించాలని,బాధితులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తి వేయాలని,స్వేచ్ఛ జాక్ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి జంపాల రవీందర ఎమ్మెస్పి జిల్లా నాయకులు ఇరుగుపైడి, నెమలి నరసయ్య, జన్ను రవి, వావిలాల స్వామి, గోపి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పుల్లూరి కరుణాకర్, వావిలాల చంతన్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తోకల రవి, జిల్లా ఉపాధ్యక్షుడు సాదు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.




వ్యవసాయ పనిముట్ల పంపిణీ

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

మండల కేంద్రంలోని సీఆర్పీఎఫ్ బీ/39ఎ బెటాలియన్ ఆధ్వర్యంలో సివిక్ యాక్షన్ ప్రోగ్రాంలో భాగంగా సోమవారం స్థానిక పోలీస్స్టేషన్ ఆవరణలో వ్యవసాయ పనిముట్లను వ్యవసాయ దారులు, కూలీలకు ఏఎస్పీ అశోక్కుమార్, సీఆర్పీఎఫ్ డీఎస్పీ వషాలిలు అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయంపై నిరుపేదలు ఎక్కువగా కష్టపడుతుంటారని, వారికి కొంత సాయం చేయాలనే ఉద్దేశంతో ఈ పనిముట్లను అందజేస్తున్నట్లు వారు తెలిపారు. 127 మందిని పనిముట్లు అందజేయగా, 42 మందికి ఆర్గానిక్ ఫర్టిలైజర్ను అందజేశారు. కార్యక్రమంలో సీఐ రాజు, సీఆర్పీఎఫ్ సీఐ గైధాన్, ఎస్ఐ రమేష్, సీఆర్పీఎఫ్, సివిల్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాజయ్యను కలిసిన మున్నూరు కాపు




నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం మణిక్యపురం గ్రామానికి మున్నూరు కాపు సంఘం భవన నిర్మాణం కొరకు తెలంగాణ రాష్ట్ర తొలిమాజీ ఉప ముఖ్యమంత్రివర్యులు స్టేషన్ఘణపురం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తాటి కొండ రాజయ్యని సోమవారం కలిసి వినతి పత్రాన్ని అందించారు. దీనికి వారు సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బస్వగాని శ్రీనివాస్ గౌడ్, మణిక్యపురం గ్రామ సర్పంచ్ శ్వేతా పూర్ణచందర్, గ్రామ శాఖఅధ్యక్షులు డ్యాగల శివకుమార్, వడగం నరహరి, నరసయ్య,ఆంజనేయులు,నాదం పెద్దనరసయ్య,ఉప్పల్నారి సత్తయ్య, వెంకయ్య మల్లేష్, చుక్క దామోదర్, రమేష్, నరేష్, భాను పాల్గొన్నారు.

యువత స్వయం ఉపాధితో ఎదగాలి


స్టేషన్ఘనపూర్ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య



నవతెలంగాణ-స్టేషన్ఘనపూర్

యువత స్వయం ఉపాధితో ఎదగాలని రాష్ట్ర తొలి ఉపముఖ్య మంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. నియోజక వర్గ కేంద్రంలో నిర్వహకులు మారేడుపాక మోహన్ నూతనంగా ఏర్పాటు చేసుకున్న ప్లైవుడ్, హార్డ్వేర్ దుకాణం ప్రారంభానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హజరై ప్రారంభించి మాట్లాడారు. ప్రజలకు సరైన సేవలు అందించి ప్రజల మన్ననలు పొంది వ్యాపారంలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. నేటి యువత ఉద్యోగాలు వచ్చే వరకు తల్లిదండ్రులకు భారం కాకుండా, తమ కాళ్లపై నిలబడడానికి కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అలాంటి యువతను ఎల్లప్పుడు ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. సర్పంచ్ సురేష్కుమార్,మాజీ సర్పంచ్ ఇల్లందుల ప్రతాప్, బంగ్లా శ్రీనివాస్, ఎంపిటిసి గన్ను నర్సింహులు, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, యూత్ నాయకులు ఇల్లందుల నరేష్, మాతంగి దేవయ్య, మారేపల్లి ప్రసాద్ బాబు, దిగోజు నర్సింహచారి, సాంబచారి, ఆయిల సోమ నర్సయ్య అశోక్, కిషోర్, శంకర్, రాజు, పొన్న శ్రీను, వెంకటేష్, సతీష్, పృథ్వీ రామ్, కన్నా, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కేంద్ర సందర్శన




నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని కంబాలపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీటీసీ బానోత్ మోహన్ జి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన వైద్యం, కంటి అద్దాలు అందించాలని అన్నారు. అక్కడ జరుగుతున్న కార్యక్రమాలు వైద్య సదుపాయాలు అందుతున్న తీరును డాక్టర్లను, రోగులను ఆయన అడిగి తెలుసుకున్నారు. సరైన మందులు నాణ్యమైన కళ్ళు అద్దాలు అందించాలని అవసరమైన వారికి ఆపరేషన్ చేయాలని అక్కడ ఉన్న వైద్యులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వట్టం లక్ష్మణరావు, మెడికల్ ఆఫీసర్ రామరాజు, పిహెచ్ఎన్ కళావతి, సూపర్వైజర్ కృష్ణ, చైతన్య, ఆప్తల మిస్ట్ అశోక్, డీఈవో కరుణ, సిబ్బంది ఉపేంద్ర భాయి, బుజ్జి, పంచాయతీ సెక్రెటరీ వెంకన్న, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, ఐకెపి, గ్రామ పెద్దలు శివకుమార్, మాధవరావు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

జెడ్పీటీసీ రామ్ జ్యోతిర్మయి



నవతెలంగాణ-పెద్దవంగర


ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని జడ్పిటిసి శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్, సర్పంచ్ కేతిరెడ్డి దీపిక సోమనరసింహారెడ్డి అన్నారు. సోమవారం బొమ్మకల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో 7 లక్షల వ్యయంతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దుతుందన్నారు. మన ఊరు మనబడి పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందని ఈ పథకంతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుతాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు బోనోత్ రవీందర్ నాయక్, జటోత్ నెహ్రూ నాయక్, మాజీ ఎంపీటీసీ వెంకట్రామయ్య, ఎస్ఎంసి చైర్మన్ కుర్ర సమ్మయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు రెడ్డబోయిన గంగాధర్ యాదవ్, ప్రధానోపాధ్యాయుడు రెహమాన్ సానియ్య, ఎర్రసాని రామ్మూర్తి, కళ్యాణి, పొడిశెట్టి సమ్మయ్య, గంగారపు మధు, దంతాలపెల్లి రేణుక, సోమేశ్వర్ పాల్గొన్నారు.

నాణ్యత ప్రమాణాలు పాటించాలి

జనగామ పట్టణంలో హోటల్స్, రెస్టారెంట్లలో తనిఖీలు

నవతెలంగాణ-జనగామ

నిబంధనల ప్రకారం నాణ్యతా ప్రమాణాలు పాటించని హెూటల్స్ రెస్టారెంట్ల నిర్వహణ యజమానులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఫుడ్ ఆఫీసర్ స్వాతీ, డాక్టర్ భాస్కర్ హెచ్చరించారు. సోమవారం సాయంత్రం జనగామ పట్టణంలోని పలు రెస్టారెంట్లు హెూటల్స్ పై ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనలు ప్రకారము ప్రతీ రెస్టారెంట్ లైసెన్స్ ఫుడ్ సేఫ్టీ సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.ప్రజలకు అందించే ఆహారంలో పక్కగా నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. నగరంలోని కొత్తగా ఏర్పడ్డ కొన్ని రెస్టారెంట్లలో ఎలాంటి అనుమతులు, ఫుడ్సేఫ్టీ సర్టిఫికెట్స్, లైసెన్స్ లేకుండా కొనసాగిస్తున్నారని వాటికి ప్రభుత్వ పరంగా నోటీసులు జారీ చేసి లైసెన్సులను రద్దు చేసినట్లు తెలిపారు. ప్రజలకు అందించే ఆహారంలో ఎట్టి పరిస్థితుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఈ సందర్భంగా వారు వ్యాపారులను రెస్టారెంట్ నిర్వాహకులను ఆదేశించారు.





అనుదినం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక





మంగళవారం 24 జనవరి 2023

పీఆర్టీయూ డైరీ ఆవిష్కరణ



నవతెలంగాణ-వేలేరు

మండల విద్యావనరుల కేంద్రం వేలేరులో పిఆర్టీయూ టిఎస్ వేలేరు మండల శాఖ అధ్యక్షులు వి.రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి యెర్ర తిరుపతిల ఆధ్వర్యంలో పిఆర్టీయూ టిఎస్- 2023 డైరీని సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ బదిలీల్లో అందరికిఅవకాశం కల్పిస్తూ జీరో స్టాండింగ్ అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న 3 డిఏలను వెంటనే చెల్లించాలని, పీఆర్సీ 18 విడతలుగా బకాయిలు ఉన్నాయని కేవలం మూడు మాత్రమే చెల్లించారని వేంటనే బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేసారు. కేజీబీవీ సీఆర్టీలకు పేస్కెల్ వర్తింప చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.శ్రీను విద్యానంద్, రాష్ట్ర నాయకులు ఎస్.ప్రవీణ్‌కుమార్, డి.నవీన్‌కుమార్, టి హున్యా నాయక్, బి.లీలారాణి, జిల్లా నాయకులు పి వెంకటేశ్వర్లు, జే .స్వరూప, జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు పి.నాగకుమారి, ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు బి.లీలాబాయి, అనంతులశ్రీనివాస్, మహిపాల్ పట్నాయక్, వి శ్రీనివాస్ మండల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బాలికా సాధికారత భేటీ బచావో-భేటీ పడావో ర్యాలీ



నవతెలంగాణ-వేలేరు

మండలంలోని మల్లికుదుర్ల గ్రామంలో బాలికా సాధికారత భేటీ బచావో- భేటీ పడావో ర్యాలీ నిర్వహించారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఆడపిల్లలకు పౌష్టికాహారం అందించి వారి అభివద్ధికి తోడ్పడి, సమాజంలో ఆడపిల్లలకు రక్షణ కల్పించాలని, 18 ఏళ్లనిండిన తర్వాతనే వివాహం చేయాలని, ఆడపిల్లలు ఉన్నత విద్యకై తోడ్పడుతూ బంగారు తెలంగాణకు బాటలు వేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్ గోదల రాజిరెడ్డి, ఉప సర్పంచ్ సురేష్, ఎంపిటిసి వెంకటేశ్వర్లు, జెడ్పిహెచెస్ హెచ్ ఎం దుర్గ భవాని, భగవాన్ , ఉపాధ్యాయురాలు అనిత, ఆశ వర్కర్లు అంగన్వాడి టీచర్లు అరుణ, సదాలక్ష్మి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

మత్స్య కారుల జిల్లా సదస్సును జయప్రదం చేయండి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ మత్స్య కారులు, మత్స్య కార్మిక సంఘం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జనవరి 30న జరుగు మత్స్య కారుల జిల్లా సదస్సు వాల్ పోస్టర్‌ను కుమారుపల్లి చేపల మార్కెట్ లో అంబటి కుమారక్క అధ్యక్షతన ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ ఆవిష్కరణ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి మండల కేంద్రంలో, గ్రేటారు వరంగల్ పరిధిలోని కార్పొరేషన్ డివిజన్‌లలో అధునాతనమైన చేపల మార్కెట్లు నిర్మించాలని, వరంగల్ మహానగరంలో 10ఎకరాల స్థలం కేటాయించి రూ. 50 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన హెూల్ సేల్ చేపల మార్కెట్ను నిర్మించాలని తీర్మానం చేయబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మల విజేందర్, జిల్లా నాయకులు కుమారక్క, వెంగళ సమ్మక్క, సమ్మక్క, సురేందర్, స్వామి, చంద్రగిరి అనితాదేవి,తదితరులు పాల్గొన్నారు.

నేటి భక్త మార్కండేయ జయంతి ఉత్సవాలకు ఏర్పాట్లు



నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని శివ మార్కండేయ, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం నిర్వహించనున్న భక్త మార్కండేయ జయంతిఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ బాసాని సూర్య ప్రకాష్, మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్ సోమవారం తెలిపారు. ఉదయం 5గంటల నుండి సుప్రభాత సేవ, శివలింగానికి, మార్కండేయ స్వామికి పంచామృత అభిషేకాలు, మార్కండేయస్వామి వైభవ వ్రతం, మృత్యుంజయ హవనం, అన్నదాన కార్యక్రమం నిర్వహించ నున్నట్లు తెలిపారు. సాయంత్రం మార్కండేయ స్వామిని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై గ్రామంలో శోభాయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

ఆత్మకూర్ : నేడు జరుగు శివ మార్కండేయ ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పద్మశాలి సంఘం జిల్లా నాయకడు పాపాని రవీందర్ సోమవారం పిలుపునిచ్చారు. మంగళవారం నేడు జరుగు పద్మశాలీ కుల దైవమైన శ్రీభక్త మార్కండేయ జయంతి సందర్భంగా పద్మశాలీల, చేనేత కార్మికుల ఐక్యతను చాటి చెప్పాలని సంఘం జిల్లా నాయకులు పాపాని రవీందర్ అన్నారు. మార్కండేయ జయంతి రోజున ఉదయం సుప్రభాత సేవ, అభిషేకాలను నిర్వహించిన అనంతరం గ్రామంలో శోభయాత్ర ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని తెలిపారు.

కంటి వెలుగు నిరుపేదలకు వరం

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెండో విడుత చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమం నిరుపేదలకు వరమని స్థానిక సర్పంచ్ ఒంటేరు పనమ్మ వీరస్వామి అన్నారు. మండలంలోని కాట్రపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు శిబిరాన్ని సోమవారం ఆమె పాల్గొని ప్రారంభించి మాట్లాడారు. 18 ఏళ్ళు పైబడిన ప్రతి ఒక్కరూ ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అజ్మీర ఉమా రఘు సింగ్, ఉప సర్పంచ్ అజ్మీర జోయ్, పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ సాయి కష్ణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

12 లీటర్ల నాటు సారా పట్టివేత

నవతెలంగాణ-శాయంపేట

ప్రభుత్వ నిషేధిత నాటసారాను తరలిస్తున్న ద్విచక్ర వాహనాన్ని, నాటు సారాను స్వాధీనం చేసుకొని ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ కె. జగన్నాధ రావు తెలిపారు. సీఐ కథనం ప్రకారం మండలంలోని సూర్య నాయక్ తండా గ్రామం నుండి నాటు సారా తరలిస్తున్నారని పక్కా సమాచారం మేరకు గ్రామ శివారులో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, బజాజ్ కవ్వాసాకి ద్విచక్ర వాహనంపై 12 లీటర్ల నాటుసారా తరలిస్తుండగా పట్టుకొని వాహనంతో సహా నాటు సారాను స్వాధీనం చేసుకొని సీజ్ చేసి స్టేషన్‌కు తరలించి అజ్మీర రమేష్ పై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సై ఎస్. పద్మ సిబ్బంది సత్తయ్య, రవీందర్ పాల్గొన్నారు.

7న మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఫిబ్రవరి 7న మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఆమంచ కృష్ణమూర్తి సోమవారం తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశానికి మండల పరిధిలోని సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, అధికారులు సకాలంలో హాజరుకావాలని ఎంపీపీడీ కృష్ణమూర్తి కోరారు.

పాఠశాలలో క్రీడలు ప్రారంభం



నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలకేంద్రంలో గల అల్టిట్యూడ్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా కరస్పాండెంట్ పుస్కూరి కార్తిక్‌రావు ఆధ్వర్యంలో మూడురోజుల పాటు ఆటల పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ఎల్క తుర్తి ఎస్సై జె.పరమేశ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఒలంపిక్ జెండా ఆవిష్కరించి క్రీడలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, విద్యార్థులకు చదువుతో పాటు ఆటలు ఎంతో అవసరమని పిల్లల శారీరక,మానసిక దఢత్వానికి తోడ్పడుతుందని,మెదడు చురుకుగా పనిచేసి చదువులో రాణిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్.ప్రవీణ్ కుమార్, కర్రె తిరుపతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మీ పేదింటి బిడ్డల పెళ్లికి భరోసా : ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఎల్కతుర్తి

నిరుపేద పెదింటి ఆడబిడ్డలకు పెద్ద భరోసాని హుస్నాబాద్ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ అన్నారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. ఎల్కతుర్తి మండలానికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ. 23,02,668ల విలువ గల 23 కళ్యాణ లక్ష్మి చెక్కులు, ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైనా రూ.8,54,500ల విలువ గల చెక్కులను 25 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల అభివద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ పని చేస్తున్నారని పేర్కొన్నారు. అంధత్వ నివారణ కంటి వెలుగు కార్యక్రమ ముఖ్య లక్ష్యం అని అన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపేందుకు ఈ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా జడ్పీ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్, ఎంపీపీ మేకల స్వప్న, వైస్ ఎంపీపీ నగేష్, రైతుబంధు మండల కన్వీనర్ ఓ రెడ్డి రవీందర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, శేషు, ఎమ్మార్వో గుజ్జుల రవీందర్ రెడ్డి, ఎంపీడీవోతూర్పాటి సునీత, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బూర్గుల రామారావు, ఎంపీటీసీల ఫోరము అధ్యక్షుడు కడారి రాజు, స్థానిక సర్పంచి నిరంజన్‌రెడ్డి, సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దిపీట : అరూరి



నవతెలంగాణ-కాజీపేట

రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు ఆసరాగా నిలుస్తున్నాయని వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు రమేష్ అన్నారు.కాజీపేట మండలానికి చెందిన 65మంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని మడికొండ నందు గల రాజరాజేశ్వరి గార్డెన్స్ లో సోమ వారం ఏర్పాటు చేయగా కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఎమ్మెల్యే ఆరు రమేష్ హాజరై లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 65 మంది లబ్ధిదారులకు 65లక్షల 7వేల540 విలువగల కళ్యాణ లక్ష్మి చెక్కులు, ముఖ్యమంత్రి సహాయ నిధి 25 మంది లబ్ధిదారులకు 7లక్షాల77వేల500 చె క్కులను మొత్తం 72850 40 విలువగల చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకం పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తుంద న్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయంతోఎంతో మంది పేద కుటుంబాలకు పెండ్లిల భారం తగ్గిందని తెలిపారు. ఆడపిల్లల తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బంది పడవద్దు అనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఇండ్ల నాగేశ్వర్‌రావు, ఆవాల రాధిక రెడ్డి, మునిగాల సరోజన, దర్గా సొసైటీ చైర్మన్ ఊకంటి వనం రెడ్డి, మండల రైతు బందు సమితి అధ్యక్షులు కంకణాల సంపత్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ బస్కె శ్రీలేఖ, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

పెంపకందారుడిని ఆదుకోవాలని మంత్రి, చైర్మన్‌కు వినతి



నవతెలంగాణ-ఎల్కతుర్తి

రైలు ఢీకొని గొర్రెలు మృత్యువాత పడిన ఘటనలో ఎల్కతుర్తి మండలం దండేపల్లికి చెందిన పెంపకందారుడి మాదం బిక్షపతి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచి చేయూతనందించాలని రాష్ట్ర పశు సంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, గొర్రెలు మేకల పెంపకం దారుల అభివృద్ధి సంస్థ చైర్మన్ దూదిమెట్ల బాలరాజును సోమవారం జీఎంపీఎస్ హనుమకొండ జిల్లా కార్యదర్శి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాడబోయిన లింగయ్య జిల్లా అధ్యక్షులు శాతబోయిన రమేష్, ఉపాధ్యక్షులు గంటే సమ్మయ్య, వేల్పుల రమేష్ యాదవ్‌లు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా. రాష్ట్రఉపాధ్యక్షులు కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ ఈనెల 11న ఉదయం రోజువారీగా గొర్రెలను మేపుకోవడం కోసం గొర్రెలను తీసుకొని వెళ్లారు. గొర్రెలు మేపుతున్న సమయంలో కాజీపేట నుండి బల్లర్ష వైపు వెళ్తున్న దానాపూర్ ఎక్స్ప్రెస్, హారన్ కొట్ట డంతో గొర్రెలు చెల్లా చెదరై రైలు కిందపడి 65 గొర్రె లు చనిపోయి ఆ కుటుంబం రోడ్డును పడ్డ పరిస్థితి ఏర్పడిందని లింగయ్య అన్నారు. మాదం బిక్షపతి కు టుంబం గొర్రెల మేకల వత్తిపై ఆధారపడి తన కు టుంబాన్ని పోషించుకుంటున్నారు గొర్ల రైలు ఢీకొనిచనిపోవడంతో 6.లక్షల 50 వేల రూపాయలు తీవ్రనష్టం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన గొర్రెలతో పాటు అతను అప్పు తీసుకొచ్చి 21 గొర్రెలకు తోపాటు మిగతా గొర్రెలను కొనుక్కొని తన కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ప్రమాదవశాత్తు రైలు ఢీకొని గొర్లు చనిపోవడంతో ఆ కుటుంబం తీవ్ర ఇబ్బందిలో పడిందని, ఆ కుటుంబానికి ప్రభుత్వం సహాయం చేసి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. వెంటనే వీరు గొర్రెలు మేకల పెంపకం దార్ల ఎండి గారికి వినతి పత్రం రిఫర్ చేసి ఎల్లాంటి అవకాశాలు ఉన్న మీ కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ తో సంప్రదించి ఆ కుటుంబానికి న్యాయం చేస్తామని బాలరాజు అన్నారు. జాయింట్ డైరెక్టర్ కెవి నారాయణ గారిని ద్వారా సంప్రదించారు. దీనికి సంబంధించిన రిపోర్టును ప్రభుత్వాన్ని పంపించాలని అన్నారు.

మంత్రి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-కమలాపూర్

ఈనెల 31న ఐటిశాఖ మంత్రి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని పద్మశాలీ ఫంక్షన్ హాల్ లో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ తో కలిసి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 31న కమలాపూర్ మండల కేంద్రంలో రూ.20 కోట్లతో నిర్మించిన మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాల, నూతన బస్టాండ్ నిర్మాణానికి శంకుస్థాపన, కులసంఘాల భవనాలను ఐటి శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభిస్తారని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ముదిరాజులకు గౌడకులస్తులకు పద్మశాలి మార్కండేయ భవనాలను మంజూరు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాడని మండిపడ్డారు. ఈటెల రాజేందర్ తమ స్వార్థం కోసం పాటుపడ్డాడే తప్ప ప్రజల కోసం కాదని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు పెండ్యాల రవీందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ సంపత్‌రావు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యనారాయణ రావు, తడక శ్రీకాంత్, ప్రదీప్ రెడ్డి, మౌటం కుమారస్వామి, వివిధ గ్రామాల సర్పంచులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలి

వరంగల్ ఆర్డీవో మహేందర్ జీ



నవతెలంగాణ-పర్వతగిరి

మండల రెవెన్యూ అధికారులు గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారం పట్ల దృష్టి సారించాలి అని ఆర్డీవో మహేందర్ జీ సంబంధిత అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంను సందర్శించి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు.అనంతరం ఆయన ప్రధానంగా రైతులు ఎదుకుంటున్న భూ సమస్యలు,ధవీకరణ పత్రాలు జారీ చేయడం లో జాప్యం చేయవద్దని సూచించారు.అలాగే ప్రభుత్వ పథకాల ద్వారా పొందే లబ్దిదారులకు సమస్యలు సష్టించకుండా సకాలంలో పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. రెవెన్యూ పరమైన సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు దష్టి సారించాలని సూచించారు.అలాగే అధికారులు సమయపాలన పాటించడం ఎంతో అవసరం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కోమి అజ్మీరా, డిప్యూటీ తహశీల్దార్ వినోద్ కుమార్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డీసీసీబీ చైర్మన్ ను పరామర్శించిన పాక్స్ చైర్మన్



నవతెలంగాణ-ఆత్మకూర్

వరంగల్ ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడగ సోమవారం సమాచారం తెలుసుకున్న ఆత్మకూర్ పిఎసిఎస్ చైర్మన్ ఏరుగొండ రవీందర్ గౌడ్ డిసిసిబి చైర్మన్‌ను ఆయన స్వగహంలో మర్యాద పూర్వకంగా కలిసి పరామర్శించారు.ఈ సందర్భంగా జరిగిన ఘటనపై ఆరాతీసి, ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో తదితర నాయకులు ఉన్నారు.

కనుకదుర్గాదేవి ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే పెద్ది



నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని లక్ష్మీతండా (మేడపల్లి)లో ప్రజలు సోమవారం కనుకదుర్గాదేవి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వేద పండితులతో నిర్వ హించగా ఈకార్యక్రమానికి నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, ముఖ్య అతిథిగా పాల్గొని దుర్గా దేవి ఆలయ అభివద్ధికి సొంత నిధుల నుండి 5 లక్షల రూపాయలు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఠాధిపతులు, వేద పండితులు, మేడపల్లి సర్పంచ్ తిరుపతి, ఇతర సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

జీఎంపీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-రాయపర్తి

గొర్ల మేకల పెంపకదారుల సంఘం 2023 సంవత్సర క్యాలెండర్ ను జిల్లా కార్యదర్శి పరికి మధుకర్, మండల అధ్యక్షుడు చందు మల్లేష్ యాదవ్ అధ్యక్షతన మండల అధికారులు, ప్రజాప్రతినిధుల సోమవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. క్యాలెండర్ ఆవిష్కరణకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, తహశీల్దార్ కుసుమ సత్యనారాయణ, ఎస్సై బండారి రాజు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నరసింహ నాయక్, రైతు బంధు మండల అధ్యక్షులు ఆకుల సురేందర్ రావు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఐత రాంచందర్, నాయకులు బందెల బాలరాజు, బండి లింగయ్య, రామరావు, చందు రామ్ యాదవ్, చిన్నల ఉప్పలయ్య, కసిరబోయిన రాజు, ఉడుత రాజు, కుంట రాంబాబు, నాగుల రాంబాబు,పోగులకొండ వేణు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఈటెల



నవతెలంగాణ-నడికూడ

బిజెపి పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు హుజరాబాద్ నియోజకవర్గ అభివద్ధి ప్రదాత, పేదల పెన్నిధి ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ ముదిరాజ్ ముద్దుబిడ్డ నడికూడ మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. మండల కేంద్రంలో నడికూడ బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గోగులరాజిరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాలముదిరాజ్ బిడ్డలు, బిజెపి నాయకులు, అభిమానులు ఈటెలకు వందలాది మంది బైక్ ర్యాలీతో మహిళలు మంగళ హారతులతో ఘనస్వాగతం పలుకుతూ పుష్పగుచ్చం అందజేసి శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈటెల రాజేందర్ మండల కేంద్రంలోని మండల బిజెపి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభోత్సవంచేశారు. అలాగే బిజెపి పార్టీ జెండానుఆవిష్కరించారు. ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన వారు బిజెపి పార్టీలో చేరగా వారిని సాధారంగా ఆహ్వానించి పార్టీ కండువా కప్పి బిజెపి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పరకాల బిజెపి పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ పెసరు విజయ్‌చందర్ రెడ్డి, పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి జయంత్ లాల్ బిజెపి జాతీయ కౌన్సిల్ మెంబర్ మేకల రాజవీరు, గోనెల కోటి, మొర్రి మొగిలి, విక్రమ్, బిజెపి పార్టీ జిల్లా నాయకులు, మండల ముఖ్య నాయకులు, బిజెపి కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంలో బీసీలకు తీవ్ర అన్యాయం

ఓబీసీ జిల్లా కోఆర్డినేటర్ చిమ్మని దేవరాజు

నవతెలంగాణ-ఆత్మకూర్

బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీ కులాలను పట్టించుకోకుండా తీవ్రమైన అన్యాయం చేస్తుందని హన్మకొండజిల్లా ఓబీసీ కోఆర్డినేటర్ చిమ్మని దేవరాజు ఆరోపించారు. సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలో విలేఖర్ల సమావేశంలో బీసీ ల సమస్యలపై జిల్లా కో-ఆర్డినేటర్ చిమ్మని దేవరాజు మాట్లాడుతూ ఎన్నికల ముందు బహుజనులందరికి అనేక సంక్షేమ పథకాలు అందిస్తామని ఇచ్చిన హామీలను తుంగలోతొక్కి పథకాల పేరుతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. మండల కేంద్రంలో నిరుపేదలు డబుల్ బెడ్ రూములు ఇస్తామని 5 సంవత్సరాల క్రితం ఆడంబరంగా శిలాఫలకం వేశారు తప్ప ఇప్పటివరకు ఒక్కరికి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని అన్నారు. దళితులందరికి దళితబంధు పథకంతో పాటు ఇంటి స్థలం,5 లక్షల పథకం కింద డబుల్ బెడ్ రూమ్ కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. రాష్ట్రం ఏర్పడినాటి నుండి ఎలాంటి సంక్షేమ ఫలాలు, బీసీ స్కీములు, బీసీవసతి గృహాలలో మౌలిక సదుపాయాలు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని నిరుపేదలందరికి డబుల్ బెడ్ రూమ్ పథకలు అందిస్తామని అన్నారు. బీసీల సంక్షేమాన్ని మరిచిన బిఆర్ఎస్ పార్టీకి రాబోయే రోజుల్లో బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం జిల్లా నాయకులు పర్వతగిరి రాజు, పాక్స్‌చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్,నియోజకవర్గ ఓబీసీ కన్వీనర్ బయ్య తిరుపతి, పాక్స్‌డైరెక్టర్ రేవూరి జయపాల్ రెడ్డి,వెల్దే వెంకటేశ్వర్లు,వార్డు సభ్యులు కాడబోయిన రవి, కుక్కల రఘు, వడ్డెపెల్లి ప్రసాద్,మండల నాయకులు పరికిరాల వాసు, రవి, అంజలి రమేష్, తదితర నాయకులు పాల్గొన్నారు.

కుటుంబ వ్యవస్థలో మార్పు రావాలి : సీడీపీఓ



నవతెలంగాణ-నడికూడ

స్త్రీలను దేవతలుగా పూజించే దేశం మనదని అలాంటి సత్ సాంప్రదాయాల దేశంలో ఆడపిల్లలపై వివక్ష కొనసాగడం బాధాకరమనీ సిడిపిఓ బి.భాగ్యలక్ష్మి అన్నారు. జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం నడికుడ మండలంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో హెచ్‌ఎం పట్టాభి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి సిడిపి ఓ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆడ మగ అనే తేడాలు పిలిచే పిలుపులో ఉండాలి తప్పు చూపించే ప్రేమలో ఉండకూడదని, ఆడ మగ బండికి ఇరువైపులా ఉండే చక్రాల్లాంటి వారని ఏ ఒక్కరూ లేకపోయినా ముందుకెళ్లరని, సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆడ పిల్లలు వివక్షకు గురవుతున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఈ వివక్ష ఎక్కువగా ఉన్నదని ఈ జాఢ్యాన్ని రూపు మాపాలంటే ముందు కుటుంబ వ్యవస్థలో మార్పు రావాలని అందుకు ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులు కావాలని అన్నారు.

ఆడ పిల్లలకు రక్షణ సంరక్షణ కల్పించుటకు విద్యాహక్కు చట్టం, బాల్య వివాహ నిరోధక చట్టం, లైంగిక నేరాలనుండి రక్షించే చట్టం బాల కార్మిక నిర్మూలనచట్టం, బాలల అక్రమ రవాణా చట్టం వీటి అమలుకు పోలీస్, వైద్యారోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, కార్మిక శాఖ, విద్యా శాఖలు ఉన్నాయని వారికి అనుసంధానంగా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, బాలల న్యాయ మండలి ఉన్నదని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ లైన్ టీమ్ మెంబర్ బి.రమేష్, ఐసిడియస్ సూపర్వైజర్ డి.కవిత అంగన్వాడీ టీచర్లు యస్.అనిత, డి.సంపూర్ణ, డి.కళావతి, డి,వినోద పాఠశాల ప్రధానోపా ధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అక్షయ ఆధ్వర్యంలో తేజమిర్చి కొనుగోలు



నవతెలంగాణ-చెన్నారావుపేట

రైతులు పండించిన పంటను అమ్మిన వారం రోజుల్లో రైతు ఖాతాకు నేరుగా అమౌంటు మార్కెట్ లోని ఐదు రోజుల సరాసరి ధర నిర్ణయము ఉంటుం ది అని ఎంపీపీ బాదావతు విజేందర్, జెడ్ పి టి సి పత్తి నాయక్ లు అన్నారు.సోమవారం .మండల కేంద్రంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో అక్షయ రైతు ఉత్పత్తిదారుల సమైక్య అధ్యక్షురాలు చిర్ర సజన అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిలుగా పాల్గొని మాట్లాతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివద్ధి కోసం ప్రతినిత్యం పాటుపడుతుందని, మన మండలంలో ఏర్పాటు చేసిన అక్షయ రైతు ఉత్పత్తిదారుల సమైక్య తరపున తేజ మిర్చిని ఈ సంవత్సరం కొనడానికి రాష్ట్ర స్థాయిలో ఒప్పందం జరిగిందని, ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని, నాణ్యత ప్రమాణాలకు తగినట్టుగా కల్లాల వద్దనే ధర నిర్ణయం అవుతుందని, రైతు ఇష్ట ప్రకారమే కాంటాలు జరుగుతాయని, తెలియజేశారు. జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సరిత మాట్లాడుతూ.. తేజ మిర్చి కొనుగోలు నర్సంపేట నియోజకవర్గం లో చెన్నారావుపేట, నెక్కొండ, దుగ్గొండి, నల్లబెల్లి, రైతుల మిర్చి కొనుగోలు అక్షయ రైతు కమిటీ సభ్యులు సిబ్బంది రైతు కళ్ళం వద్ద, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు, నారాయణరెడ్డి, కడారి సాయిలు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు, తిరుమల, అనిత, చిన్ని, విఏఓ లు, శ్యాము రమేషు శరత్ బాబు జ్యోతి కుమారస్వామి కమ్యూనిటీ కోఆర్డినేటర్లు సుజాత వెంకటేశ్వర్లు కట్టయ్య మంజుల ఐలయ్య మొదలగువారు పాల్గొన్నారు.

ఎమ్మెస్పీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం



నవతెలంగాణ-కాశిబుగ్గ

మహాజన సోషలిస్టు పా ర్టీ ఆధ్వర్యంలో సోమవారం వరంగల్ తూర్పు క్రిస్టియన్ కాలనీలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్పి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ బిర్రు మహేందర్, నర్సంపేట నియోజకవర్గం ఇంచార్జ్ కల్లేపల్లి ప్రణయ్ దీప్, వరంగల్ తూర్పు కోఆర్డినేటర్ ఈర్ల కుమార్ లు మాట్లాడుతూ అనాధ పిల్లల హక్కుల కోసం కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. అనాధలకు ప్రభుత్వమే ఉచిత విద్య వైద్యం అందించాలని, వారికి 5 శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం జాతీయ నాయకుడు కొమ్ముల బాబు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆరూరి కుమార్, సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి, కందికట్ల విజయ్, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ కట్ల రాజశేఖర్, కో కన్వీనర్ జన్ను మధుకర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు రాధిక, వివిధ సంఘాల ప్రతినిధులు కవిత, కోట రాజు, రాజు యాదవ్, సుధాకర్, అశోక్, పూర్ణయ్య, ఐత రాజు, గజ్జి రాజు, శేఖర్, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

బహుజన రాజ్యాధికారాన్ని సాధిద్దాం

నవతెలంగాణ-చెన్నారావుపేట

బహుజనులకు రాజ్యాధికారం సాధనే ధ్యేయంగా ముందుకు సాగాలని ఎంసీపీఐయూ మండల నాయకులు జన్ను రమేష్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఒక క్రొత్తరాజకీయ సామాజిక ప్రధాన లక్ష్యంగా బిఎల్ఎఫ్ స్థాపించరాన్నారు. బహుజనులకు రాజ్యాధికారం సాధించకుండా రాజ్యాంగంలో పొందు పరిచిన కూడు ,గూడు విద్య వైద్యం లాంటి ప్రాథమిక హక్కులు పేద మధ్య తరగతి ప్రజలు పొందలేకపోతున్నారని ఈ వ్యవస్థ కొంత మంది వ్యక్తుల చేతుల్లో ఉంటూ ప్రజలను దోపిడీకిఆధిపత్య భావజాలానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశా రు. ఈనెల 25న బిఎల్ఎఫ్ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని కోరారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : సీఐ



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ స్టేషన్ రోడ్డు పోస్టాఫీస్ బట్టలబజారులో చిరు వ్యాపారులతో ట్రాఫిక్ అవగాహన అవగాహనా సమావేశం గజ్జెల లింగమూర్తి అధ్యక్షుతన సోమవారం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ ట్రాఫిక్ సిఐ బాబులల్ కార్పొరేటర్ చింతకుల అనిల్ కుమార్ పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ట్రాఫిక్ సిఐ మాట్లాడుతూ నగరంలో ఉన్న ప్రజలకు, ట్రాఫిక్ కు ఎలాంటి ఇబ్బది రాకుండా మీ వ్యాపారాలు చేసుకోవాలని అన్నారు. గజ్జెల లింగమూర్తి మాట్లాడుతు వ్యాపారం చేసుకోవడానికి శాశ్వత స్థలాలు చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధానకార్యదర్శి గడ్డం సుధాకర్, సంగరాబోయిన చందర్ , గంగరపు స్వామి, షాపి , ఖాజా, గోపి, సింగరపు జనార్దన్, జాహురోద్దిన్, అబ్దుల్లా , మహిళా వ్యాపారాలు పాల్గొన్నారు.

యువతకు స్ఫూర్తి సుభాష్ చంద్రబోస్







నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష చంద్రబోస్ యువతకు స్ఫూర్తి అని బీజేపి రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బూర్ల శంకర్ అన్నారు.మండలంలోని శివునిపల్లి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126వ జయంతి వేడుకల సందర్భంగా సోమవారం నేతాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాలు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సాయుధ పోరాటంతో ఆంగ్లేయులను దేశం నుంచి తరిమి కొట్టవచ్చునని నమ్మి దుర్మార్గంగా వ్యవహరిస్తున్న బ్రిటిషర్లతో శాంతియుత చర్చలకన్నా, సైనిక శక్తితో తాడో పేడో తేల్చుకోవడమే మేలు అనుకుని ఇండియన్ నేషనల్ ఆర్మీని తయారు చేసి పోరాడిన ధీరుడని అభివర్ణించారు. దేశ ప్రజలకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు కలగాలని కృషి చేసిన గొప్ప నేతని, యువతకు ఆయనోక స్ఫూర్తిఅని ఆయన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బూర్ల విష్ణు, ఎమ్మార్సి గిరి, అంబటి హేమంత్, నాగరాజు, పంచాయితీ కార్యదర్శి చిరంజీవి, వికలంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తోట సురేందర్, కో ఆప్షన్ నెంబర్ ఎండి దస్తగిరి, చిరంజీవులు, యంజాల ప్రభాకర్, చిక్కుడు రమేష్, భూశెట్టి రమేష్, తోట సురేందర్,దశరథం,మేకల మల్లేశం, కొండ వేణు, బిజెపి దళిత మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి రడపాక ప్రదీప్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి శరత్ కుమార్, సూర్య తేజ, సందీప్ కుమార్, రవి తేజ, తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : కేసముద్రం మండలం తాళ్లపూస పల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి (పరాక్రమ దివాస్)ను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మాలోత్ కోట్యా నాయక్ బోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యవక్తగా భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు గుడి బోయిన గోపికృష్ణ మాట్లాడుతూ నేతాజీ స్వాతంత్ర సాధన ధ్యేయంగా తపించిన భరతమాత ముద్దుబిడ్డ అని, ఆజాది హిందూ ఫౌజ్ స్థాపించి తెల్లవారి గుండెల్లో నిద్రించిన అమరుడని కొనియాడారు. అదే విధంగా సామ మల్లారెడ్డి మాట్లాడుతూ దేశానికి మీ రక్తాన్ని ఇవ్వండి మీకు స్వాతంత్రం నేనిస్తానని ప్రాణత్యాగానికి భయపడని వీరుడు సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫహీమ్, నజీర్, సోమయ్య, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ములుగు : భారతదేశ శ్రేయస్సు కోసం తన ప్రాణాలను తణప్రాయంగా అర్పించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్‌ను ఆదర్శంగా తీసుకొని ఆయన స్ఫూర్తిని కొనసాగించాలని ములుగు,భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. సోమవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని ములుగు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. నేతాజీ చిత్ర పటానికి సబ్ రిజిస్ట్రార్ తస్లీమా పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తస్లీమా మాట్లాడుతూ నేతాజీ స్థాపించిన భారత సైన్యం వలనే ప్రజలు స్వేచ్ఛగా ఉండగలుగుతున్నారని, ఎండ, చలి, వాన అనకుండా సరిహద్దుల్లో పహారాకాస్తున్న సైనికులను గౌరవించడం ప్రతి భారతీయుడు బాధ్యతగా భావించాలని తస్లీమా అన్నారు. భారతదేశం స్వాతంత్ర్యం కోసం అలుపెరుగని పోరాటంతో మాతృ భూమి సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన నేతాజీ జీవితం స్ఫూర్తిదాయకమని, భారతదేశాన్ని బంధీలుగా ఉంచే శక్తి ఈ భూమి మీద లేదు... నాకు రక్తాన్ని ఇవ్వండి... నేను దేశానికి స్వాతంత్ర్యం తెస్తాను... అన్న నేతాజీ మాటలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని భారతదేశ ఔన్నత్యాన్ని చాటాలని తస్లీమా అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది రిజిస్ట్రేషన్ దారులు తదితరులు పాల్గొన్నారు. భారతరత్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో కో-ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి సోమవారం పూలమాలవేసి విద్యాశాఖ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ జై హింద్ నినాదకర్త, కేవలం అర్జీల ద్వారా మాత్రమే ఈ దేశానికి స్వాతంత్రం రాదు యుద్ధం ద్వారా మాత్రమే సమరం ద్వారా మాత్రమే దేశానికి విముక్తి లభిస్తుంది అని శ్వాసించి ఆశించి, మరి ఆయన జర్మనీ జపాన్ లాంటి విదేశాల వాళ్ళతో కూడా కలిసి బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా విదేశాల్లో కూడా సైన్యాన్ని ఏర్పాటు చేసి భారతదేశానికి సైనిక చర్య ద్వారా మాత్రమే స్వాతంత్రం లభిస్తుందని భావించి ఇండియన్ నేషనల్ ఆర్మీని స్థాపించి తద్వారా ఈ దేశానికి విముక్తిని కలిగించాలని ప్రయత్నం చేసినటువంటి గొప్ప సైనికుడు సుభాష్ చంద్రబోస్ వారి యొక్క జీవితం నేటి యువతకి ఎంతైనా కూడా మార్గదర్శకం, ఆచరణీయం, ఆదర్శనీయమన్నారు. ఈనాటి యువత సుభాష్ లాంటి మహోన్నతమైన వ్యక్తుల యొక్క జీవితాలను, కృషిని గుర్తు చేసుకొని ఆ దిశలో ఆ బాటలో ప్రయాణం చేయాలని, నేటి యువత, విద్యార్థులు సుభాష్ చంద్రబోస్ యొక్క జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుఆదిరెడ్డి, కమలాదేవి, కార్యాలయ సిబ్బంది కిరణ్, రవీందర్, తిరుపతి, రమేష్, మల్లికార్జున్, నరేష్, డిసిఇబి సహాయ కార్యదర్శి విక్రమ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

అంధత్వ నివారణకే కంటి వెలుగు





నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

రాష్ట్రంలో అంధత్వ నివారణ కోసమే రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నదని గుడిబండ తండా సర్పంచ్ లకావత్ శోభన యాకూబ్ అన్నారు.ఐదు రోజులుగా మండలంలోని గుడిబండ తండాలో కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరం సోమవారంతో ముగిసింది. తండాలోని 600 జనాభాకుగాను 80 శాతం మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. దృష్టిలోపం ఉన్నవారికి కళ్లద్దాలు మందులు అందజేయడంతో పాటు కంటి సమస్యలు ఉన్నవారికి ఆపరేషన్ కోసం రెఫర్ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పేదలందరికీ ఉచితంగా కంటి పరీక్షలు చేయడంతో పాటు అవసరమైన వారికి కండ్లద్దాలు, సర్జరీలు చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన కంటి వెలుగు కార్యక్రమం సత్ఫలితాలను ఇచ్చిందని తెలిపారు. మారుమూల తండాలు, గ్రామాల ప్రజలకు కంటి వెలుగు శిబిరం ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు.ఈ కార్యక్రమంలో క్యాంపు ఆఫీసర్ డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ నీల, పంచాయతీ కార్యదర్శి ఉపేందర్, డీఈఓ ఆనంద్ ఏఎన్ఎం అనిత, అనూష అంగన్వాడీ టీచర్లు నీరోజా,శోభ, ఆశ వర్కర్ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

జఫర్‌గడ్ : మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ ద్వారా చేపట్టిన రెండో విడత కంటి వెలుగును సోమవారం స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే తాటి కొండ రాజయ్య సందర్శించి, కంటి వెలుగు శిబిరంలో చేపడుతున్న కంటి పరీక్షలను పర్యవేక్షించారు. మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్కరు కంటి చూపు సమస్యతో బాధపడకూడదు అన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణలో కంటి వెలుగులు కార్యక్రమాలు చేపట్టారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్ద కంటి పరీక్షల కార్యక్రమం ఇప్పటి వరకు ఏ రాష్ట్రం నిర్వహించలేదన్నారు. రాష్ట్ర ప్రజలకు కంటి పరీక్షలు చేసి ఉచితంగా అద్దాలు, అవసరమయ్యే వారికి కంటి ఆపరేషన్లు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రడపాక సుదర్శన్, జడ్పీటిసి ఇల్లందుల బేబీ శ్రీనివాస్, సర్పంచ్ బల్లె వెంకట నరసింగరావు, వైస్ ఎంపీపీ కనకయ్య రైతుబంధు మండల కోఆర్డినేటర్ కడారి శంకర్, ఎంపీటీసీలు జ్యోతి, రజిత, యాకయ్య, ఇల్లందుల స్రవంతి మొగిలి, మార్కెట్ డైరెక్టర్ తాటికాయల వరుణ్, డాక్టర్ రాజు, తాసిల్దార్ స్వప్న, మండల పార్టీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ నరసింగం పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఐటీడీఏ పీఓకు వినతి

నవతెలంగాణ-ఏటూరునాగారం

ఐటిడిఏ గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని గిరిజనులు సోమవారం ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో వినతి పత్రాలను ఐటిడిఏ పిఓ అంకిత్‌కు అందజేశారు. ఖానాపురం మండలం అశోక్‌నగర్ గ్రామానికి చెందిన స్వరూప తన భర్త అనారోగ్యంతో మృతి చెందారని, ఐటీడీఏ ద్వారా ఏదైనా ఉపాధి కల్పించాలన్నారు. పేద కుటుంబానికి చెందిన వారమని, తన భర్తకు గుండె ఆపరేషన్ కావడంతో ఇంటి పట్టునే ఉంటున్నారని, ఐటీడీఏ ద్వారా ఏదైనా ఉపాధి కల్పించాలని గూడూరుకు చెందిన ప్రత్యూష వేడుకున్నారు. మంగపేట మండల కేంద్రంలో ప్రభుత్వ భూమిలో కొందరు నివాసం ఏర్పాటు చేసుకున్నారని, వారి భూమిని స్వాధీనం చేసుకోవాలని మన్యసీమ పరిరక్షణ సమితి డోలుదెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు గొప్ప వీరయ్య వినతి పత్రాన్ని అందజేశారు. గిరిజన నిరుపేదలు ఒక హెూటల్, మెకానిక్ షెడ్డు ఏర్పాటు చేసుకునేందుకు ఒక్కో షాపుకు 4 గుంటల స్థలాన్ని మంగపేట మండలంలోని పొద్మూరు పెట్రోల్ బంక్ పక్కన ఇవ్వాలని డోలుదెబ్బ రాష్ట్ర అధ్యక్షు వీరయ్య కోరారు. అదేవిధంగా వాజేడు మండలం పూసూరు గ్రామంలో నిరుపేదల కోసం ఇళ్ల స్థలాలు కేటాయించాలని వీరయ్య కోరారు. అదేవిధంగా ఉపాధి కల్పించాలని, ఉద్యోగం ఇప్పించాలని, ఈఎస్ రుణం ఇవ్వాలని గిరిజనుల నుంచి వచ్చిన వినతి పత్రాలను స్వీకరించిన పిఓ తక్షణమే పరిష్కారం కోసం కృషి చేస్తానని గిరిజనులకు హామీ ఇచ్చారు. గ్రీవెన్స్‌డేలో సెరికల్చర్ నరేందర్, సదానందం, గిరివికాస్ కంప్యూటర్ ఆపరేటర్ దేవేందర్, తదితరులు ఉన్నారు.



జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించిన కలెక్టర్ కృష్ణ ఆదిత్య

నవతెలంగాణ-ములుగు

రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ పోటీలలో మొదటి బహుమతి పొంది జాతీయస్థాయి కళాఉత్సవ్ పోటీలలో పాల్గొన్నటువంటి బన్నీ, జవహర్‌నగర్ ఆదర్శ పాఠశాల విద్యార్థిని జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య సోమవారంశాలువాతో సన్మానించి అభినందించారు. ఇన్స్పైర్, సైన్స్ ఫెయిర్‌లో సౌత్ ఇండియాకి ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. జనవరి రెండవ వారంలో నిర్మల్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి 50వ వైజ్ఞానిక పర్యావరణ ప్రదర్శన, ఇన్స్పైర్ మానక్-2023 ప్రదర్శనలో ములుగు జిల్లా నుండి 2 ఇన్స్పైర్ ప్రదర్శనలను,14సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలను, ఒకటీచర్ ఎగ్జిబిట్ పాల్గొన్నారు. వీటి నుండి ఒక ఇన్స్పైర్ ప్రదర్శన జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. రెండు సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలు సౌత్ ఇండియాకి ఎంపికయ్యాయి. ఈ సందర్భంగా విద్యార్థులను, డైట్ టీచర్లను జిల్లా కలెక్టర్ శ్రీకృష్ణ ఆదిత్య సన్మానించారు. జాతీయస్థాయిలో కూడా రాణించాలనిఆకాంక్షించారు. విద్యార్థుల వివరాలు విద్యార్థిని అఫ్రీన్, గైడ్ టీచర్ జీ.కుమార్, పాఠశాల టిఎస్ఎంఎస్ జవహర్ నగర్, విద్యార్థిని జి.రక్షిత, గైడ్ టీచర్ జీ.శ్యాంసుందర్ రెడ్డి, పాఠశాల జడ్పిహెచ్ఎస్ రామన్నగూడెం. విద్యార్థి ఓ.సాయి కుమార్, గైడ్ టీచర్ కందాల రామయ్య పాఠశాల జెడ్పిహెచ్ఎస్ అబ్బాపూర్‌కు చెందిన వారు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సమగ్ర శిక్ష క్వాలిటీ కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, గైడ్ టీచర్స్ శ్యాంసుందర్ రెడ్డి, కుమార్ పాల్గొన్నారు.



3వ మహాసభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా గిరిజన సంఘం మూడవ మహాసభను జయప్రదం చేయాలని గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆంగోతు వెంకన్న కోరారు. గిరిజన సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ గిరిజన సంఘం కరపత్రాలను సోమవారం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సంఘం జిల్లా అధ్యక్షులు ఆంగోత్ వెంకన్న మాట్లాడారు. మహబూబాద్ జిల్లా గిరిజనుల సమస్యలపై ఈ మహాసభలో అనేక తీర్మానాలు చేయబోతున్నామని వారు తెలిపారు. ఈ కరపత్రాలు ఆవిష్కరణ చేసిన వారిలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ వెంకన్న ,జిల్లా నాయకులు బానోతు సీతారాం నాయక్, భూక్య హరి నాయక్, బానోతు వెంకన్న మాలోత్ కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

108లో ప్రసవం

నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని నిర్మల గ్రామానికి చెందిన మమత నిండు గర్భిని స్థానిక ప్రసూతి హాస్పిటల్ జనగామ తరలిస్తుండగా వాహనంలోని సోమవారం ప్రసవించడం జరిగింది.పండండి మగ బిడ్డకు జన్మనిచ్చింది. ఈ సందర్భంగా 108 సిబ్బందికి తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు. 108 సిబ్బంది, బాలరాజు పైలెట్ చిన్న కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.





పోషణ లోపంతో బాధపడకుండా చూడాలి

జిల్లా సంక్షేమ అధికారిణి ఈపి ప్రేమలత

నవతెలంగాణ-తాడ్వాయి

అంగన్వాడీ కేంద్రాలలో ఒక్కరు కూడా పోషణ లోపంతో బాధపడకుండా చూడాలి అని ములుగు జిల్లా మహిళా శిశు దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ అధికారి (డిడబ్ల్యుఓ) ఈపి ప్రేమలత అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్‌లో సిడిపిఓ మల్లీశ్వరి అధ్యక్షతన నిర్వహిస్తున్న అంగన్వాడి టీచర్ల ప్రాజెక్టు సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యంగా అంగన్వాడీ కేంద్రంలో గ్రోత్ మానిటరింగ్ డ్రైవ్ పక్కాగా అమలు చేసి ఎవరు కూడా పోషణ లోపంతో బాధపడకుండా చూడాలని, ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు తప్పకుండా సమయపాలన పాటించాలన్నారు. పిల్లలకు టైం టేబుల్ ప్రకారం క్రమశిక్షణ ఆటపాటలతో పాటు ప్రీస్కూల్ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రతిరోజు ఎన్‌హెచ్‌టిఎస్, పోషణ ట్రాకర్ యాప్‌లలో అంగన్వాడీ టీచర్లు లబ్ధిదారులు హాజరు వేయాలని అన్నారు. సమయపాలన పాటించని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. సిడిపిఓ మల్లీశ్వరి మాట్లాడుతూ పోషణ లోపం ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించి డబుల్ న్యూట్రిషన్ అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు సుమతి, కళావతి, విజయ, అనంతలక్ష్మి, పాల్గొన్నారు.

స్టడీ సెంటర్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

స్టడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎడవెల్లి క్రిష్టారెడ్డి అన్నారు.నియోజక వర్గ కేంద్రమైన మేజర్ గ్రామ పంచాయతీ స్టడీ సెంటర్ నిర్వహణకై బాలికల హైస్కూల్ అవరణలో గల భవనాన్ని పరిశీలించారు.అలాగే మండలంలోని ఇప్పగూడెంలో కామ్రేడ్‌మంతెన నారాయణ రెడ్డి స్మారక గ్రంథాలయం స్టడీ సెంటర్‌కు ఎంపిక చేయడం జరిగిందని, ఈమేరకు సోమవారం అయా కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిస్తున్న వరుస నోటికేషన్లను దృష్టిలో పెట్టుకొని, పోటీ పరీక్షలకు సమాయత్తమయ్యే నిరుద్యోగ యువతీ, యువకులకు గ్రంథాలయాలను మరింత చేరువ చేసే దిశగా మండల కేంద్రలలో ఉన్న శాఖా గ్రంథాలయాలతో పాటుగా మరిన్ని స్టడీ సెంటర్స్‌లను ఏర్పాటు చేసే దిశగా జిల్లా గ్రంథాలయ సంస్థ శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. ఇప్పగూడెంలోఅమరజీవి మంతెన నారాయణరెడ్డి స్మారకార్థంతో గ్రంథాలయాన్ని నడపడం గొప్ప విషయమని అన్నారు. గ్రంథాలయ నిర్వహణను గ్రంథాలయ ఇన్చార్జి మంద మహేందర్ ను అడిగి తెలుసుకున్నారు. యువతీ, యువకులు గ్రంథాలయాలకు వెళ్లి పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. నిరుద్యోగ యువత ఉద్యోగాలకు ప్రిపేరేషన్‌కై, కాంపిటేటివ్ పుస్తకాలు జిల్లా గ్రంథాలయ సంస్థ ద్వారా అందిస్తామన్నారు. ఈ సెంటర్లను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తాటికొండ సురేష్, ప్రధానోపాధ్యాయులు అజామోయినుద్దీన్, మునిగెల రమేష్, పల్లె రవి, పొగాకు సోమయ్య, ఆకుల నర్సింహులు, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి యం. సుధీర్, ఎన్ఎస్సి సేవా సంస్థ ప్రొడక్షన్ అధికారిణి రవళి, అసిస్టెంట్ మేనేజర్ హైర్మత్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం

నవతెలంగాణ-నర్సింహులపేట



అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం వైభవంగా అమ్మవారికి సామూహిక కుంకుమ పూజలు చేశారు. అమ్మవారికి కుంకుమ అర్చనలు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పూజారి నందన చార్యులు నిర్వహించారు. అనంతరం మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చౌడారపు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఒక్కసారి ఈ కార్యక్రమం వస్తున్నట్లు ఆర్యవైశ్యుల సహకారం దాతలతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిత్య అన్నదాన సత్రంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ బొల్లం రమేష్ బాబు, మండల కార్యదర్శి బొల్లం సోమేశ్వరరావు, కోశాధికారి మాశెట్టి ఉపేందర్, మండల ఉపాధ్యక్షులు ఇమ్మడి నాగేశ్వరరావు బొల్లం సోమయ్య, జిల్లా నాయకులు సిహెచ్ విక్రమ్, సిహెచ్ సంతోష్, పట్టణ అధ్యక్షులు మా శెట్టివెంకన్న, గౌరవ అధ్యక్షులు గుద్దేటి సోమ నరసయ్య, మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు బి మోహన్ రావు, ఇమ్మడి శంకర్రావు, వంగపల్లి నారాయణ, సీతారాములు, మంచాల వేణు, మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఆర్యవైశ్య సంఘం నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-పాలకుర్తి




మండలంలోని దర్దేపల్లి గ్రామానికి చెందిన గిరగాని యాదగిరి గౌడ్ తాటి చెట్టు పైనుండి ప్రమాదవశాత్తు ఇటీవలే మతి చెందాడంతో సోమవారం సర్దార్ సర్వాయి పాపన్న మెమోరియల్ ట్రస్టు నుండి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సర్దార్ సర్వాయి పాపన్న మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చెక్కును ట్రస్ట్ చైర్మన్ తాళ్లపల్లి రామస్వామి, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమ్మగాని నాగన్న, కేజీ కేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు కమ్మగాని రమేష్‌లు మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదవశాత్తు మృతి చెందిన గీతా కార్మికుల కుటుంబాన్ని ఆదుకునేందుకు పాపన్న మెమోరియల్ ట్రస్ట్‌తో పాటు కల్లుగీత కార్మిక సంఘం ముందుంటుందని తెలిపారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేజీకేఎస్ జిల్లా కమిటీ సభ్యులు బండి కొండయ్య, మండల అధ్యక్షులు మూల మహేష్, కార్యదర్శి బాలగాని నాగరాజు, సర్పంచులు బొమ్మగాని కొమురయ్య, గిరగాని హేమలత కుమార్, కత్తి సైదులు, గిరగాని నరసయ్య, కమ్మగాని పరశురాములు, కమ్మగాని చుక్కయ్య, సోషల్ మీడియా కన్వీనర్ కమ్మగాని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఇంటి నిర్మాణానికి 120 గజాల స్థలం ఇవ్వాలి

వ్యకాసా జిల్లా ఉపాధ్యక్షుడు సోమ సత్యం

నవతెలంగాణ-పాలకుర్తి



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల ఇంటి నిర్మాణానికి 120 గజాల స్థలం కేటాయించి ఇంటిని నిర్మించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సోమ సత్యం డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో గల చాకలి ఐలమ్మ స్మారక భవనంలో కాకర్ల బాబు అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశానికి సోమ సత్యం పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని పేదలు ఇంటి స్థలాలు లేక ఉండడానికి ఇల్లు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలను గుర్తించి ఇంటి నిర్మాణం కోసం 120 గజాల స్థలాన్ని కేటాయించి నిర్మాణానికి 10 లక్షలు కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ జిల్లా సహాయ కార్యదర్శి కాకర్ల పద్మ, మల్బరాజు నరేష్, చెరిపెల్లి కొమురయ్య, కే రమేష్, వేల్పుల కుమార్, సాంబాజి, కడారి యాకయ్యజి సైదమ్మ, పి అంజమ్మ, సోనర్సయ్య, జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

వడ్డీ లేని రుణాలు అందించాలి

నవతెలంగాణ-పాలకుర్తి



లేబర్ కార్డు ఉన్న ప్రతి కార్మికునికి వడ్డీ లేని వ్యక్తిగత రుణాలను అందించి ఆదుకోవాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోతెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ యూనియన్ (సిఐటియు) క్యాలెండర్ 2023 ను ఎస్సై తాళ్ల శ్రీకాంత్, సిఐటియు నాయకులు మంద సంపత్, ఎడ్ల బిక్షపతి లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సోమన్న మాట్లాడుతూ కార్మికుల పిల్లలకు స్కాలర్షిప్స్, గృహ నిర్మాణ రుణాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పునూతల నరసయ్య, గుగ్గిళ్ళ భాస్కర్, మంద వెంకన్న, చెరిపల్లి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సహకారంతో అభివృద్ధి చేస్తా

నవతెలంగాణ-తొర్రూరు



రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో వార్డులో అన్ని విధాల అభివృద్ధి పనులు చేస్తానని మున్సిపల్ ఫ్లోర్ లీడర్,14వ వార్డు కౌన్సిలర్ ఎన్నమనేని శ్రీనివాస్ అన్నారు. సోమవారం మున్సిపాలిటీలోని 14వ వార్డు సన్నూరు డొంక రోడ్డు రామకృష్ణ థియేటర్ గల్లీలో గత కొన్ని సంవత్సరాల నుండి సైడ్ కాలువలు లేకపోవడంతో మురికి నీరు రోడ్లపైకి వస్తుండడంతో వార్డు ప్రజలు చాలా ఇబ్బంది కరంగా మారిందన్నారు. వార్డు ప్రజలు సమస్యను మున్సిపాలిటీ వారికి చెప్పడంతో వెంటనే స్పందించిన మున్సిపాలిటీ అధికారులు, వార్డు కౌన్సిలర్ సహకారంతో సైడ్ కాలువ నిర్మాణం పూర్తి చేయడంతో వార్డు ప్రజలందరూ మునిసిపాలిటీ అధికారులకు, కౌన్సిలర్ ఎన్నమనేని శ్రీనివాసరావు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సంతోష్ కుమార్,పాషా,కాంతయ్య, ఉప్పలయ్య, అమత, కుమార్, నెహ్రూ, భాస్కర్ ,తదితరులు పాల్గొన్నారు.

చట్టం పై అవగాహన కలిగి ఉండాలి : డీసీపీ సీతారాం

నవతెలంగాణ-జనగామ



ప్రతి ఒక్కరూ రాజ్యాంగం పట్ల చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జనగామ డిసిపి సీతారాం అన్నారు. సోమవారం స్థానిక డిసిపి కార్యాలయంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తుటి దేవదానం, బొట్ల శేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జనగామ డిసిపి సీతారాం హాజరై 2023 నూతన డైరీని ఆవిష్కరించారు. అనంతరం డీసీపీ మాట్లాడుతూ కేవీపీఎస్ డైరీలో మహనీయుల జీవిత చరిత్రలు, మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చరిత్రలు క్లుప్తంగా పొందుపరిచి ఉన్నాయన్నారు. అలాగే ప్రజలకు అర్థమయ్యే విధంగా జీవోలు సమాచార హక్కు చట్టం సెక్షన్లు ఫోక్స్ చట్టాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు గడ్డం యాదగిరి, మబ్బు ఉప్పలయ్య, మారపాక రమేష్, కలకోట ప్రభాకర్, మేడశోభ, బొట్ల శ్రావణ్ కుమార్, వంగపల్లి వినోద్ కుమార్, ఎండి హతియా బేగం, బాణాల వెంకన్న, కాకర్లబాబు, దండేపల్లి సోమన్న, బండ శ్రీనివాస్, బండ నాగరాజు, జిల్లా పెళ్లి పవిత్ర, పసుల శోభ, పల్లె రామ, ఎండి హతియా బేగం, రాముటం రాజశేఖర్, చాగంటి అనిల్, కోరుకుప్పల యాకన్న, కర్రె నరేష్, చాగంటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ అవిష్కరణ

నవతెలంగాణ-కేసముద్రంరూరల్

తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం 2023 క్యాలెండర్ ఈరోజు మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కేంద్రంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంనికి జిల్లా అధ్యక్షులు యమగాని వెంకన్న, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువెరు సమయ్య (సమ్మి గౌడ్), చిర్రా ఏకాంతం గౌడ్, కేజీకేఎస్ మండల కమిటీ అధ్యక్షులు బబ్బురు ఉపలయ్య మధ్యల బిక్షపతి ఓరుగంటి వెంకన్న, మేడుప్పలయ్య, మేడి వెంకటేశ్వర్లు, చిత్తనూరు వెంకన్న, గండి శీను, బండారి శంకరయ్య, రవీందర్, బుర్ర కుమార్ స్వామి, వల్లాల ముత్తిలింగం, రణం చిన్న, వెంకన్న వివిధ గ్రామాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీలో ప్రతిభ కనబరుస్తున్న క్రీడాకారుడు సురేష్

నవతెలంగాణ-పాలకుర్తి



మండలంలోని వల్మిడి గ్రామానికి చెందిన కబడ్డీ క్రీడాకారుడు ఓరుగంటి సురేష్ జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో ప్రతిభను కనబరిచాడని చెన్నూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పోతుగంటి నరసయ్య తెలిపారు. జాతీయస్థాయి కబడ్డీ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన సురేష్‌ను మండలంలోని చెన్నూరు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో పాటు చెన్నూర్ యువకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పోతుగంటి నర్సయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నుండి సురేష్ జాతీయ స్థాయిలో రాణిస్తూ మండలానికి మంచి పేరు తీసుకోస్తున్నారని తెలిపారు. వచ్చే సీజన్లో ప్రొ కబడ్డీ లీగ్‌లో ఆడే అవకాశం ఉన్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులందరూ సురేష్‌ను స్ఫూర్తిగా తీసుకొని తమకు నచ్చిన క్రీడలో ప్రతిభ కనబరిచి దేశానికి, ప్రాంతానికి మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో గ్రామ యూత్ నాయకులు బాలబోయిన నరేష్, ఆలకుంట్ల నవీన్, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు కూటికంటి శ్రీను, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ మృతి

నవతెలంగాణ-కొడకండ్ల



మండలంలోని నరసింగాపురం గ్రామ మాజీ సర్పంచ్ స్వాతంత్ర సమరయోధుడు గోపాల్ దాస్ ఎల్లయ్య (100) అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మధ్య రాత్రి మృతి చెందాడు. కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు ఆయన మతదేహంపై పుష్పగుచ్ఛ ఉంచి నివాళులర్పించారు. ఆ కుటుంబానికి సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక



వరంగల్, హనుమకొండ
జయశంకర్ భూపాలపల్లి
7
మంగళవారం 24 జనవరి 2023



డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు ప్రకటన

నవతెలంగాణ-మట్టెవాడ

బీఎస్సీ అలాయిడ్ హెల్త్ సైన్సెస్ డిగ్రీ కోర్సుల్లో ఈ నెల 24 నుండి 26 వరకు మొదటి విడత వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నారు. ఈ మేరకు కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం సోమవారం ప్రకటన విడుదల చేసింది. దరఖాస్తు ప్రక్రియ ముగియడంతో యూనివర్సిటీ పరిధిలోని మొదటి విడత కోటా సీట్లను ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనున్నా రు. ఈ నెల 24 వ తేదీ ఉదయం 8 గంటల నుంచి 26న సాయింత్రం 4 గంటల వరకు తుది మెరిట్ జాబితాలోని అర్హులైన అభ్యర్థులు కళాశాలల వారీగా ఆప్షన్లు నమోదు చేసుకోవాలి. మెరిట్ జాబితా అదేవిదంగా కళాశాల వారిగా సీట్ల వివరాలను వెబ్సైట్ లో చూసుకోవచ్చు. సమాచారానికి **www.knruhs.telangana.gov.in** వెబ్ సైట్లో సంప్రదించాలని యూనివర్సిటీ వర్గాలు ఒక ప్రకటనలో వెల్లడించారు.

ఎంఎస్పీ పశ్చిమ ఇంచార్జీగా చిలువేరు ఆశీర్వాదం

నవతెలంగాణ-కాజీపేట

మహాజన సోషలిస్టు పార్టీ హనుమకొండ జిల్లా పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జిగా కాజీపేట మండలం కడిపికొండ గ్రామానికి చెందిన చిలువేరు ఆశీర్వాదం నియమితులవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ గౌరవ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ మంద కుమార్ మాదిగ తమను నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించడం జరిగింది అన్నారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ప్రజా హక్కుల సాధన కోసం ముందుంటానని పశ్చిమ నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. తమ నియామకానికి సహకరించిన జాతీయ నేత వేల్పుల సూరన్న, జిల్లా ఇన్చార్జి మందరాజు, జిల్లాకో-ఆర్డినేటర్ బండారి సురేందర్, జేరిపోతుల సారంగపాణి, అక్కెనకుంట వెంకటస్వామి, రమేష్ శ్రీనివాస్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరికి జైలుశిక్ష

నవతెలంగాణ-కాజీపేట

మద్యం సేవించి వాహనాలను నడుపుతూ పట్టుబడిన వారిలో ఇద్దరికీ జైలు శిక్ష విధించినట్లు కాజీపేట ట్రాఫిక్ సిఐ రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ పుష్ప రెడ్డి ఆదేశాల మేరకు కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో సిబ్బంది వాహనాల తనిఖీ నిర్వహించగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిని సోమవారం కోర్టులో హాజరుపరచగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కే విద్యాసాగర్ రావు, ఇద్దరికీ రెండురోజులు జైలుశిక్ష విధించగా వారిని మహబూబాబాద్ సబ్ జైలుకు తరలించడం జరిగింది. మరొక ఇద్దరికీ 3000 జరిమానాధించినట్లు తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని అన్నారు.

ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు వ్యక్తులపై చీటింగ్ కేసు నమోదు చేసినట్టు కాజీపేట సిఐ గట్ల మహేందర్రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన పూర్తి వివరాల మేరకు కాజీపేట ట్రాఫిక్ ఎస్ఐ సూర్యనారాయణ నగర పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ ఉత్తర్వు మేరకు సిబ్బందితో కాజీపేట చౌరస్తా వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా రెండు ద్విచక్ర వాహనాలను నడిపే డ్రైవర్లు కాగిత నితిన్ రెడ్డి, హరికృష్ణ లు వారి వాహనాలకు నెంబర్ ప్లేట్స్ లను తీసివేసి, రిజిస్ట్రేషన్ లేకుండా, నెంబర్ ప్లేట్ కనబడకుండా మాస్కులు పెట్టడం చేస్తూ, ఈ చానల్స్ పడకుండా, పోలీస్ నిఘా, అవాంఛనీయ సంఘటనల నుండి తప్పించుకోవడానికి పోలీసులను ప్రజలను మోసం చేస్తున్నారని,వాహనదారుల పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని ఎస్సై సూర్యనారాయణ ఫిర్యాదు మేరకు ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నియమనిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని తెలిపారు.

మహిళా అదృశ్యం కేసు నమోదు

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట పోలీస్ స్టేషన్ లో మహిళ మిస్సింగ్ కేసు నమోదు అయినట్లు సీఐ గట్ల మహేందర్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన పూర్తి వివరాల మేరకు కాజీపేట బాపూజీ నగర్ కు చెందిన కంది అన్వేష్ పోలీస్ స్టేషన్కు వచ్చి అతని భార్య లావణ్య 26, జనవరి 15 నుండి కనిపించడం లేదని తెలిపారు, ఫిర్యాది అన్వేష్ 15న ఉదయం 10 గంటలకు తన పని గురించిబయటకు వెళ్లి, తిరిగి అదే రోజు సాయంత్రం 05 గంటలకు వచ్చి చూసేసరికి భార్య, కూతురు, చిన్న కొడుకు కనిపించలేదనీ, చుట్టుపక్కల ఇళ్లల్లో బంధువులలో వెతికినా తెలియకపోవడంతో భార్య లావణ్య ఆచూకీ కొరకు పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేయడం జరిగింది అన్నారు. ఆచూకీ ఎవరికైనా తెలిసినచో 8712685008, 8712685122 ఫోన్ చేయాలని, ఆమె 5 ఫీట్ల ఎత్తు , చామనఛాయ రంగు, కోల ముఖము, ఎడమచాతి పై పుట్టుమచ్చ కలదు. ఎరుపు రంగు చీర, నలుపు జాకెట్ ధరించి ఉందని తెలిపారు.

సీసీ రోడ్డుపైనే సీసీ వేస్తున్నారని కాంగ్రెస్ ఫిర్యాదు

నవతెలంగాణ-సంగెం



యెల్లుగ్ స్టేషన్ గ్రామపంచాయతీ పరిధిలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి వేసిన సిసి రోడ్డుపై కాంగ్రెస్ పార్టీ అభ్యంతరం తెలియచేస్తూ, అధికారులకు చర్యల నిమిత్తమై వినతిపత్రం సోమవారం సమర్పించారు. యెల్లుగ్‌స్టేషన్‌కు చెందిన కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గుగులోతు రమేష్ ఆధ్వర్యంలో అభివద్ధి పనుల విషయమై సిసి రోడ్డు ఉన్నప్పటికీ దానిపైనే మళ్లీ సిసి రోడ్డు వేశారని ఆరోపిస్తూ అందుకు సర్పంచ్ పై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని మండల పరిషత్అధికారికి వినతి పత్రం ద్వారా కోరి నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రమేష్, హరియా, వీరన్న, రాజు, మాంజా, వెంకటేశ్వర్లు, ప్రవీణ్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు ఆరోపణలు : గుగులోతు మోహన్, ఆక్టింగ్ సర్పంచ్

గతంలో సిసి రోడ్డు వేయకముందు ఉన్న ఫోటోలు, సిసి రోడ్డు వేసిన తర్వాత ఫోటోలు మా దగ్గర ఉన్నవి. మేము అలాంటి తప్పిదాలు చేయాల్సిన అవసరం ఏముంది? ఎక్కడ రోడ్డుపోసినా అభివద్ధి జరిగేది మా గ్రామ పంచాయతీకే కదా? అలాంటప్పుడు ఉన్నదగ్గర మేముఎందుకు పోస్తాము. గ్రామపంచాయతీ తీర్మానంతోనే అభివృద్ధి పనులు చేశాము. ఇది కావాలని చేస్తున్న తప్పుడు ఆరోపణలు.

పుస్తకాలు, ఆట వస్తువులు అందజేత

నవతెలంగాణ-నల్లబెల్లి



మండలంలోని మేడపల్లి ప్రాథమిక పాఠశాలను జెడి ఫౌండేషన్ కన్వీనర్ డాక్టర్ కవిత సోమవారం సందర్శించి విద్యార్థులకు లైబ్రరీ పుస్తకాలు, ఆట వస్తువులను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కవిత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమమైన విద్యబోధన జరుగుతుందని పాఠశాలలో సరిపడినంత సంఖ్యలో ఉపాధ్యాయులు లేనందున విరామ సమయాన్ని ఉపయోగించుకోవ డానికి లైబ్రరీ పుస్తకాలు తోడ్పడతాయని, విద్యార్థులు లైబ్రరీ పుస్తకాలను చదవడానికి ప్రోత్సహించాలన్నారు. అనంతరం విద్యార్థులకు పాటల పోటీలు, చిత్రలేఖనం, ఉపన్యాస పోటీలను నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జెడి ఫౌండేషన్ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి, పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు నకిరెడ్డి మహేందర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీ నిర్లక్ష్యంతో ఖరీదు నిండు ప్రాణం బలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

ఓ ఆర్ఎంపి డాక్టర్ నిర్లక్ష్యంతో నిండు ప్రాణాలు బలి అయినా సంఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై తోట మహేందర్, మృతురాలి బంధువుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మండల కేంద్రంలోని ఎస్సీ నంబర్ వన్ కాలనీ చెందిన కన్నం శివరంజని 28 రెండు నెలలక్రితం గర్భం దాల్చడంతో అబార్షన్ కొరకు స్థానిక ఓ ఆర్ఎంపి వైద్యుడు నీ సాంప్రదించగా అబార్షన్ కోసం ఆర్ఎంపీ డాక్టర్ ఇచ్చిన మాత్రలు వేసుకోవడంతో వెంటనే అధికా రక్తస్రావం జంగడంతో వెంటనే నర్సంపేట లోని ఓ ఆసుపత్రిలో తరలించగా చికిత్స చేయించిన ఫలితం లేదని డాక్టర్ తెలపడంతో ఈనెల 13న ఎంజీఎం హాస్పిటల్ కు తరలించారని తెలిపారు. కాగా చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మతి చెందిందని మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఆరోగ్యవంతమైన దేశ ఆర్థిక వ్యవస్థకై ఎమ్మెల్యేలకు శిక్షణ



ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్

నవతెలంగాణ -హనుమకొండ

ఆరోగ్యవంతమైన దేశఆర్థిక వ్యవస్థకు ప్రతి ఎమ్మెల్యేకు శిక్షణలు చాలా అవసరమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ అన్నారు. పిఆర్ఎస్ శాసన పరిశోధన సంస్థ, దేశ వ్యాప్తంగా శాసన సభ్యుల కోసం చేపట్టిన ఎకానమిక్ వర్క్‌షాప్ ఎంతగానో దోహదపడుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. దేశ, రాష్ట్రాల ఆర్థిక, ఆరోగ్య వ్యవహా రాల పై దేశంలోని అన్ని రాష్ట్రాల శాసన సభ్యుల కోసం పిఆర్ఎస్ అనే పరిశోధన సంస్థ, ఢిల్లీలోని కాన్సిట్యూషన్ క్లబ్ ఆఫ్ ఇండియా అనే సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న రెండురోజుల జాతీయ సెమినార్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్‌భాస్కర్ పాల్గొన్నారు.ఏడు విడతలలో జ రుగుతున్న సమావేశాలలో మొదటి రోజు సమావేశంలో బడ్జెట్ పై అవగాహన,భారత ఆర్థిక స్థితి, భారతీయ రాష్ట్రాల్లో ఆరోగ్యంపై వేచిస్తున్ననిధులు, ఆయా రాష్ట్రాల్లో అమల్లో ఉన్న ఆరోగ్య పథకాలు, రాయితీ లపై రాష్ట్ర ప్రభుత్వాలు వేచిస్తున్నబడ్జెట్, దేశంలోని రాష్ట్రాల్లో ఆర్థిక ధోరణులు, కేంద్ర ప్రయోజిత పథకాలు అలాగే భారతదేశంలోని ఆయా రాష్ట్రాల్లో స్థానిక సంస్థల పనితీరు వాటిఆర్థిక పరిస్థితులపై కూలం కషంగా జరిగిన సెమినార్‌లో దేశంలో ప్రముఖ సంస్థల నుండి స్పీకర్స్ పాల్గొని ఆయా అంశాలపై సుదీర్ఘమైన చర్చను శాసన సభ్యుల ముందు ఉంచారని చీఫ్ విప్ ఈ సందర్భంగా మీడియాకు వివరించారు.

బడ్జెట్ అవలోకనం, ఆర్థిక వనరులు సద్వినియోగం, ఆర్థిక రంగంపై వేచ్చించాల్సిన నిధులు, స్థానిక సంస్థల పనితీరు వాటికి కేటాయించాల్సిన విత్త నిధులు తదితర అంశాలను వక్తలు అద్భుతంగా వివరించారని చీఫ్‌విప్ అన్నారు. దేశ శాసన వ్యవస్థ పురోగతిపై పరిశోధనలు జరుపుతున్న పిఆర్ఎస్ సంస్థ చాలా అర్థవంతమైన విధానాలతో ముందుకు వెళ్తుందని మరిన్ని సమకాలీన అంశాలపై చర్చలు నిర్వహించాలని వినయ్‌భాస్కర్ అన్నారు.

పట్టణాభివృద్ధిలో 'కుడా' కీలక భూమిక

కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్

నవతెలంగాణ-హన్మకొండ

కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ ప్రణాళికల రూపకల్పన, నగర అభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తుందని కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. సోమవారం కూడా అధికారిక సమావేశంలో పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ఉమ్మడి వరంగల్ జిల్లాకు తలమాణికంగా నిలిచే కాళోజీ కళా క్షేత్రం, వరంగల్ బస్టాండ్, నేషనల్ హైవే-ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం వంటి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఇప్పటికే పట్టణంలో పచ్చదనానికి పెద్దపీట వేశామని, అంతేకాకుండా ప్రజలకు ఆహ్లాదాన్ని అందించేందుకు భద్రకాళి బండ్ నిర్మాణాన్ని చేపట్టి ఒకవైపు పూర్తి చేశామని పేర్కొన్నారు. ఫోర్ట్‌వరంగల్‌ను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. జిల్లాలోని వేయి స్తంభాల దేవాలయం, భద్రకాళి దేవాలయం, జైన మందిరం, పద్మాక్షమ్మ గుడి వంటి ఆధ్యాత్మిక ప్రాంతాలను అభివృద్ధి చేశామని తెలియజేశారు.

రానున్న రోజు ల్లో నగర సమగ్ర అభివృ ద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. కుడా అధికారులు, ఉద్యోగులు ప్రజలకు జవాబుదారీగా ఉంటారని ఆయన పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కుడా పరిధిలో ప్రజలు వారివారి సమస్యలు, అర్జీలను, విన్నపాలు, సలహాలు, సూచనలు నేరుగా తనను కలిసి సమర్పించవచ్చని తెలిపారు. ఉద్యోగులు బాధ్యతయుతంగా మెలగాలని సూచించారు. దరఖాస్తు దారులకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.



గుడిసెవాసులకు పట్టాలివ్వాలి : సీపీఐ



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట మండలం పెద్దకోడపాక రెవెన్యూ శివారు పరిధిలోని సర్వే నెంబర్ 633 ప్రభుత్వ భూమిలోవందలాదిమంది నిరుపేదలు వేసుకున్న గుడిసె వాసులకు ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూమిలో నిరుపేదలు వేసుకున్న గుడిసెలకు సోమవారం 20వ రోజు పురస్కరించుకొని మండల నాయకులు బత్తిని సదానందం అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ దేశంలో ప్రభుత్వ భూములను భూకబ్జాదారులు ఎక్కడికి అక్కడ కబ్జా చేస్తూ వేల ఎకరాలను కూడగట్టుకున్న, వారిపై ఏ రోజు ప్రభుత్వం కేసులు నమోదు చేయలేదని, వారికే వత్తాసు పలికిన సందర్భాలు ఉన్నాయని మండిపడ్డారు. ఈ క్రమంలో సిపిఐ పార్టీ స్థాపించి 98 ఏళ్ల పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా చేసిన పోరాటంలో లక్షలాదిమంది నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించిన ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని అన్నారు. సిపిఐ పార్టీ ఏరోజు కూడా అధికారం కోసం కొట్లాడలేదని, ఎక్కడైతే పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారో, వారి పక్షాన నిత్యం పోరాటాలు చేసి వారి అవసరాలను తీర్చే విధంగా ప్రభుత్వాలతో కొట్లాడి అనేక సమస్యలను పరిష్కరించిన ఏకైకపార్టీ అనిఅన్నారు. ఇన్ని సంవత్సరాలుగా ఆశ్రయం లేకుండా, ఇంటి అద్దెలు కట్టుకోలేక, పిల్లలని ఉన్నతమైన చదువులు చదివించుకోలేక, రోజు వారి ద్వారా వచ్చే ఆదాయాన్ని మొత్తం కూడా ఇంటి అద్దలకే నిరుపేదలు చెల్లిస్తున్నారని గుర్తించి, వీరికి పక్కా ఇల్లు నిర్మించాలనే ఉద్దేశంతో సిపిఐ పార్టీ భూ పోరాటం చేస్తుందని అన్నారు.

మండలంలో పెద్ద కోడెపాక రెవెన్యూశివారు సర్వేనెంబర్ 633లో నిరాశ్రయులకు పిలుపునియ్య డంతో దాదాపు 2000 వేలమంది రావడం జరిగిందని, ఒక్క మండలంలోనే ఇన్ని వేల మంది ఇల్లు లేని వారు ఉన్నారంటే,దేశవ్యాప్తంగా ఎన్నికోట్ల మంది ఉంటారో అర్థం చేసుకోవచ్చని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేదలను పట్టించుకోకపోవడమే అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇంటి స్థలం తో పాటు, ఇల్లు కట్టుకోవడానికి రూ.10లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నిరుపేదలందరినీ సమీకరించి భూ పోరాటాలు మరింత ఉధతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనుకారి అశోక్, మారపల్లి క్రాంతి కుమార్, అరికిళ్ల దేవయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల భాస్కర్, మారపల్లి రవీందర్, బిఎస్ఎస్ నాయకులు మగ్గం సుమన్, ఎమ్మెస్పీ నాయకులు మస్కే సదయ్య, మహిళా నాయకురాలు రమాదేవి పాల్గొన్నారు.

కులాల మధ్య అంతరాలను తగ్గించాలి



నవతెలంగాణ-హన్మకొండ

కులాంతర వివాహాలతోనే కులాల మధ్యన అంతరాలను తగ్గించవచ్చని సీపీఎం నాయకులు మంద సంపత్ అన్నారు. సోమవారం చిల్పూర్ లోని శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయంలో వేముల నాగేశ్వరి, బోయిన సురేష్ ల ప్రేమ వివాహం కులాంతర వివాహం కెవిపిఎస్ హన్మకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిపించారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆనాడే కులాల మధ్య అంతరాలు తగ్గాలంటే.. కులాంతర వివాహాలు చేసుకోవాలని సూచించారు. అంబేద్కర్ ఆలోచన విధానంతో సామాజిక సమస్య లపై నిరంతరం పోరాడుతున్న కెవిపిఎస్ కుల, మత అంతరాలు లేని సమస మాజ స్థాపనకై ఇలాంటి కులాంతర వివాహాలు, మతాంతర వివాహాలు జరిపి స్తుందని.. సమ సమాజ స్థాపనకు కేవీపీఎస్ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య, ఉపాధ్యక్షులు దూడ పాక రాజేందర్ జడ రమేష్, రాజు, కంచర్ల కుమారస్వామి, నరేష్ పాల్గొన్నారు.

ఆడపిల్లను రక్షిద్దాం.. ఆడపిల్లను చదివిద్దాం

నవతెలంగాణ-కమలాపూర్



ఆడపిల్లను రక్షిద్దాం ఆడపిల్లను చదివిద్దాం అని బాలల సంక్షేమ సమితి సభ్యులు కే.దామోదర్ అన్నారు. సోమవారం ఎంజెపి బాలికల హాస్టల్లో జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకొని ఆడపిల్లను రక్షిద్దాం ఆడ పిల్లను చడివిద్దాం అంశం పై అవగాహన సదస్సును సీడీపీవో స్వరూప అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై బాలల సంక్షేమ సమితి సభ్యులు కే.దామోదర్ మాట్లాడుతూ పిల్లలకు పుస్తకాలతోపాటు అన్ని సమాజంలో జరిగి అంశాల పైన విజ్ఞానం కూడా చాలా ముఖ్యమని, చదువు తో పాటు మన ప్రవర్తన కూడా ఎదుగుదలకి చాలా అవసరమని చెప్పారు. గ్రామసర్పంచ్ అంకతి సాంబయ్య మాట్లాడుతూ ఆడ పిల్లలకు మగపిల్లలకు సమానహక్కులు, చట్టాలు ఉన్నాయని వాటిని బాగా చదివి సద్వినియాగం చేసుకోవాలన్నారు. భీమదేవరపల్లి సీడీపీవో స్వరూప మాట్లాడుతూ ఆడ పిల్లలు అన్ని రంగాలలో రాణించాలని సంక్షేమ గురుకులాలు కల్పించే అవకాశాలను అందిపుచ్చుకొని ప్రగతిపథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎస్ ప్రవీణ్ కుమార్, ఎంజెపి స్కూల్ ప్రిన్సిపాల్ ప్రపుల దేవి, ఐపీసీఎస్ సోషల్ వర్కర్ సునీత , ఐసిడిఎస్ సూపర్ వైజర్ లు శిరీష, రేణుక , అంగన్వాడీ టీచర్స్ శారదా, కోమల పాల్గొన్నారు.

ఈజీఎస్ బోర్డుల ధ్వంసంపై ఫిర్యాదు

నవతెలంగాణ-చెన్నారావుపేట

ప్రభుత్వ పనులకు సంబంధించిన వివరాలు తెలియపరిచే బోర్డులను ధ్వంసం చేశారని మండల పరిధిలోని కాల్ నాయక్ తండా పంచాయతీ కార్యదర్శి వికాస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.జిపి కార్యదర్శి తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద విలేజ్ పార్క్,అవెన్యూ ప్లాంటేషన్ నందు మొక్కలు నాటినామని,వాటి వివరాలు తెలియజేసే రెండు బోర్డులను మూడు రోజుల క్రితం ఏర్పాటు చేశామని,కానీ ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు సిమెంట్, ఇటుకలతో నిర్మించిన వివరాల బోర్డులను ధ్వంసం చేశారని,సంబంధిత వ్యక్తులను గుర్తించిశిక్షించాలని ఫిర్యాదులో కోరానని వికాస్ తెలిపారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని నర్సక్కపల్లి గ్రామ చైతన్య ఆవాస విద్యాలయం 1994-95 ఎస్ ఎస్ సి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం కడాయి డ్రైవ్ ఇన్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు అలాగే ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని తమ జ్ఞాపకాలను పంచుకున్నారు. దీనికి స్కూల్ డైరెక్టర్ హంసరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్స్ ఆర్గనైజింగ్ కమిటీ బోయిని రాజేందర్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, వట్టి రాజ్ కుమార్ రెడ్డి, రణధీర్ రెడ్డి, రజనీకర్ రెడ్డి, క్రాంతి కుమార్ అలాగే విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సన్మానించారు.



యావత్ భారతావనికి ఆదర్శ ప్రాయుడు సుభాష్ చంద్రబోస్



నవతెలంగాణ-మట్టెవాడ

భారతదేశ స్వతంత్ర సంగ్రామంలో సుభాష్ చంద్రబోస్ పోషించిన పాత్ర అత్యంత కీలకమని యావత్ దేశానికి ఆదర్శ ప్రాయుడుగా నేతాజీ నిలిచారని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా సోమవారం కరీమాబాద్ బోస్ బొమ్మ జంక్షన్ లోని నేతాజీ విగ్రహానికి ఆదర్శ పరపతి సంఘం, సుభాష్ యూత్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించిన నేతాజీ జయంతి వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు వద్దులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ దేశానికి అందించిన నిస్వార్థ సేవలను స్మరించుకుంటూ ఆయన జయంతి రోజునూ 'పరాక్రమ్ దివస్' గా జరుపుకుంటున్నామని అన్నారు. నేతాజీ జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ,దేశ అభివద్ధి కోసం సమాజ శ్రేయస్సు కోసం నేతాజీ చూపిన బాటలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పల్లం రవి, సిద్ధం రాజు, కూడా డైరెక్టర్ మోడెంప్రవీణ్, స్థానిక బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు పొగాకు సందీప్ గౌడ్, వరంగల్ ఏసిపి గిరి కుమార్ కొల్కోట, ఆదర్శ పరపతి సంఘం నాయకులు సూరంనేని రామారావు, మంద వెంకన్న, సుభాష్ యూత్ అధ్యక్షులు నాగపురి మహేష్, సభ్యులు పొగాకు చిరంజీవి, గట్టు గోవర్ధన్, నాగపురి సంతోష్, పాఠశాల విద్యార్థులు, స్థానిక నాయకులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేతాజీ స్ఫూర్తితో విద్యార్థులు ఉద్యమించాలి

కాశిబుగ్గ : మాతభూమి విముక్తికై బ్రిటిష్ వారితో వీరోచితంగా పోరాడిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తితో విద్యార్థులు ఉద్యమించాలని ఆలిండియా స్టూడెంట్ బ్లాక్ రాష్ట్ర అధ్యక్షుడు హకీమ్ నవీద్ పిలుపునిచ్చారు. అఖిల భారత విద్యార్థి బ్లాక్ గ్రేటర్ వరంగల్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం వరంగల్ తూర్పులో జరిగిన సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన హకీం నవీద్ నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతు నేతాజీ స్ఫూర్తితో విద్యార్థులు, యువకులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న మతతత్వ, ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. చంద్రబోస్ జయంతిని కేంద్ర ప్రభుత్వం దేశ్ ప్రేమి దివాస్ గా ప్రకటించి అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్బి నాయకులు పెండ్యాల సతీష్, అభిషేక్, వరుణ్, సందీప్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



హనుమకొండ చౌరస్తా : హనుమకొండ జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో చౌరస్తాలోని సుభాష్ చంద్రబోస్ గారి విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది, భారత దేశ ముద్దు బిడ్డ , దేశం పైన ప్రేమతో స్వతంత్ర ఉద్యమంలో వారి చేసిన సేవలు ఎవరుమరువలేనిది అని వారి చరిత ఈ దేశ సువర్ణ అక్షరాలతో లికించదగినది అని అన్నారు , ఈ కార్యక్రమాల్లో కన్వీనర్ తాడిశెట్టి క్రాంతి కుమార్ , రాజేశ్వర్ రావు , నలుబోలా సంజయ్ , నితిన్ యతీపతే తదితరులు పాలుగోన్నారు.

సంగెం : మండలంలోని మొంద్రాయి గ్రామంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126వ జయంతి వేడుకలను మొండ్రాయి యూత్ నాయకులు పెండ్లి పురుషోత్తం రెడ్డి,భోగి నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.నేతాజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యూత్ నాయకులు పెండ్లి పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరవీరుల్లో అగ్రగ న్యుడు, అలుపెరుగని పోరాటంలో ఓటమి ఎరుగని యోధుడు,మాతభూమి సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన మహానేత నేతాజీ సుభాష్ చంద్రబోస్, జననమే గాని మరణం లేని మహావీరుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మొగిలి రాణి, మాజీ ఎంపీటీసీ కద్దూ రి సంపత్,ఉప సర్పంచ్ పెండ్లి శారదా కుమారస్వామి, వార్డ్ మెంబర్లు లెంకలపెల్లి స్వామి,వివిధ పార్టీ నాయకులు అనుముల ప్రతాప్,నరేష్ శర్మచెవ్వ బాలకృష్ణ, పోశాల ప్రవీణ్,బాబు కొమ్మాలు,మచ్చిక వెంకటేశ్వర్లు,దుడ్డే చిరంజీవి,వేల్పుల భద్రయ్య సుమన్,జగన్,రమేష్,ఈశ్వర చారీ, హెచ్‌ఎం విజయ, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ : స్వతంత్ర ఉద్యమ పోరాటంలో అలుపెరగని పోరాటం చేసిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ భావి తరాలకు స్ఫూర్తి అని అక్కంపేట గ్రామ





సర్పంచ్ విజయ హంశాల్ అన్నారు. సోమవారం గ్రామంలో నేతాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నేతాజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విజయ హంశాల్ మాట్లాడుతూ ఆజాద్ హింద్ ఫౌజ్ ను స్థాపించి ఒక ప్రత్యేక సైన్యాన్ని స్థాపించి స్వతంత్ర పోరాటంలో తనదైన పాత్రను పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ రాదారపు వీరభద్రయ్య, గోపు శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి సభ్యులు పోగుల సంజీవరెడ్డి, రేగుల వీరేశం, కోదండ రామాలయ చైర్మన్ వాసరి రాజు, నూనె మొండన్న, రేగుల రవి, రాయరాకుల బిక్షపతి, కందగట్ల సారయ్య, రాయరాకుల సదన్న, ప్రసాద్, వేల్పుల నాగరాజు, ప్రసాద్ పాల్గొన్నారు.

వేలేరు : నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను మండల కేంద్రం వేలేరులో ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. వేలేరు సుభాష్ నగర్ లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం సద్దాం హుస్సేన్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సంగ్రామంలో బ్రిటిష్ వారికి ఎదురొడ్డి.. "ఆజాద్ హింద్ ఫౌజ్ పేరిట" ఏకంగా సైన్యాన్నే ఏర్పాటు చేసి కదంతొక్కిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ గురించి ఇప్పుడు విన్నా గుండె ఉప్పొంగుతుంది. సుభాష్ చంద్రబోస్ గొప్పనైన నినాదం "నాకు మీ ఉడుకు నెత్తురు ఇవ్వండి నేను మీకు స్వాతంత్రం ఇస్తాను" అంటూ తన వీరోచిత పోరాటంతో ప్రజల్లో ధైర్యాన్ని నూరి పోసిన ధీరశాలి అందరిలోనూ స్వాతంత్ర్య ఆశలు రగిలించిన మహనీయుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. కార్యక్రమంలో సుభాష్ నగర్ పెద్దలు, యువకులు, రణధీర్ రెడ్డి, అక్కల ప్రశాంత్, సలీం మాలిక్, శ్రీకాంత్, శ్రీను,రాజు, బంటి,అభిరామ్,విజయ్, తదితరులు పాల్గొన్నారు.